
# అరణ్య మరణం




కౌదుంబరి కిరణ్‌కుమార్




## రప్ ... రప్ ... రప్ రప్ రప్
## పెద్దచప్పుడు ... భయంకరమైన చప్పుడు ...

*ఆ నిర్జీవ నిశ్శబ్ద ప్రదేశంలో అప్పటివరకూ లేని ఆ చప్పుడు అంతకంతకూ ఎక్కువవుతోంది –*

ఆ చప్పుడుతో ఆ ప్రదేశమంతా అతి బీభత్సంగా తయారయింది.

మరణ రోదనగా వినిపిస్తున్న ఆ చప్పుడు, నలుదిశలా ప్రతిధ్వనిస్తున్న ఆ చప్పుడు ... రాబందుల రెక్కల చప్పుడు !

ఆకలిగొన్న రాబందులు తమ రెక్కలతో భయంకరమైన చప్పుడుచేస్తూ పొడవాటి ఇనుప కత్తుల్లాఉన్న ముక్కులతో ఒక నిర్జీవ శరీరపు మాంసాన్ని పీక్కు తింటున్నాయి.

కొన్ని రాబందులు ఆకాశంలో తిరుగుతూ-తమ తమ సంబంధీకుల్ని 'ఇక్కడ ఆహారముంది రండహో' అన్నట్లుగా పెద్దగా గోల చేస్తున్నాయి.

'రయ్' మంటూ దూసుకుపోయిందో గుడ్లగూబ, రాబందుని తాకుతూ.

దూరంగా ఎక్కడో నక్కల అరుపులు ...

అడవి కుక్కలు మోరలుచాచి అరుస్తున్న శబ్దాలు ...

అతి బీభత్సకరమైన వాతావరణం అలుముకుంది ఆ ప్రదేశమంతా.

సరిగ్గా ఆ ప్రదేశానికి వందగజాల దూరంలో నిద్దట్లో ఉలిక్కిపడి లేచినట్టుగా భయంతో, దిక్కుతోచక పరుగిడుతోందో అడవి పందిపిల్ల.

ఉన్నట్టుండి 'ఖస్సు'మంటూ గాలిలోకి లేచింది ఓ నల్లనాగు పడగ. విలవిలా తన్నుకుంటూ అప్పటికప్పుడే, నల్లగాఉన్న ఆ పందిపిల్ల శరీరం నీలం రంగులోకి మారిపోతూ నేలకొరిగి పోయింది. పొదల్లోంచి అలా ... అలా... జర్రున పాకిపోయిందా కసితీరిన నాగు.

నగరానికి రెండువందల కిలోమీటర్ల దూరంలో, సుదూరంగా వ్యాపించివున్న అడవి ప్రాంతమది -

ఒకేఒక గెస్ట్‌హౌస్, అక్కడికి యాభై కిలోమీటర్ల దూరంలో ఒక చిన్న గూడెం తప్ప, ఆ అడవిలో చెప్పుకోతగ్గ జనాభా లేదు.

ఆరోజు పూర్ణిమ తెల్లారుతున్నరోజు !

సూర్యుడింకా కనిపించకపోయినా లేత సిందూర వర్ణం అలముకొనుందా ప్రదేశంలో !

అది గెస్ట్‌హౌస్ ప్రాంతం. గెస్ట్‌హౌస్‌లో ఒక గదిలోమాత్రం లైటు వెలుగుతోంది.

అంతలో —

ఆ గదికి కొంచెం ఎడంగాఉన్న గదిలోంచి మెల్లగా చప్పుడు కాకుండా .... నక్కి నక్కి బైటకి మెడపెట్టి చూశాడోవ్యక్తి.

ఎవ్వరూలేరు —

నిశ్శబ్దం - !

హాలుకి అటువైపునున్న విశాలమైన గదివేపు చూశాడతను. ఆ గదితలుపులు వారగా వేసి వున్నాయి.

రెండు క్షణాలు అలానే ఉండిపోయాడతను. మార్పులేదు. అదే వాతావరణం నిశ్శబ్దం ! !

అతని గాభరా తగ్గింది.

పిల్లిలా కాలు ఎత్తి ఎత్తి వేసి నడుస్తూ గేటుదగ్గరకొచ్చాడు.

గేటు తెరిచుంది !

అతనిగుండె ఝల్లుమంది.

అరక్షణంలో అతని ఆలోచనలు సుదూరం పరుగులెట్టాయి - 12 గంటల వెనక్కి -

'గేటు వేసే పడుకున్నానే !' అనుకున్నాడతను.

ఆఖరిసారిగా మళ్ళీ పరికించి చూశాడు. ఎవరూ నిద్రలేవలేదని నిర్ణయించుకోగానే - 'ఎక్కడో పొరపాటు జరిగుంటుంది! అనుకుంటూ నిశ్శబ్దంగా బైటకొచ్చి గేటు దగ్గరగా వేసేశాడు.

నడుంచుట్టూ ఓసారి తడుముకున్నాడు. చాకు, రివాల్వర్‌లు భద్రంగా ఉన్నాయి. రివాల్వర్ తీసి కుడిచేతితో పట్టుకుని, ఎడంచేతిలో చిన్న కుండని పట్టుకుని మరొక్క అడుగేశాడు -

అంతే !

అప్పటివరకూ అతని మనసులోని సంఘర్షణవల్ల, బెదురువల్లా అతనికి వినిపించని అక్కడి వాతావరణపు శబ్దం ... చప్పుడు ఒక్కసారిగా అతని చెవుల్లో



మారుమ్రోగింది - భీకరంగా !

అంతలోనే ఓ పెద్ద రాబందు హఠాత్తుగా వెనగ్గావచ్చి అతని భుజంమీద 'టప్'మని కొట్టిపోయింది ముందుకు —

ఎలర్ట్‌గా ఉన్న అతని కుడిచేతి చూపుడువేలు బిగుసుకుంది.

రివాల్వర్‌నుండి దూసుకుపోయిందోగుండు ...

దూరంగా రెక్కలు కొట్టుకుంటూ నేలకొరిగిందారాబందు !

గిరుక్కున వెనుదిరిగి చూశాడు రాబందు వచ్చిన దిశగా - ఎన్నో రాబందులు గుమిగూడాయక్కడ. అప్రాంతం కూర్చుంటూ గోడ పక్కకి పరుగుతీశాడు.

మెల్లగా చూశాడతను - సరిగ్గా పదిగజాల దూరంలో - అతి భయంకరమైన ఆ దృశ్యం ...

అదిచూసి ఒక్కసారి భయకంపితుడై అడవి ప్రతిధ్వనించేలా గొంతు చించుకుని అరిచాడతను !

అతను ఆ గెస్ట్‌హౌస్ సెక్యూరిటీగార్డు జస్వంత్. 30 సంవత్సరాలుంటాయతనికి. మనిషి చాలా బలిష్టి. ఆ అడవిలో ఎలుగుబంట్లతో సయితం ఒంటరిగా, నిరాయుధుడై పోరాడిన మనిషి -

ఇంకా ప్రతిధ్వనిస్తూనేఉన్న అతని అరుపుకి గెస్ట్‌హౌస్‌లోని లైట్లన్నీ ఒక్కసారిగా వెలిగాయి. బిలబిలమంటూ ఓ నలుగురు మనుషులు వచ్చారక్కడికి. వాళ్ళు రెండో సెక్యూరిటీగార్డ్ రంజిత్, పనివాడు రంగా, జస్వంత్, రంజిత్‌ల భార్యలు.

అదృశ్యంచూసి కెవ్వుమని అరిచి కుప్పకూలిందొకామె. రెండోఆమె ఆమె నడుంచుట్టూ చెయ్యేసి లోపలికి తీసుకుని వెళ్ళిపోయింది.

అందరూ నోళ్ళు తెరిచి చూస్తున్నారు. తమ ఎదురుగ్గా, అతి దగ్గరగా, చెల్లాచెదురుగా పడున్నాయి మాంసం ముక్కలు .... నరాలూ ... కొద్దికొద్దిగా మాంసం ఉన్న ఎముకలు, అక్కడక్కడా చింపిరి చింపిరి అయిన గుడ్డముక్కలూ -

రంజిత్ వొంగుని తళతళా మెరుస్తున్న ఒక వాచీని తీశాడు నేలమీంచి.

'అది తన బాస్‌ది !'

తనకేమిటి ? ఈ బిల్డింగ్‌కీ, ఈ పరిసరాలకీ, అసలు ఈ అడవికే అతనుబాస్. రంజిత్‌కి అయోమయమయ్యింది. "జస్వంత్ ... బా ... స్ ... బాస్ ..." అరుస్తూనే గెస్ట్‌హౌస్‌లోకి పరిగెట్టాడు. ఆ గది తలుపులు తెరిచున్నాయి. మొత్తం అంతా వెతికాడు. చివరికి బాత్రూంలో కూడా ! ఎక్కడా బాస్ అలికిడి లేదు. మళ్ళీ అంతే వేగంగా వెనక్కి వచ్చాడు.

రంగా తన తువ్వాలు పరిచి అక్కడ పడున్న మాంసంముక్కలన్నింటినీ అందులోకి ఏరుతున్నాడు.

సందేహం లేదు -

అందరూ ఆ నిర్ణయానికే వచ్చారు —

ఆ మాంసం ముక్కలు ... ఆవాచ్ ... ఆ గుడ్డపీలికలు అన్నీ తమ దొరవే! తమ బాస్‌వే!!

"అంతే .... బాస్ ... భా ... స్ !" దుఃఖం ఆపుకోలేక బావురుమన్నాడు రంజిత్.

జస్వంత్‌పని తేలుకుట్టిన దొంగలాగుంది. అతన్ని నోటివెంట ఒక్క మాట కూడా రావడంలేదు.

## 2

అప్పటికి సుమారు పది గంటలముందు

ఇక్కడ...

రాజా మనస్సెంతో ఆనంధంగా ఉంది. కారణం ఎప్పుడూ బిజినెస్ వ్యవహారాలతో బిజీగా, దూరంగా ఉండే తన అన్నగారు తన పెళ్ళికి వస్తానని ఫోన్‌చేయడమే!

ఆ ఆనందంలో అతని మధురభావాలు, మల్లెపొదల్లో ఒదిగి మధురశ్వాసలు పీలుస్తున్నాయి. అతని మనోఫలకంపై సువర్ణాక్షరాలతో నిండిన ఓ సుందర రూపం లీలగా మెరిసింది.

చిరునవ్వులు నవ్వుతున్న అతని కళ్ళముందు సంవత్సరం క్రితం పరిచయమైన ఆ రూపం ..., ఆ అయిదక్షరాల 'కరుణప్రియ' రూపం మెదిలింది!

* * * *

భావన, ప్రత్యూష, రాజా ఒకే కాలేజీలో చదువుతున్నారు. వాళ్ళ ముగ్గురిదీ ప్రాణస్నేహం. అరమరికలు లేని స్నేహం!

భావన చాలా తెలివైన పిల్ల. మంచి సాహిత్యాభిరుచి ఉందామెకి. ఒయ్యారంగా కలవరపడే అమాయకపు గోదారిని తదేకంగా చూడటం, నీటిమీదకి ఒంగిన కొమ్మపై ప్రేయసికోసం విరహబాధతో గొంతెత్తికూసే కోయిలరాగం వినడం.. ఇలాంటివే ఆమెకు కాలక్షేపణలు. స్నేహితులే తక్కువామెకు.

ప్రత్యూష పట్టి తొందరపిల్ల - ఆమెకు భావనంటే ప్రాణం. ఏ విషయమైనా భావనతో చర్చించనిదే ఓ నిర్ణయానికి రాదామె. వారిద్దరి సాహిత్యాభిరుచే - రాజాని వాళ్ళకి కలిపింది. ఒకతల్లి బిడ్డల్లా ... ఒకేఇంటి పిల్లల్లా ఆ ముగ్గుర్నూ మెలుగుతారు. భావన ఇంట్లోనే తరచూ సాయంత్రం పూట కలుసుకుంటూ ఉంటారువాళ్ళు.

రామనాథం, పార్వతమ్మగార్ల రెండోకుమారుడు రాజా. పేరుకు తగ్గట్టే చిన్నతనంనుంచీ రాచరికం అనుభవించాడు. తల్లి తండ్రి చనిపోయాక, తనను అత్యంతంగా ప్రేమిస్తూ, తన భవిష్యత్తుకోసం పెళ్ళికూడా చేసుకోకుండా ఉండిపోయిన తన అన్న శశి అంటే ఎంతో భయభక్తులున్నాయతనికి. తను ఆడపిల్లల్తో స్నేహం చేయడం అన్నగారికి ఇష్టముండదు. ఆయన దృష్టిలో తనో అల్లరి పిల్లాడు. అందుకే అన్నగారికి తెలీకుండావచ్చి తన నేస్తాలని కలుసుకుంటూ ఉంటాడతను.



మనిషిలోని భావుకత బాధల్నీ, ఆలోచనల్నీ దూరంచేసి చక్కని రిలీఫ్ ఇస్తుందని అతని నమ్మకం. అందుకే తనకు మనసు బాగోలేనప్పుడు తప్పనిసరిగ్గా భావన ఇంటికి వచ్చేస్తాడతను -

ఒకరోజు రాజు వచ్చేటప్పటికి —

భావన, ప్రత్యూష కూర్చుని ఏదో ఆలోచిస్తున్నారు.

ఇంటిముందు లాన్స్‌లో రెండు కుర్చీలేసుకుని నాలుగు కాయితాలూ, చెస్‌బోర్డ్లూ పెట్టుకొని వున్నారు వాళ్ళు.

"హే! రచయిత్రులిద్దరూ ఏదో వండుతున్నట్టున్నారూ?" నవ్వుతూ లోపలికొచ్చాడతను.

"రా ... రా ... ఏమిటీమధ్య అసలు రావడమే మానేశావ్?" అంటూ కుర్చీ దగ్గరకు లాగింది భావన.

"అర్జెంటుగా అన్నయ్యతో ఫారెస్ట్‌కి వెళ్ళాల్సి వచ్చింది."

"అడవుల్లోకి వెళ్ళావా ... యూ?" కోపంగా అందామె.

అలా అడవికి వెళ్ళానని చెప్పినప్పుడల్లా ఆమె కోప్పడుతూనే ఉంటుంది. అతనితో అడవికి వెళ్ళాలనీ, అక్కడ ప్రకృతినీ, ఆహ్లాదాన్నీ ఆనందించాలనీ ఆమె కోరిక.

"ఈసారి వెళ్ళినప్పుడు తప్పకుండా తీసుకు వెళతానన్నానుగా ..." బ్రతిమాల సాగాడతను. బుంగమూతి పెట్టిందామె -

"పోనీలేవే ...." సర్దబోయింది ప్రత్యూష.

"ఆడపిల్లలతోటి స్నేహం చేయడానికే ఒప్పని అన్నగారి సమక్షంలో ఈ పిల్లని అడవుల్లోకి తీసుకెళ్తే ఇంకేమైనా ఉందా? చంపేయడు."

"ఏమిటాలోచిస్తున్నావ్?" ఆమెకోపం ఎప్పుడూ సెకన్లపాటే!

"అబ్బే! నువ్వెప్పుడు శాంతిస్తావా అని ...."

"ఇదిగో ఇది చదివి, ఇంకా ఏమిరాస్తే బాగుంటుందో చెప్పు...." తను అప్పటివరకూ రాయబోయిన కాయితాల్ని అతనికి అందిస్తూ అంది భావన.

"వద్దంటే కోయిల కూస్తోంది మళ్ళీ" చదివాడతను.

"వెళ్ళిపోయిన వసంతం రాదంటే మళ్ళీ" మరోవాక్యం అందించిందామె - అది పూర్తిగా చదివి, ఆ కాయితాలపై ఇలా రాశాడు -

"వయసుడిగిన మనిషి నవయవ్వనం కోరి
వైద్యుని ఇంటిచుట్టూ మందుకి తిరిగినట్టు!"

"శభాష్‌రాజా!" అరిచిందామె ఆనందంగా -

"చాల్లే మరీక పొగడబోకు మేడఎక్కేయగల్ను...." అంటూ అప్రయత్నంగా ఎదురుగ్గా ఉన్న మేడకేసి చూశాడతను. అతని నుదుటున ముడతలు పడ్డాయి. మేడ మీది కిటికీ కర్టెన్ చాటునుంచి ఎవరో కదిలినట్టయింది.

మాటల సందర్భంలో మళ్ళీ కొంతసేపటికి ఆ కిటికీవంక చూశాడు. అప్పుడు కూడా అలాగే ఎవరో వ్యక్తి కిటికీ చాటుకి తప్పుకున్నట్టు తోచిందతనికి –

"భావనా! అక్కడెవరో ఉన్నారు ...." తర్జనితో చూపించాడామెకు.

"ఓ! అదా నీ అనుమానం – ఎవ్వరూకాదు. మన కరుణే!"

"మన కరుణా ...?"

"అబ్బబ్బ ... మా స్నేహితురాలు కరుణ" ప్రత్యూష అందుకుంది.

"అయితే అక్కడనుండి దొంగచూపులు చూడకపోతే, ఇక్కడికే రావచ్చుగా! 'మన' కరుణేగా!" రెట్టించాడు రాజా!

"తనకి పాపం సిగ్గూ భయమూనూ!" అంది భావన.

"నేనేమన్నా అడవి మృగాన్నా? నన్నుచూసి భయపడటానికి?"

"ఆఁ! మర్చిపోయాను – అడవిలోకి మళ్ళీ ఎప్పుడెళ్తావ్?" టాపిక్‌ని కట్ చేసింది భావన.

ఆ తర్వాత కొంతసేపు పిచ్చాపాటీ మాట్లాడుకున్నాక లేచి వెళ్ళిపోయాడతను. అతను వెళ్ళాక కరుణప్రియని కిందకి పిలిచి బ్రెయిన్‌వాష్ చేశారిద్దరూ. ఆమె రాజా సాహిత్యాభిమానురాలు. కానీ డబ్బున్నవాళ్ళమీదా, మొగకుర్రాళ్ళమీద కొన్ని నిర్దిష్టాభిప్రాయాలతో పెరిగిందామె. అవన్నీ తుడిపేసుకునివచ్చి తమసర్కిల్లో కలిసిపొమ్మని భావన, ప్రత్యూషలు ఆమెకి ఏకబిగిన క్లాసు తీసుకున్నారు.

మరొకరోజు –

అదేచోట భావన, ప్రత్యూష రాజా కూర్చుని మాట్లాడుకుంటున్నారు. "రాజా! స్నేహంగురించి మాంఛివి ఏదైనాచెప్పు ..." అంది ప్రత్యూష. మేడమీది కిటికీకేసి ఓసారిచూసి ఇలా అన్నాడు రాజా –

"నే అల్లరిచేస్తా ఎప్పుడుబడితే అప్పుడు –
నే నవ్వుతూఉంటా ఎప్పుడూ –
నే నవ్విస్తుంటా ఎల్లప్పుడూ –
నే ఏడుస్తూంటే అప్పుడప్పుడూ –

కానీ ఏంచేసినా నేస్తమనేదాంవెంటే! నేస్తం సాయంతోటే అదీమనసుతో స్నేహించిన నేస్తం అయితేనే! ఎందుకోతెల్సా? నే నవ్వితే ఆనందించేది, నేనేడిస్తే ఓదార్చేది నేస్తం! ఆ ఓదార్పులో ఎంత మాధుర్యం? అది అందరికీ లభించదు. అందునా నిజమైన ఓదార్పు 'బ్లాక్'లో కూడా దొరకదు?"

"సింప్లీ సూపర్బ్ రాజా!" రెండు గుప్పిళ్ళు గాలిలో ఆడిస్తూ ఆనందాన్ని కనబర్చింది భావన –

"ఏయ్! అటుచూడు" ప్రత్యూష గేటుకేసి చూపించింది.

మౌనంగా, అదురుతున్న మనసుతో అడుగులో అడుగు వేసుకుంటూ ముగ్ధ మోహన రూపిణై ఉదయారుణ అరుణిమలా, తూరుపు మంటపంలో ప్రాతఃకాలాన నర్తించే నాట్యకత్తె కాలి అందియలా ... శీతహరిణేక్షిణిలా ... అలా ... అడుగు లేసుకుంటూ వచ్చింది కరుణప్రియ.



భావన పోయి ఒక కుర్చీ తెచ్చి వేసిందామెకి.

"రాజా! ఈమె ..." పరిచయం చేయబోయింది ప్రత్యూష. గభాల్న చేతులు జోడించిందామె.

హలో! కరుణప్రియా! బాగున్నారా?" రాజా పలకరించాడు.

"తనపేరు ఎలా తెలిసిందబ్బా?" అనే ఆలోచనతో అరక్షణం జోడించిన చేతుల్ని అలానే ఉంచేసిందామె –

అదేంటండీ? తల పగలగొడ్తారా?" ఆ చేతుల్ని చూపిస్తూ నవ్వాడు రాజా! తత్తరపాటుగా రెండు అరచేతుల్ని వెనక్కి తీసేసుకుంది – భయం భయంగా ఉందామెకి. పరాయి మగవాడికితను. పరిచయమవ్వడమూ, ఇలాఎదురెదురుగ్గా కూర్చోడమూ పూర్తిగా కొత్త ఆమెకి.

భావన లోపలికెళ్ళి నాలుగు కప్పులతో కాఫీ తీసుకొచ్చింది.

"రాజా! ఈమె కరుణప్రియ అనీ..." పరిచయం చేయబోయింది.

"నువ్విప్పుడు మళ్ళీ పరిచయం చేస్తున్నావా?..."

"ఓహో! యూ ఆర్ టూ ఫాస్ట్ ..."

"నావరకే!" అన్నాడు రాజా –

"ఆఁ! మీరేంచేస్తున్నారు? ఏమేంచేస్తుంటారు?" కదలేశాడామెని.

"ఇంటర్వ్యూ చేస్తున్నావా?" అంది ప్రత్యూష,

ఆమెకేంచెప్పాలో తెలియక భావన, ప్రత్యూషలవంక బిత్తర చూపులు చూసింది.

"నువ్వే తెల్సుకుని చెప్పరాదూ?" అంది భావన రాజాతో.

"నేను ప్రయత్నించానుగానీ చెప్పలేక పోతున్నాను ..." సాలోచనగా అన్నాడతను.

"ప్రయత్నించావా! ఎప్పుడు? ఎలా?" అంది ప్రత్యూష –

"మనం కూర్చున్నప్పుడల్లా, కర్టెన్ చాటునుంచి వింటూన్నప్పటినుంచీ ..."

కరుణప్రియకు చచ్చేసిగ్గయ్యింది. తను చాటుగా వాళ్ళని గమనిస్తున్నట్లు రాజా గ్రహించాడని ఆమెకు తెలియదు. ఆమెకు అక్కడ ముళ్ళమీద కూర్చున్నట్టుంది. నిజాయితీగల దొంగ తనింట్లోనే దొంగతనం చేస్తూ దొరికిపోయినట్టుందామె ఫీలింగ్.

ఆమె పరిస్థితి అర్థమైంది రాజాకి–

"ఎనీవే – పాతదైన ఒక కొత్త నేస్తం కలిసినందుకు చాలా ఆనందంగా ఉంది అన్నాడతను.

ఓరగా చూసిందామె, కళ్ళకొనలనుండి, కళ్ళు కళ్ళు కలిశాయి. మెరుపు మెరిసింది. భావం సిగ్గయింది. భావన, ప్రత్యూషలు ఒకరి మొహాలొకరు చూసు

కున్నారు. రాజా బుగ్గల్లోకి పొడిచి చిలిపిగా చూశాడామెని. ఇన్నాళ్ళ మనసు పొరల్లో ఎక్కడో ఉన్న ఒకభావానికి ఆ క్షణాన కరుణ ప్రియలో స్పందన కలిగింది మౌనంగా వుండి ఓ క్షణం – మరుక్షణం పారిపోయిందామె. ఆనందం పాదాల్లో నర్తిస్తూండగ మేడపైకి – కిటికీ దగ్గరికి – కర్టెను చాటున కురిసే అతని కళ్ళల్లోకి చూసిందాయే. అతనూ కిటికీకేసే చుస్తున్నాడు.

ఆమె కళ్ళల్లో ఆకర్షణ, సిగ్గు,ఆహ్వానం, అమాయకత్వం అభిమానం.... ఇవన్ని కలిసి తళుక్కున మెరిసినయి.

## 3

రాత్రంతా స్వప్నాలలోనే గడిపేశాడు రాజా !

తెల్లారుతోంది–

ఆరోజే రాజా కరుణప్రియల పెళ్ళి. అదీ రాజా వాళ్ళు కొత్తగా కట్టిన భావనంలో సువిశాలమైన ఆ భవనం రంగురంగుల దీపాల్తో కళకళలాడుతోంది. విశాలమైన గేటుపై ఆర్చీకి పూతోరణాల మధ్యగా, చిన్న చిన్న బల్బులతో 'రాజా వెడ్స్ కరుణ' అని ఉంది. అతిధుల్తో నిండిపోయిందా భవంతి –

భావన, ప్రత్యూష ఒకేరంగు పట్టుచీరెలు కట్టుకొని గేటుపక్కగా నిలబడి అతిధుల్ని ఆహ్వానిస్తున్నారు.

పెళ్ళిపీటల పక్కగా నిలబడి ఉన్నాడురాజా.

పెద్ద పెద్ద బిజినెస్ మాగ్నెట్స్, నగరంలోని లీడింగ్ పెర్సనాలిటీస్ అఫీషియల్స్ అందరూ వచ్చి రాజాని అభినందిస్తున్నారు.

రాజా అనాలోచితంగా ఉన్నాడు. అదేస్థితిలో అందరినీ రిసీవ్ చేసుకొంటున్నాడు. అతని రెండుకళ్ళు గేటుమీదనే వున్నాయి.

దేనికోసమో, ఎవరికోసమో ఆత్రంగా ఆదుర్దాగా ఎదురుచూస్తున్నాడు. మధ్య మధ్య చెమరుస్తున్నాయి.

స్వర్గస్తులైన తల్లిదండ్రులు గుర్తొచ్చారు. మనస్సొకసారి బాధగా మూలిగింది

రామనాధంగారు ఫారెస్ట్ కాంట్రాక్ట్స్ చేసేవారు. ఆ బిజినెస్‌లో కోట్లు గడించారాయన. ఆయన తరువాత పెద్దబ్బాయి శశి ఆ వ్యాపారం చేస్తున్నాడు. తల్లీ, తండ్రీ చనిపోయేనాటికి రాజాకి పదిహేనేళ్ళయినా పూర్తిగా నిండలేదు. అప్పటికే శశి వ్యాపార సుళువులన్నీ ఆకళింపు చేసుకున్నాడు. రాజా ఇంకా పసివాడవడంవల్ల అతన్ని చక్కని దారిలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో అతను వివాహంకూడా చేసుకోలేదు.

ఆయింట వారికి తెలిసి అదే మొదటిపెళ్ళి. అందుకే రాజావాళ్ళ ఇంట్లోనే జరుగుతున్నదావివాహం.

అతని కళ్ళ కొసలనుంచి రెండు కన్నీటిబొట్లు వేలజారాయి.



కరుణప్రియకు అతన్ని చూస్తే భయంగా ఉంది. పెళ్ళిపీటలమీద కూర్చున్నా అతన్నే చూస్తోందామె. పురోహితుడు రాజాని పీటలమీదకి పిలిచాడు. అయినా అతను వినలేదు.

కరుణప్రియకి కుతూహలానికి అయోమయం తోడయింది. భావన, ప్రత్యూష ఆమెకిరువైపులా కూర్చుని ధైర్యం చెప్తున్నారు.

ముహూర్త సమయం దగ్గరయ్యేకొద్దీ రాజాలో ఆత్రుత ఎక్కువవుతోంది. మనసు కీడుని శంకిస్తోంది.

తన అన్న శశికోసమే అతని నిరీక్షణ – "తనకు తల్లి, తండ్రీ, గురువు, దైవం ... అన్నీ అన్నయ్యే ! మరి అంత ముఖ్యుడైన అన్న రాకుండా కరుణమెళ్ళో మూడుముళ్ళు వేయడమా ? నో ! నెవ్వర్ !!"

పెళ్ళికొడుకులా మిసమిసలాడాల్సిన అతని వదనం – వారంనుండీ పెళ్ళిహడావిడితో – ఆరోజు ప్రొద్దుటినుంచీ అన్నగారికోసం నిరీక్షణతో నీర్సంగా తయారయింది.

మరికొద్ది సెకన్లలో ముహూర్తం —

పురోహితుడు మరోసారి గట్టిగా పిలిచాడు. కరుణప్రియ తండ్రి 'దాసు'గారు వచ్చి అతన్ని నడిపించుకుంటూ పెళ్ళిపీటలమీద కూర్చోబెట్టారు. అన్యమనస్కంగా అడుగులేశాడు రాజా ... పురోహితుడు చెప్పేవన్నీ యాధాలాపంగా చేస్తున్నాడతను. అతని దృష్టిమాత్రం గేటులోంచి .... తిన్నగా .... దూరంవరకూ కనిపిస్తున్న రోడ్డు మీదే ఉంది.

శశి రాకుండా రాజా సూత్రధారణ చేస్తాడా, చేయడా అనే అనుమానమే అక్కడున్న అందరిలోనూ ఉంది. భావన, ప్రత్యూష కరుణప్రియకి ధైర్యం చెప్తున్నారు.

పురోహితుడు మంగళసూత్రాలు అతని చేతికిచ్చాడు –

నెమ్మదిగా పైకిలేచాడు రాజా ...

సన్నాయి వణుకూ, భజంత్రీల శబ్దాలూ స్థాయి పెంచాయి.

మరుక్షణంలో —

దూరంనుంచీ దుమ్ము రేపుకుంటూ 'రయ్'న దూసుకొస్తోందో అంబాసిడర్ కారు. శశి కారది.

చూడగానే ఒక్క ఉదుటున పీటలమీంచి లేచి గేటువగ్గరకి పరుగెత్తాడు రాజా–

కారు గేటులో ఆగింది.

కానీ ... కానీ .... శశిలేడు – రాలేదు.

రంజిత్ కారుడోరుకొట్టి, స్పీడుగా దిగొచ్చాడు –

"రాజాబాబూ ! ఈపూట బాస్ రాలేనన్నారు. అక్కడ అర్జెంట్ పనుందట. తనగురించి వెయిట్ చేయొద్దన్నారు. ఈ విషయం చెపుదామనే .... ఆఘమేఘాలమీద

వచ్చాను ..." అతని గొంతులో వణుకు -

"తన ప్రాణానికి ప్రాణంగా ప్రేమించే తమ్ముడిపెళ్ళికి అన్నగారు రాకపోవడమూ, పైగా పనుందంటూ కబురంపటమూ ...." అందరూ మొహమొహాలు చూసుకున్నారు.

రాజా నిర్ణయం ఎలా ఉంటుందో అని జయదాసుగారి గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. కరుణప్రియ కళ్ళవెంట జరజరా జారాయిరెండు నీటిబొట్లు.

"ఈమధ్య అన్నయ్యకి డబ్బుపిచ్చి బాగా పట్టింది. చివరికి నేను చచ్చినా చూడటానికి రాడన్నమాట" గొణుక్కుంటూ పీటల దగ్గరకి వచ్చాడు రాజా.

నేరుగావచ్చి పీటలమీద కూర్చున్నాడు -

అందరిమొహాల్లోనూ ఆనందం -

ఒక మూలగా నిల్చున్న రంజిత్ కళ్ళు నీళ్ళతో మండుతున్నాయి - కర్చీఫ్‌తో మొహం తుడుచుకుంటున్నాడతను —

పెళ్ళయిపోయింది- !

అతిధులందరూ ఒక్కొక్కరే వచ్చి, రాజాని కలిసి వెళుతున్నారు మరోగంట గడిచింది. రాజాకి పూర్తి నిస్సత్తువగా ఉంది. డైరెక్టుగా రూంవైపు నడిచాడతను. అతన్నే గమనిస్తున్న రంజిత్ అతడి వెనుకే లోపలికిదూకి, తలుపు దగ్గరగా వేశాడు.

గిరుక్కున వెనుదిరిగాడురాజా.

అతని బెడ్‌రూంలోకి రావడమే కాకుండా తలుపులుకూడా వేయడంవల్ల అతనికి కోపం గట్లు తెగింది. పిడికిళ్ళు బిగుసుకున్నాయి.

"బాస్ ... బాస్ ... ఘోరం జరిగిపోయింది ...

"యూ బ్రూట్" అనుకుంటూ అడుగు ముందు కేశాడు రాజా.

"మీకొక్కరికే చెప్పాలని వచ్చాను బాస్ .... వినండి పూర్తిగా ..." భయపడ్డాడతను -

రాజా ఎడంకన్ను అదిరినట్టయింది.

"ఏమిటి... చెప్పు ... చెప్పు" అతన్ని పట్టుకుని కుదిపేశాడు రాజా !

బిక్క మొహం వేశాడతను.

"రంజిత్ ! అసలేమైందో చెప్పిచావు" అరిచాడు రాజా.

అక్షరాలు కూడగట్టుకుంటూ, అరక్షణం తర్వాత చెప్పాడతను -

అసలైన ఆవార్త ...

భయంకరమైన వార్త ....

గుండె పగిలే వార్త ...

దాదాపు రాజాని నిర్జీవంగా మార్చేస్తున్న వార్త ...

అతని సర్వస్వం అయిన అన్న 'శశి' దారుణ మరణ వార్త !



వింటూనే గోడక్కిజారి, మెల్లగా .... ఎవరో జారవిడుస్తున్నట్టుగా నేలకొరిగిపోయాడు రాజా !

## 4

శశికి ముప్పై అయిదు సంవత్సరాలపైనే ఉంటుంది వయసు.

నగరంలోని ఫారెస్ట్ కాంట్రాక్టర్స్ అందరిలోకీ పెద్దగా ఎదిగాడతను. ఎంతో మంచి పేరుంది అతనికి. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లోగానీ, ఆ చుట్టుపక్కల అడవుల్లో గానీ శశిమాటంటే వేదవాక్కు. క్రూరమృగాలు సైతం అతని పేరువింటే తోకముడుస్తాయి. ఫారెస్ట్ కాంట్రాక్టర్స్‌లోగానీ, ఫారెస్ట్స్‌లోగానీ, శశికి శతృవులనే వాళ్ళుగానీ, పోటీదారులు గానీలేరు.

ఆరడుగుల పొడవు, అందమూ - ఐశ్వర్యమూ ఉన్న శశి మీసాలు దువ్వుకుంటూ ఆ అడవుల్లో జీపు డ్రైవ్ చేసుకుంటూ పోతుంటే, అనాగరికులైన అడవి యువతులు సైతం అతన్ని పూలతో కొట్టి పిలిచేవారు, తమ వాంఛలు తీర్చుకోడానికి.

తమ్ముని భవిష్యత్ తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో పెళ్ళయితే చేసుకోలేదుగానీ, శశి వాంఛలను మాత్రం అదుపు చేసుకోలేకపోయేవాడు. దానికితోడు ఇటు నగరంలోనూ, అటు అడవుల్లోనూ అతనికి తమ వయస్సులను పూల పానుపుల్లా పరచి స్వర్గ సుఖాలందించడానికి యువతులు పోటీ పడేవారు.

విషయం విన్నరాజా దాదాపు గంటసేపటి వరకూ తేరుకో లేకపోయాడు. చివరికి తెలియనివ్వకూడదనే నిశ్చయించుకున్నాడు.

జయదాసుగారిని పిలిపించాడు రంజిత్‌తో.

ఆ గదిలో అడుగు పెట్టిన జయదాసుగారి గుండె ఝల్లుమంది.

రాజా రాజాలాలేడు ! పెళ్ళికొడుకులానేలేడు ! నీరసంగా, ఒదలిపోయినట్టుగా ... తల వేలాడేసుకొని ... పిచ్చిగా చూస్తున్నాడు -

"ఏమైందిబాబూ ?"

"చెప్తాను - తలుపులు దగ్గరగావేసి, చెమటలు పడుతున్న అరచేతుల్ని పైకండువాతో తుడుచుకుంటూ, దగ్గరకొచ్చారు.

విషయం చెప్పాడు రాజా -

ఆయన ముసలి గుండె ఆగిందోక్షణం -

నిస్సహాయమైన గొంతు సంశయంకోసం అగాధాల లోతుల్లోంచి పిలిచిన భ్రమ - తను దూకుతున్న ఊహ .... రాలే ఆకుల మూగరోదనవంటి శ్వాసల చప్పుడు .... అరనిమిషం .... సరిగ్గా అరనిమిషం - ఎదురుదెబ్బలతో, అనుభవాలతో తలపండి, ముగ్గుబుట్ట రంగుకొచ్చిన వయస్సాయనది - మెల్లగా శక్తిని కూడగట్టుకున్నారాయన. రాజా ఆయన దగ్గరకొచ్చాడు.

"మావయ్యగారూ..."

"ఏమిటిబాబూ ?" అన్నట్టు చూశారాయన.

ఎట్టిపరిస్థితులలోనూ కరుణకి ఈ విషయం అప్పుడే చెప్పొద్దు - అసలు ఎవరికీ చెప్పొద్దు. నేను ఇప్పుడే ఫారెస్ట్‌కి వెళ్తున్నాను. ఎవరికైనా ఈ విషయం తెలిస్తే - తర్వాత మీ అమ్మాయినే అంటారు ....'' రాజాలోని నిస్త్రాణత తెరలు తెరలుగా విడిపోయింది. మొండితనం, ధైర్యం వేటిస్థానాల్లో అవివచ్చి చేరాయి.

మరికొద్దిసేపటికే గేటులోంచి ముందుకురికింది అంబాసిడర్ కారు. డ్రైవింగ్ సీట్లో రాజా ఎలర్ట్‌గా కూర్చున్నా, అతని ఆలోచనలుమాత్రం అన్నగారి స్మృతుల్నే స్పృశిస్తున్నాయి —

## 5

ఆకాశం నిర్మలంగా ఉంది. అక్కడక్కడా లేతనీలిమేఘాలు కదులుతున్నాయి. సమయం సాయంత్రం ఆరుగంటలు దాటుతోంది.

మెయిన్ రోడ్డుమీద మెల్లగా కారు నడుపుకుంటూ వెళ్తున్నాడు రాజా. ప్లాట్‌ఫాం మీద తలవంచుకొని నడుస్తోంది కరుణప్రియ.

''హలో !'' తనని దాటుకుంటూ పోతున్న కరుణప్రియని పలకరించాడతను.

ఎప్పటినుండి ఫాలో అవుతున్నావ్ ?''

''నీ కరుణ కిరణాలకోసం ఫాలోకాక తప్పుతుందా !''

''ఇంతకీ ఎటె‌ళ్తున్నావ్ ?'' దగ్గరగా వచ్చిందామె.

''నువ్వు తోడొస్తానంటే ఆకాశపుటంచులదాకా ... రానంటే లోతులలోతుల్లోకి ఎటెళ్ళమంటావ్ ?''

''ఏయ్ ! ఏమిటీరోడ్డుమీదామాటలూ ? కారెక్కు'' కోపం నటించిందామె.

కిమ్మనకుండా డ్రైవింగ్‌సీట్లోకి చేరాడతను. కరుణప్రియ అతనిపక్కనే కూర్చుంది. కారు కదిలింది. నాలుగయిదు నిమిషాలవరకూ ఎవరూ మాట్లాడలేదు.

''మౌనం, నిశ్శబ్దాలు నా శత్రువులు...'' అన్నాడు రాజా.

''ఎప్పుడూ మౌనంగానే ఉండాలి''

''ఆ తమర్నేమనుకోవాలో తెలుసా ?...''

''ఏమని ?''

''నీకు నీదిగాని

నా ఊసులు తప్ప

నాకు నావిగాని

నీ తలపులు తప్ప

ఏం మిగిలాయీ జీవితానికి ...'' అని.

''భేష్. ఈమధ్య ఆశువుగా చెప్తున్నావే కవిత్వం'' మనసులో ఎంత అభిమానిస్తున్నా, ఆమె రాజాని అలానే అంటుంది.

''ఎవరో అన్నది గుర్తొచ్చింది. అంచేత, జీవితం అతి చిన్నదని వీలయినంత తక్కువ కాలంలో దాన్ని అనుభవించాలనీ మర్చిపోకూడదు.''



''అనుభవించాలి'' అనేమాటకి తలతిప్పి కోపంగా చూసిందామె.

''అహహ ... అదికాదూ ... ఇప్పుడు మనమేమీ మాట్లాడుకోకుండానే ఇల్లు వచ్చేస్తోంది చూశావా ? అందుకనే అలా అన్నా ...'' సర్దిచెప్పాడు రాజా.

''నువ్వన్నవన్నీ ఒప్పుకుంటానుగానీ, మరి అన్నగారిదగ్గర త్వరగా పర్మిషన్ తీసుకో...'' 'అన్నగారి' పదాన్ని నొక్కి చెప్పిందామె.

''ఈమధ్య అన్నయ్యతో సరిగా మాట్లాడటం కుదరలేదు కరుణా ! ఆయన చాలా సీరియస్‌గా ఉంటున్నాడు. మనిద్దరిగురించి ఆయనకు ఎవరైనా చెప్పేశారేమోనని నా అనుమానం .... కొంచెం మంచి మూడ్‌లో ఉన్నప్పుడు తప్పకుండా చెప్పేస్తా ... చెప్పడమేమిటి పర్మిషన్ లెటర్ తెచ్చి నీకు చూపించనూ ...'' కరుణ ఇంటిదగ్గర కెళ్ళి కారు ఆగింది.

''గొప్పే ...'' నాలుకని బుగ్గల్లో పొడుచుకుని వెక్కిరింపుగా అంది. కారు డోరులోంచి కరుణని చూస్తున్న రాజాకి, గొంతు తడారిపోయింది. కరుణకి వెనకాలే నిలబడి 'రాజా' కోపంగా ఇటే చూస్తున్నాడు. రాజా ముఖకవళికల్ని గమనించిన కరుణప్రియ వెనక్కి తిరిగింది. అనుమానంగా. మరుక్షణం భయంతో ఇంట్లోకి పరుగెత్తింది.

భావన తమ ఇంటి అరుగుమీద నిలబడి భయంగా చూస్తోంది.

రెండుచేతులూ వెనగ్గా పెట్టుకుని, మెల్లగా నడిచివస్తున్నాడు శశి, కారుదగ్గరకి అతనికళ్ళు ఎర్రగా ఉన్నాయి. రాజా నోరు మెదపలేకపోయాడు.

అన్నగారు అలా ఎదురుపడతాడనీ, రెడ్‌హేండెడ్‌గా తమని పట్టుకోడానికి ప్రయత్నిస్తాడనికానీ రాజా ఊహించలేదు.

రాజాగురించి నలుగురూ చెప్తూండడంవల్ల ఆరోజు శశి భావన ఇంటికి డైరెక్టుగా వచ్చేశాడు.

''రాజా ! రాజా !'' గట్టిగా అరిచాడు శశి.

''రాజా రాలేదండీ ! లోపలకొచ్చి కూర్చోండి'' అంది భావన.

''సంతోషం'' అన్నాడు శశి. భావనకి ఆయన రాజావాళ్ళ అన్నయ్యేనని అర్థమైపోయింది. ఆయన గురించి, ఆయన మాటల గాంభీర్యం గురించి రాజా ఎప్పుడూ చెప్తూంటాడు.

అతను తిరిగి వెళ్ళిపోదామనుకుంటుండగా రాజా, కరుణప్రియ కలిసి అక్కడకు చేరుకున్నారు.

ఆశ్చర్యంతో నోరు మెదపక కూర్చున్న రాజా, శశి కారులో కూర్చోగానే అప్రయత్నంగా గేరు మార్చాడు. వాళ్ళ కారు వెనకే శశి వచ్చిన కారుకూడా కదిలింది.

''ఎవరాఅమ్మాయ్ ?''

''.........''

"నీకు ఆ అమ్మాయి వ్యక్తిత్వం, నడవడికలమీద గురివుందా?"

"............"

"నువ్వు పెళ్ళి చేసుకోడానికే నిశ్చయించుకున్నావా?"

"............"

మూడేమూడు ప్రశ్నలేశాడుశశి. ఒక్కదానికి రాజా సమాధానం చెప్పలేదు. అసలతనికి ఎలా మాట్లాడాలో తెలియడంలేదు.

శశి ఆ అమ్మాయి గురించి తెలుసుకున్నాడు. ఆ అమ్మాయి చదువు, వ్యక్తిత్వం, కులం, గోత్రం, స్థితి ... అన్ని వివరాలూ శశికి తెలుసు. ఆఖరికి ఈ రోజు ఆమెను చూడటం కూడా జరిగింది, కానీ, రాజా ఆమెను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాడా - లేక కేవలం 'స్నేహం మాత్రం చేస్తున్నాడా' అనే విషయమే తెలుసుకోవాల్సి ఉంది.

"అన్నయ్యా! నేను మనస్ఫూర్తిగా ఆ అమ్మాయిని ప్రేమిస్తున్నాను. నీ అంగీకారంతో పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నాను. మన సాంప్రదాయాలకి ఆమె తగ్గ అమ్మాయని నా నమ్మకం ... ఏటొచ్చి స్థితి ..."

ఇంట్లోకెళ్ళిన తర్వాత మెల్లగా కదలేశాడు రాజా.

"ఇక నువ్వెళ్ళు ..."

అన్నగారి అంతరార్థమేమిటో అవగతమవ్వడంలేదు రాజాకి. ఆలోచనలతోనే అన్నగారి కేసి బేలగా చూశాడు. తమ్ముడి మొహంలోని ఆవేదనని చూసి శశికి బాధ అనిపించింది.

"ఆల్‌దబెస్ట్ రాజా!" మెల్లగా, నిరాశగా అడుగులు వేస్తూ వెళ్తున్న రాజాకి తన అంగీకారాన్ని తెలియజేశాడు శశి. గిరుక్కున వెను దిరిగి వచ్చేశాడతను.

"అన్నయ్యా ....థాంక్స్.... థాంక్స్" ఆ చిన్న మాటలోనే తన ఆనందాన్ని, కృతజ్ఞతనీ చూపించి, కరుణప్రియ ఇంటివేపు పరుగు తీస్తున్న రాజాని చూసి తృప్తిగా నవ్వుకున్నాడు శశి.

## 6

అతి గంభీరమైన అన్నగారి ముఖవళికల వెనుక తన కోసం, తన భవిష్యత్తు కోసం ఉన్న ఆరాటాన్ని, అతని అభిమానాన్ని తల్చుకుంటే రాజా కళ్ళు లేతనీటి పొరలతో అలుక్కుపోతున్నాయి.

గుండెని ఎవరో చేత్తో నలిపేస్తున్నట్టుందతనికి.

కారు చాలా స్పీడ్‌గా వెళ్తోంది. రంజిత్ ఆలోచనలు అతనివి.

వాళిద్దరి మధ్యా నిశ్శబ్దం విచ్చల విడిగా రాజ్యమేలుతోంది. రంజిత్‌కు రాజాని మాట్లాడించాలనివుంది. కానీ అతని గంభీరత రంజిత్ ధైర్యాన్ని తగ్గిస్తోంది.

రాజా వదనంమీద - ఎవరో తెలీని వ్యక్తులపై కసి, ఈ విషయం అవునా-



కాదా? అనే సందేహాలు, నర్తిస్తున్నాయి. ఎంతో టెన్షన్‌తో కారు నడుపుతున్నాడతను. రంజిత్ - ఆ స్థితిలో రాజా కారు నడపడం ఇష్టంలేదు. ఆ విషయం చెప్తే ఏమంటాడోననే భయం. మొత్తానికి ధైర్యంచేసి అన్నాడు రంజిత్.

"నేన్నడిపిస్తాబాస్ కారుని ..."

"షటప్!"

ఆ గజందూరంలో రాజా అరచిన అరుపుకి పక్కన బాంబు పడ్డంత ఉలిక్కిపడ్డాడు రంజిత్. ఎందుకంత గట్టిగా అరిచాడో, అనుకున్నాడతను 'ఈ పరిస్థితిలో కారు నడపడం ఏ మాత్రం మంచిదికాదు' అనికూడా అనుకున్నాడు.

కారు, నగరపు విశాలమైన రోడ్డు మీదనుంచి, అడవులలోకి వెళ్ళే ఇరుకైన రోడ్డుమీదకి సర్రున తిరిగింది.

శశికి కాంట్రాక్టులున్న ఆ చుట్టుప్రక్కల అడవులలో వాళ్ళకి అయిదు గెస్ట్ హౌసులున్నాయి, ప్రతిదీ అత్యాధునికంగా కట్టబడిందే. ప్రతిగెస్ట్‌హౌస్‌కి టెలిఫోన్ సౌకర్యంవుంది. ప్రతిచోటా సమర్థులైన, నమ్మకస్తులైన ఇద్దరు సెక్యూరిటీ గార్డులు తన కుటుంబాలతో ఉండటానికి సౌరాక్యాలు ఉన్నాయి.

తమ గెస్ట్‌హౌస్ లన్నింటిలోనూ రంజిత్, జస్వంత్‌లుండే గెస్ట్‌హౌస్ దగ్గర్లోనే జనసంచారం ఉండదు. అక్కడికి పదిహేను ఇరవై కిలోమీటర్ల దూరంలో ఒకే ఒక్క గూడెంతప్ప మరేదీలేదు. ఆ గూడెంపేరు 'బందీలబర్రి'

అదేగెస్ట్‌హౌస్‌లో గతరోజు శశి చనిపోయాడు.

"అసలు శశికి ఏవిధమైన అనారోగ్యమూలేదే. ఒకవేళ వంట్లో బాలేకపోతే తనకు ఫోన్‌లో చెప్పి ఉండేవాడుగా! మరి అంత హఠాత్తుగా ఎలా చనిపోయాడు?"

"శశి చనిపోయాడా? లేక చంపబడ్డాడా?" ఎన్నో ఆలోచనలు అతన్ని వేధిస్తున్నాయి.

శశి చంపబడ్డాడని అనుకోడానికి కారణం ఉంది. అతను ప్రతి గెస్ట్‌హౌస్‌లోనూ లెఖ్ఖలేనంతగా డబ్బు ఉంచుకుంటాడు. వారం రోజులక్రితం రాజాకు మాటల సందర్భంలో చెప్పినదాన్నిబట్టి దాదాపు అయిదారు లక్షలరూపాయలు 'బందలబర్రి' గెస్ట్‌హౌస్‌లో ఉండాలి.

"ఒకవేళ ఆ డబ్బుకి ఆశించి, సెక్యూరిటీగార్డులే ఈ పని చేయలేదుకదా?!"

ఆ అనుమానం రాగానే 'టక్' మని తలతిప్పి రంజిత్‌వంక చూశాడురాజా. రంజిత్‌కూడా ఏదో ఆలోచనలలో ఉన్నట్టున్నాడు. రాజా చూపుకి తత్తర పడ్డాడతను.

"ఏది ఏమైనా ముందు అన్నగారి దేహాన్ని చూస్తేగానీ ఏ నిర్ణయమూ తీసుకోకూడదు" అని నిర్ణయించుకున్నాడు రాజా. అతనిచూపు రోడ్డుమీదకి సాగింది.

గతుకుల దారిలో అతివేగంగా ఉరుకుతోంది అంబాసిడర్ కారు. స్పీడ్ మీటర్‌లో ముల్లు పచ్చపరిధిదాటి ఇంకా కుడివైపుకు వంగుతోంది.

రోడ్డంతా నిర్జనంగా ఉంది. పొడుగ్గా సుదూరంవరకూ వంపులు తిరిగిన ఆ దారి బలవంతుడి బలానికి లొంగిపోయి నమస్కరిస్తున్న స్త్రీలా, తలొంచుకుని రాజా ముందుకొస్తోంది – అంతలో పెద్ద మలుపు .... ఎడంవైపు .... అతి లాఘవంగా కట్ చేశాడు రాజా. ఆ మలుపు వెనుకే దారి ఇరుకైపోయింది. మరికొద్దిదూరం పోగానే రోడ్డుపక్కగా .... చిన్నగా, తెల్లగా కనిపిస్తోందో జంతువు. అది కుందేలుపిల్ల.

కుడివేపు పొదల్లోంచి ఎడమవేపుకి పరుగెడుతోంది. బలాన్నంతా పాదంలోకి తీసుకుని బ్రేకును నొక్కాడురాజా. ఎడం చేత్తో గేరు మార్చాడు.

అప్పటికీ ఆలస్యమైపోయింది.

కుందేలుపిల్ల మీదనుండి కారు చక్రాలు దేక్కుంటూ పోయి పదడుగులు దాటాక ఆగాయి. తెల్లటి రంగులో ఎరుపు కలిపినట్టుగా చిన్న ముద్దలా అంటుకుని ఉంది, రోడ్డుమీద.

కారులోంచి ఒక్క దూకుదూకి వెనక్కి పరిగెత్తుకుంటూ వచ్చాడు రాజా.

పొదలమాటు నుండి ఒక పెద్ద కుందేలు, పిల్లకుందేలు, తల్లి కళ్ళవెంట నీళ్ళు కార్చుతూ....భయం భయంగా .... జాలిగా చూస్తోంది –

చనిపోయిన పిల్ల స్థితినీ, పొదలమాటున మాటలురాని, నోరుపెగలని ఆ తల్లి మూగ రోదననీ చూసినరాజా – తన గుండెని ఎవ్వరో ఇనుప పాదాలక్రింద పడేసి తొక్కి తొక్కి హింసిస్తున్నట్టుగా కృంగిపోయాడు.

ఒక్క క్షణం అతని హృదయం బావురుమంది. కళ్ళనుండినీళ్ళు కారుతున్నాయి.

అప్పటి వరకూ గుండెరాయి చేసుకుని, అన్నగారి నిర్జీవ శరీరాన్ని చూడటానికి మొండిగా బయలుదేరి ధైర్యంగా ఉన్న రాజాకి, ఆ క్షణంలో మహా సాగరాన నిస్సహాయంగా మునిగిపోతున్నట్టనిపించింది. బాధని అపుకోలేక, తన పక్కనే బెదురు బెరుగ్గా నిలబడ్డ రంజిత్‌ని కౌగలించుకొని బావురు మన్నాడు రాజా.

ఆ ఏడుపుకి భయపడి స్పృహవచ్చిన దాన్లా పెద్దకుందేలు పొదల్లోకి పరుగు తీసింది.

రంజిత్‌కి రాజాని ఎలా ఓదార్చాలో తెలియడంలేదు.

"బాస్ ... ఊరుకోండిబాస్ .... బాస్ ..." నోటికొచ్చిన ప్రతిమాట ఎంతో వినయంగా, సానుభూతితో అన్నాడతను.

"బాస్ .... రండిబాస్ .... ముందు గెస్ట్‌హౌస్ చేరుకుందాము...." రాజాని నడుంచుట్టూ చేతులేసి, నడిపించుకుంటూ కారు వెనకాలసీట్లో కూర్చోబెట్టి, తను డ్రైవింగ్ సీట్లోకి మారాడు రంజిత్.

అలసటతో సీటు వెనక్కి జారగిలబడి, కళ్ళు మూసుకున్నాడు రాజా.

కారు కదిలింది —

మరికొంత సేపటికి మరో పదిపదిహేను కిలోమీటర్ల దూరంలో గెస్ట్‌హౌస్



ఉందనగా .... కారు ఆగింది.

రోడ్డువారగా వందేళ్ళు పైనేసుకుని విచ్చలవిడిగా విస్తరించిన వేలాది శాఖలతో ఉన్న ఊడలమర్రి నీడకి పోనిచ్చి కారులోంచి దిగాడు రంజిత్. రాజావంక చూశాడతను. అలసటగా నిద్రపోతున్నాడు రాజా. మరోసారి చుట్టూ కలయజూసి చెట్టు వెనక్కి అడుగులేశాడు.

ఆ చెట్టునీడల్లో .... ఆ సహజ ప్రకృతి సౌందర్యంమధ్య మనసు ఆహ్లాదకరంగా మారడానికి సెకన్ల సమయం చాలు.

చల్లగాలి అల ఒకటి లయగా వీచింది. ఆ గాలితాకిడికి మెల్లగా కళ్ళుతెరిచాడు రాజా.

కారు పార్కు చేసి ఉండటం, రంజిత్ కార్లో లేకపోవడంతో అతని భృకుటి ముడుతలు పడింది. ఆశ్చర్యం మొహాన్న నర్తించసాగింది. చుట్టూ చూశాడతను. కారుదిగి అంతటా చూపులు సారించాడు.

కొంచం ఎడంగాఉన్న ఒక పెద్దచెట్టుకొమ్మల గుబురుల్లో అలికిడి....

కనుబొమ్మలు రెండు నిటారుగా నిలబడ్డాయి రాజాకి —

సరిగ్గా తన ఎదురుగ్గా ...

చెట్టుకొమ్మల మధ్యగా ....

ఆకులని అలుఓడిపాల్జేస్తూ ...

తదేకంగా చూస్తోందో ఆకారం ....

ఆ ఆకారం ఒక స్త్రీది. ఆటవిక స్త్రీది.

పరువపు ప్రాయాన్ని ప్రకటిస్తున్న లేలేత కళ్ళు –

చెంగున దూకిందామె కిందకి.

కళ్ళుచెదర్చే అందమామెది. కళ్ళు విప్పార్చి పరిశీలనగా చూస్తోందామె రాజాని.

తత్తరపాటుగా ఒక్క అడుగు వెనక్కి వేసి, కారుకు గుద్దుకొని నిలబడ్డాడు రాజా. నోరుతెరచి అలానే చూస్తున్నాడతను.

వయసుతో పోటీపడుతున్న ఆమె అందాలు శరీరాన్ని కప్పుతున్న చిన్నివస్త్రాలను నెట్టుకుంటూ ముందుకొచ్చి దర్శనమిస్తున్నాయి. బొడ్డుకిందగా జానెడుమేర ఒక తోలువస్త్రం చుట్టుకుందామె. గుండెలచుట్టూకూడా ఒకవస్త్రం కట్టుకుంది.

రాజాని చూస్తున్న ఆమె చూపులు చెట్టువెనక్కిసాగి తొత్తరపడ్డాయి. ఆమె పెదాలమీది చిరునవ్వు నిల్చి మాయమైంది. వచ్చినంత వేగంగా మర్రిచెట్టు కొమ్మల్లోకి ఎగబాకిందామె.

రాజాకు మతిపోయింది.

ఆపిల్ల ఎవరు? తను శశి తమ్ముణ్ణని గుర్తుపట్టగలిగే ఆటవిక స్త్రీయేనా? తనను అంత పలకరింపుగా నవ్విందేమిటి? ఆ నవ్వు గౌరవానికి చిహ్నమా? లేక

వాంఛాప్రకటితమా ?

కారు కదిలింది -

అప్పుడుగానీ, అతను - రంజిత్ వచ్చి డ్రైవింగ్‌సీట్లో కూర్చున్నట్లు గ్రహించలేదతను.

"అంటే .... రంజిత్‌నిచూసి ఆమె వెనక్కిపోయింది ! లేకుంటే .... తనదగ్గరగా వచ్చేదా ? ఏమో ? !"

కారు ముందుకి ఉరికిపోతుంటే, రాజా వెనక్కే చూస్తున్నాడు.

ఆశ్చర్యం !

ఉన్నట్టుండి ఆమె మాయమయ్యింది. ఆచెట్ల గుబురుల్లోలేదు !

ఆ ఆలోచనల్ని అక్కడే తుడిచేసుకుని - గెస్ట్‌హౌస్‌ని చేరుకోవాలనే ఆతృతీ అప్రయత్నంగా కలగజేసుకున్నాడతను.

## 7

కారు గెస్ట్‌హౌస్ చేరుకుంది -

గేటు వరకూ ఎదురు పరుగెత్తుకొచ్చి వినయంగా నమస్కరించాడు రెండవ సెక్యూరిటీ గార్డు జస్వంత్.

పనివాడు రంగా వచ్చి కారుడోర్ తీశాడు. కారులోంచి ఒక్క ఉదుటన దిగి లోపలికి పరుగుతీశాడు రాజా. రంజిత్, జస్వంత్, రంగాలు అతని వెనుకే లోనికి పరుగు తీశారు.

ఎక్కడా శవం ఉన్నట్టులేదు ! గదిలో సుగంధాల వాసన !! హాలుమధ్యగా పెద్ద బాక్స్‌ఉంది. ఆ బాక్స్‌మూత తెరిచాడు జస్వంత్.

శవం ఉంటుందనుకున్న రాజా - ఆ చుట్టుపక్కలంతా చూసి, బాక్స్ దగ్గరకు వచ్చాడు.

ఆ బాక్స్ నిండా పెద్ద పెద్ద ఐస్ ముక్కలను ఉంచి, వాటి మధ్యగా ఉంచారు శశి శరీరపు ముక్కల్ని.

గజంపొడవు, అరగజం వెడల్పు మాత్రమే ఉన్న ఆ బాక్స్‌లోకి అన్న రూపం చూద్దామని తలగుచ్చిన రాజాకి జుగుప్సాకరమైన దృశ్యం కనబడింది.

ఎర్రటి రంగులోకి మారిపోయిన ఐస్ ముక్కల మధ్యగా ... చిన్న చిన్న మాంసం ముక్కలు ... యముకలు .... పుర్రె దానికి కొద్దిగా అతికించినట్టున్న జుట్టు, ఒక కన్ను ... !

ఆ పుర్రె యముకలు తప్ప, మానవ రూపంలేదు ఆ బాక్స్‌లో ....

నోట మాటలేదు రాజాకి.

మనసున ఆలోచనలూ లేవు

దుఃఖం కట్టలు తెంచుకుని పొంగుతుంటె కళ్ళు మాత్రం వర్షిస్తున్నాయి ...



రాజా ఏడుస్తున్నాడు

ఒక్కసారి గొంతుచించుకుని "అన్నయ్యా అన్నయ్యా" అంటూ అరుస్తూ ఏడుస్తున్నాడు బాక్స్ చుట్టూ తిరుగుతున్నాడు.

ఉన్మాదిలా అరుస్తున్నాడు -

(మరోసారి గొంతులోంచి పెద్ద పిచ్చికేక వెలువడిందతనికి. ఆ బాక్స్‌ని రెండుచేతులతోనూ బలవంతాన పైకిఎత్తి ఆ నీళ్ళని, ఆ మాంసపు ముక్కల్ని, ఆ యముకలని తనమీద గుమ్మరించేసుకున్నాడు -)

అక్కడ ఎవరికీ ఏమి చేయడానికి తోచడంలేదు.

బిక్కచచ్చి చూస్తున్న ఆడవాళ్ళు ఇద్దరూ తమ వాటాలలోకి పోయి కిటికీల చాటునుంచి చూస్తున్నారు భయంగా !

అందరి ముఖాలలోనూ విషాదం, కళ్ళల్లో సానుభూతి.

రంగా ఒకడుగు ముందుకేశాడు. రంజిత్ అతన్ని వారించాడు. జస్వంత్‌కి రంజిత్ అలా ఎందుకన్నాడో అర్థం కాలేదు. రంజిత్‌వంక అనుమానంగా చూస్తున్నాడతను.

మరోకేక పెట్టాడు రాజా ....

అందరూ కళ్ళు విప్పార్చి చూస్తున్నారతన్ని.

తన చేతుల మధ్యనున్న ఆ బాక్స్‌ని బలవంతాన నలిపేస్తూ ఆ నేలమీద ... చిందర వందరగా పడిఉన్న తన అన్నగారి శరీరపు ముక్కలమీద పొర్లుతున్నాడు రాజా.

పిచ్చిగా ... పిచ్చి పిచ్చిగా .... ఏడుస్తున్నాడతను.

గెస్ట్‌హౌస్‌అంతా గందరగోళం !

"తమ్ముని భవిష్యత్తుకోసం తన సర్వసుఖాలనూ త్యజించిన ఏ అన్నగారికైనా ఆ అభిమానం దక్కుతుందేమో !"

అది అభిమానము !- తన నీడని కోల్పోయినందుకు రాజాకనబరుస్తున్న బాధే !

హాలంతా అలానే పొర్లి పొర్లి మరికొంత సేపటికి - సొమ్మసిల్లి అలా .... అలా ... తల పక్కకి వేలాడేశాడతను - మగతగా మూలుగుతూ !

జస్వంత్, రంజిత్‌లు అతన్ని లేవనెత్తి పక్కనున్న పెద్ద టేబుల్‌మీద పరుండ బెట్టారు.

రంగా ఒక గుడ్డతో అతన్ని శుభ్రంచేస్తున్నాడు.

ఆడవాళ్ళు రెండు చీపుర్లు, గోనెగుడ్డలూ తీసుకొచ్చి హాలు శుభ్రం చేస్తున్నారు.

ఆ గెస్ట్ హౌస్‌లో ఉన్న వారందరికీ తమ సొంత అన్నగారు చనిపోయినంత బాధగాను ఉంది .... !

## 8

కరుణప్రియకు మనస్సంతా ఆందోళనగా ఉంది.

కాలు నిలవడంలేదు ... గందరగోళంగా ఉన్న ఇంట్లో - బంధువులు...

స్నేహితులు ...

రాత్రి - పది కావస్తోంది.

ఆ రోజు ఆ నూతన వధూవరులకు శోభనం రాత్రి.

"నాన్న, అమ్మ ... అందరూ .... అందరూ ఎవరి హడావిడిలో వాళ్ళున్నారు. తన నసలు పట్టించుకోవడంలేదు. పొద్దుట నుండీ రాజా తన కంటికే కనబడలేదు. ఎక్కడికెళ్ళాడు ? ఎందుకెళ్ళాడు ? కనీసం తనకో మాట చెప్పి వెళ్ళొచ్చుగా ?"

పరి పరి విధాల ఆలోచిస్తోందామె -

జయవాసుగారికి అక్కడ గెస్ట్‌హౌస్‌లో పరిస్థితి ఎలాఉందోననే బాధ ఒక వైపు కూతురుకి ఎలా చెప్పాలో అనే బాధ మరోవైపు చేసి అయోమయంగా చేస్తున్నాయి.

మరో అరగంటకి ...

రాజా వస్తాడులెమ్మని కరుణప్రియని ఒక గదిలోకి పంపేశారు వాళ్ళు. ఆమె ఆ గదిలోకి అడుగు పెట్టిన వెంటనే తలుపులు 'భళ్ళు'న మూసుకున్నాయి. ఆమెతల్లి దేవకి చేసినపనది.

అక్కడ వున్నవారందరినీ దూరంగా తీసుకెళ్ళి అసలు విషయం చెప్పిందామె. వాళ్ళందరూ వాళ్ళ కుటుంబానికి అతి ముఖ్యులు. వాళ్ళు కరుణప్రియకి ఆ విషయిం తెలియనివ్వరని ఆమెకి తెలుసు.

కరుణప్రియ బెడ్‌పక్కనున్న స్టూల్‌మీద కూర్చుని మంచానికి ఆనుకుంది. ఆమె మనస్సంతా ఆలోచనలు.

ఒకవైపు — ఆ ఆలోచనలలో కొన్ని కోరికలు ముళ్ళై మనసుని గిల్లుతుంటే ఒళ్ళంతా పులకరింతలు -

మరోవైపు - రాజామీద కోపం! అంతగా ఈ శోభనం అతనికి ఇష్టం లేకపోతే ముందు తనకి చెప్పొచ్చుగా !

కాలం దొర్లుతోంది భూతకాల పల్లాలలోకి -

కళ్ళు అర మోడ్పులై కలలకి తావిచ్చాయి.

శ్వాసలు బరువై ఆ కలలకి తియ్యదనాన్ని తెచ్చాయి -

ఓ రాత్రివేళ ....!

టక్ .... టక్ .... టక్ ....

తలుపులమీద చిన్న చప్పుడు.

మెల్లగా కళ్ళు తెరిచిందామె. ఒళ్ళు విరుచుకుంటూవెళ్ళి తలుపులు తీసింది. ఎదురుగా రాజా ! తెల్లని బట్టలలో ఉన్నాడతను.

అందంగా నవ్వుతూ, చిలిపిగా చూస్తున్నాయి అతనికళ్ళు. ఆశ్చర్యంగా చూస్తోందామె -



"ఏం ? నన్ను లోపలికి రానీయవా ?

ఉలికిపాటుగా పక్కకి తొలిగింది -

లోపలికొస్తూనే తలుపులు గడియ పెట్టాడతను.

"సారీ కరుణా ! ఆలస్యానికి క్షమించవూ ?".

అంతవరకూ, అతను రాకపోయినందుకు ఆమె ముఖం ఎర్రగా ఉంది. ఇప్పుడతను వచ్చేసరికి సిగ్గులన్నీ ఆ ఎరుపులోకేపోయి చెక్కిళ్ళు ఎరుపెక్కాయి.

రెండు చేతులనూ ఆమె నడుంచుట్టూ బిగించి, ముద్దులతో ముంచాడామెని. ఒకక్షణం - ఆమెకి కోపమింకా తగ్గలేదు. అందుకే వయసు తనచేతుల్ని అతని వీపు చుట్టూ వేసినా, సిగ్గు ఆ చేతులకి సత్తువ నివ్వడంలేదు.

రాజా ఆమెనలాగే ఒడిసి పట్టుకొని, గాలిలోకి ఎత్తి బెడ్‌దగ్గరకి అడుగులేశాడు. సిగ్గుతో ఆ చివరికి దొర్లిందామె. పాన్పున పరచిన మల్లెలు గలగలమని నవ్వుతున్నాయి. ఏదో అనబోయిన కరుణప్రియ పెదాల్లో, కిందపెదవి రాజా పెదాలమధ్య ఇరుక్కుపోయింది. మధురమైన అనుభవం ... అప్పటివరకూ వద్దనుకుంటూ ఎదురు చూసిన అవకాశం ... నిద్రపోబోయిన కోరికలను సుతిమెత్తగా మీటినట్టయిందామెకి. ఫలితంగా భౌతిక దేహ వేదికపై ఆనంద నర్తనం ఆరంభమయింది. మరికొన్ని క్షణాలకి 'అతనితో ఆమెలో అతను'

మరికొన్ని క్షణాలని తృప్తిగా నవ్వి ఆమె అరమూసిన కళ్ళు- అతన్ని తనకు తెలియకుండా చుట్టేసిన తనచేయి పక్కకు ఒరిగిపోయింది.

'ధన్' మని శబ్దించిందాగది -

ఉలిక్కిపడి కళ్ళు తెరిచిందామె -

నిద్రలో తనచేయి తగిలి కిందపడి ముక్కలైన గాజుగ్లాసులోని 'పాలు' పల్లానికి పరుగులు తీస్తున్నాయి.

చుట్టూ చూసిందామె.

ఎవ్వరూ లేరు ...

తన కలలకి తనకే సిగ్గయింది.

అంతలోనే —

కోపం ... ఆశ్చర్యం ... ఆలోచన ...

ఆమె మెదడు చురుగ్గా పనిచేసిందో క్షణం ... ఎన్నో ప్రశ్నలడుగుతోంది.

"ఏడి ? రాజాఏడి ? ఇంకా రాకపోవడమేమిటి ? ఇవ్వేళ తమకు మొదటి రాత్రనికూడా మర్చిపోయాడా ?

విసురుగా తల విదిల్చి లేచింది - గడియారం చూసింది.

గుండె ఆగినట్టయిందామెకి - ఏదో కీడు శంకించింది కరుణప్రియకి. ఆమె భయాన్ని పెంచుతూ గడియారం అయిదుగంటలు కొట్టింది. ఠంగ్ ఠంగ్ ఠంగ్ ఠంగ్ ఠంగ్.

మల్లెల పానుపుమీద .... మనసులు విరిసే వేళల్లో భర్తకు తీగలా అల్లుకు పోవాల్సిన ఆ రాత్రి ...

తను ఎన్నోరోజులుగా ... ఎంతో ఆశతో ... కన్నెతనపు కోరికతో కవ్వించే పులకరింతలతో ఎదురుచూసిన ఆరాత్రి ....

తామిద్దరూ ఏ హద్దులూలేక ఒకరిలో ఒకర్ని దాచుకుని వసంతాలాడుకుంటూ స్వర్గద్వారాలుదాటి ప్రేమైక వాహినిలో .... కాముని అలలపైన సాగుతూ పోవాల్సిన ఆరాత్రి ....

వారి తొలిరాత్రికి ముహూర్తమైన ఆ రాత్రి -

కన్నకలలన్నీ కల్లలుకాగా, విసురుగా, బద్ధకంగా, ఒళ్ళు విరుచుకుంటూ తూర్పుకి చేరిందని హెచ్చరిస్తూ కూసిందోకోడి .... ఎక్కడో!

కోపంగా వెళ్ళి తలుపులు తెరిచింది కరుణప్రియ.

అంత ప్రొద్దుటే పిల్లాపాపలతోసహా అందరూ నిద్ర మేల్కొని 'ఎలర్ట్'గా కూర్చున్నది ఒక ఆశ్చర్యకరమైన విషయమైతే - ప్రతి ఒక్కరూ దీనంగా పెట్టిన తమ మొహాన్ని ఆమెనిచూసి తిప్పుకోవడం మరోవిషయమైంది.

"ఏంజరిగింది ?" హూంకరించిందామె - ప్రతిధ్వనించిందా అరుపు —

జయదాసు పరుగున వచ్చి, కూతుర్ని తిరిగి రూంలోకి తీసుకుపోయారు. అప్పటివరకూ దుఃఖాన్ని ఆపుకున్న ఆమె తల్లి దేవకి గట్టిగా బావురుమంది. ఆ ఏడుపుకూడా కూతురికి వినపడకుండా కొంగును నోట కుక్కుకుని లోపలికి వెళ్ళి పోయింది.

విషయం తెలుసుకున్న కరుణప్రియ తండ్రిని కౌగిలించుకొని ఏడ్చేసింది. తను వెంటనే గెస్ట్‌హౌస్‌కి వెళ్తానంది. ఆ విషయం ఆమెకు తెలియనివ్వద్దని - ఆ విషయాన్ని మర్చిపొమ్మనీ ఎంత బతిమాలినా విన్పించుకోలేదామె.

ఆమె ఆయింట కాలుమోపిన మరుక్షణమే ఇంతటి ఘోరం జరిగిపోవడంతో తమ కూతురి 'పాదం మంచిది కాద'నే అపవాదు వస్తుందేమోనని ఆ పెద్దహృదయాలు కృంగిపోతున్నాయి.

కరుణప్రియకి ఆలోచించడానికి మెదడు పనిచేయడంలేదు. రాజా పరిస్థితి తలుచుకుని కృంగిపోతోందామె. కానీ ఏమీ చేయలేనిస్థితి. అడవులకి వెళ్తానని తల్లి దండ్రుల్ని బ్రతిమాలింది. వాళ్ళు వీల్లేదన్నారు.

మరోగంటదాకా గోడకి జారపడి కూర్చుని అనాలోచితంగా రోదిస్తూనేఉందామె. మరి కాసేపటికి ఆమెలో ఓ తెగింపు. ఓ నిర్ణయం!

తన ప్రియుడు, భర్త, దైవం అయిన రాజా కష్టాలలోఉంటే తను నిశ్చేష్టంలా చూస్తుండాలా ?

"నో ! వీల్లేదు !"



తాను తీసుకున్న నిర్ణయాన్ని అమలు పర్చేందుకు వడివడిగా లేచి కాలకృత్యాలు తీర్చుకుంది.

పునఃప్రయత్నంగా మళ్ళీ తండ్రినడిగింది. ససేమిరా వీల్లేదన్నారాయన.

పెళ్ళికాకముందు రాజాదగ్గర తెలుసుకున్న కొన్ని అడవితాలూకు వివరాలు, కారు డ్రైవింగ్ ఆ సమయంలో ఆమెకు ధైర్యాన్ని కలిగించాయి.

హాల్లోకి వచ్చిందామె - గట్టిగా అరిచింది.

"నన్నెవరైనాగానీ ఆపడానికి అనర్హులు. నేను ఇప్పుడు రాజా భార్యని. ఒక వేళ నన్ను కాదని ఆపడానికి ప్రయత్నిస్తే, లేదా నన్ను వెంబడించడానికి ప్రయత్నిస్తే నా శవాన్ని కళ్ళజూస్తారు... టేక్ఇట్ సీరియస్‌లీ !" వడివడిగా అడుగులేసుకుంటూ వచ్చి షెడ్‌లో ఉన్న నలుపు అంబాసిడర్ మార్క్‌ఫోర్‌లో డ్రైవింగ్‌సీట్లో కూర్చుంది కరుణప్రియ.

అందరూ నిశ్చేష్టులై చూస్తూ ఉండిపోయారు.

ఆమెను కాదని ఏపని చేయడానికీ వాళ్ళకి ధైర్యం చాలలేదు.

## 9

కొంతదూరం వెళ్ళేసరికి మళ్ళీ మరో ఆలోచనలో పడింది కరుణప్రియ.

"పెద్దలు వద్దన్నాక వెళ్ళడం ఒక తప్పయితే - పరిచయంలేని ఆ అడవుల్లోకి, ఒంటరిగా వెళ్ళడం మరోతప్పు" అనుకుందామె.

అనుకున్నదే తడవుగా వెనక్కి - నగరంవేపు వేగంగా మరల్చింది కారు.

తిరిగి ఇంటికి వెళ్ళడం ఆమెకి ఇష్టంలేదు. వెళ్ళినా ఎవరూ తనవెంట రారని ఆమెకి తెలుసు. కారణం - రాజా ఆజ్ఞాపించాడు కాబట్టి.

అలా అనుకున్న అరసెకనుకి తళుక్కున ఓరూపం మెరిసింది ఆమె మనస్సులో.

ఆరూపం ఒక యువతిది —

ఆ యువతి - ఫైటర్ బేబీ !

కారును తిన్నగా పోనిచ్చి - నగరంలో పేరెన్నికగన్న 'లాలిగూడా' బస్తీలో ఒక చిన్న గల్లీదగ్గర ఆపుజేసింది.

తలొంచుకుని పోతోందోయువతి —

"ఎక్స్‌క్యూజ్‌మీ !"

ఏమిటన్నట్టు చూసిందామె.

"ఇక్కడ ఒక అడగూండా ఉంటుందికదా ! ఆమె ఇల్లు ఎక్కడుంది ?" —

"ముందుకెళ్ళి కుడిచేతివేపు రెండవ వీధిలో అడగండి - చెప్తారు"

థాంక్స్ చెప్పి కారును ముందుకు పోనిచ్చింది కరుణప్రియ.

చాలా ఇరుగ్గా ఉందాసందు. కారు పోవడానికి ఇబ్బంది అవుతోంది. అందు వల్లనే రోడ్డువారగా కారు పార్క్ చేసి ఆ వీదిలోకి నడిచిందామె - కొద్దిదూరం

పోయాక ఒక చిన్న బడ్డీదుకాణం దగ్గర ఆగింది. ఒక ముసల్దిఅవ్వ పాలు, పెరుగు అమ్ముకుంటోంది—

"అవ్వా! ఇక్కడ ఒక ఆడగూండా... ఉందా..."

"ఏవన్నావ్? ఆఁయ్! ఏమన్నవ్? మల్లిఅను... ఇగో పిల్లా మంచిగుండద్ గూండా గీండాల్ ఈడ ఎత్తక్ మల్ల... మా బేబమ్మ అంటే మాకు 'బిడ్డ' గురుతా?" మీదపడ్డంత పన్జేసిందాఅవ్వ.

నలుగురూ పోగయారు - కరుణప్రియకు ఏంచేయడానికీ తోచలేదు. చప్పున ఆ ముసలిదాని రెండుచేతులూ పట్టుకొని —

"అవ్వా! కోప్పడకు, నేను ఆపదలో ఉన్నాను. కాపాడుతుందేమోనని వచ్చాను. దయచేసి ఆమె ఎక్కడుంటుందో చెప్పవూ?" బతిమాలింది.

"గట్లనాబిడ్డ! మరి గట్ల సెప్పకనేపోతివి. ఉల్టా, గూండా అంటావేంది? 'ఫైటర్ బేబీ' అనాల గురుతా? పో.... పో.... గీ పక్కనే బేబమ్మ ఇల్లు.... పోబిడ్డ...."

"థాంక్స్ అవ్వా..." ఒక్క గెంతులో పోయి పక్కనున్న ఇంటి కాంపౌండ్‌లోకి వెళ్ళిందామె.

'కిర్రుర్ కర్రు' మంటూ శబ్దించిందా గేటు -

పురాతన భవనమది - పదడుగులు నడిచాక గదులు కనిపించాయి. మధ్యగా ఓ పెద్ద హాలులోంచి నాలుగుమూలలా నాలుగు తలుపులు ఉన్నాయి.

కుడివైపు నున్న గది తలుపులు తప్ప మిగిలినవన్ని మూసేసి ఉన్నాయి. ఆ తలుపుల సందులోనుండి లోపల ఎవరో ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

ప్రాణం లేచివచ్చినట్లయింది కరుణప్రియకు -

టకటకమని చెప్పులు శబ్దంచేసుకుంటూ నడిచిందటు -

నగరంలో కిరాయి గూండాగా పేరుపొందిన యువతి ఫైటర్‌బేబీ. మనిషి చాలా క్రూరాత్మురాలని పేరు. ఏకేసుకైనా ప్రతిఫలం సరిగా అందనప్పుడు ఒప్పందాలు కుదుర్చుకున్న ఆ పార్టీలని అదేబస్తీకి తీసుకొచ్చి, ఆ హాల్లోనే చిత్రహింసలు చేస్తుందని అంటారు. ఆ నగరంలో పేరు పొందిన మొగ గూండాలనుండి, చిన్న చిన్న వీధి గూండాల దాకా ఆమె పేరు చెప్తేనే హడలిపోతారు. పోలీసు డిపార్టుమెంట్లో ఆమెసంచలనం సృష్టించింది. ఎన్నోసార్లు ఆమెపేరు పేపర్లకిఎక్కింది. అయినప్పటికీ ఆమె మీద ఎటువంటి కేసూ బుక్ కాకపోవడం గమనించాల్సిన విషయం.

తనకు అన్యాయం జరిగినప్పుడు చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుంటుంది. అన్యాయాన్ని ఎదుర్కొనేటప్పుడు ప్రాణాల్ని లెక్కచేయదామె. ఆడాళ్ళకి అన్యాయం జరిగిందని తెలిస్తే ఒంటరిగా వెళ్ళి సహాయం చేస్తుంది. ఆ బస్తీకి మాత్రం ఆమె దేవత? నాయకురాలు! అక్కడి ప్రజలంతా నీరాజనాలు పడతారామెకి.



ఈ మధ్యనే రాజకీయ శక్తులవల్ల ఆమెమీద కొన్ని తప్పుడు కేసులు బనాయించబడ్డాయి. రెయిడింగ్‌లు ఎన్ని జరిపినా ఆమె ఎవరికీ దొరకలేదు. ఆమె ఉనికిని కనుక్కోవడం పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి బహుకష్టతరమైంది.

ఆ గది తలుపు మీద చేయివేసి మెల్లగా నెట్టింది కరుణప్రియ.

కరుణప్రియ చేయి తలుపుమీద పడగానే ఫైటర్‌బేబీ చేతులోకి తల్వార్ గొని చీల్చుకుంటూ వచ్చింది.

తల పెట్టి గదిలోకి చూసింది కరుణప్రియ.

నాలుగు గజాల పొడవు; 3 గజాల వెడల్పు ఉన్న ఆ చిన్నగదిలో ఓ మంచం, గోడకి ఆటునుంచి ఇటు కట్టిన తాడుమీద వ్రేలాడుతూ అయిదారు బట్టలూ ఉన్నాయి. మంచానికి అడ్డంగా ఎవరో పడుకుని ఉన్నారు. ఆ వ్యక్తి చేతిలో పేపర్ ముఖానికి అడ్డంగా ఉంది. పేపరు చదువుతున్నట్టుందా వ్యక్తి.

పేపర్ చాటుగా తల్వార్‌నీ పట్టుకుని ఉంది బేబీ!

సెకను గడిచింది -

"ఫైటర్ బేబీ అంటే నువ్వేనా?" మెల్లిగా అడిగిన ఆ కంఠంలో అధికారం ధ్వనించింది బేబీకి.

"ఎవర్నువ్?" పేపర్ పక్కనుండి దూసుకొచ్చిన తల్వార్ మొన కరుణప్రియ గుండెల దగ్గరుంచి -

తడబాటుగా ఓ అడుగు వెనక్కి వేసిందామె.

లేచి కూర్చుంది బేబీ

"నా పేరు కరుణప్రియ బిజిలీ హిల్స్" లో ఉంటాను. ఫారెస్ట్ కంట్రాక్టర్ శశిగారి తమ్ముడు రాజా భార్యని నిన్న కాకమొన్నే నా పెళ్ళయింది - నా పెళ్ళయిన రోజే మా బావగారు శశిగారు అడవిలో చనిపోయారు. మావారు ఒంటరిగా అడవులకి వెళ్ళారు. నాకూ వెళ్ళామని ఆదుర్దాగా ఉంది. నిన్ను సహాయంగా తీసుకెళ్ళామని వచ్చాను...!" పాఠం అప్పజెప్పినట్టుగా చేతులు రెండూ కట్టుకొని చెప్పేసింది కరుణప్రియ.

బేబీ ఆశ్చర్యంతో దిగ్గున లేచినుంచుంది. ఆమెకు కరుణప్రియ మీద అనుమానంగా ఉంది. అసలు ఎవరీమె? రాజాగారికి మొన్న పెళ్ళయిన విషయం నిజమే! మరి ఈమె రాజా భార్యేనా? శశి చనిపోయిన మాట నిజమేనా?

ఆలోచనలతో అర నిముషం ఆలశ్యమైంది.

"నీకు ఇష్టం లేదనుకుంటా.... సర్లే... నే వంటరిగానే వెళ్తాను..." కదిలింది కరుణప్రియ.

"ఆగు!... ఆగండి!" తను విన్నది నిజమో కాదో తెలియడంలేదు బేబీకి.

"ఒక్క క్షణం.... డ్రస్ ఛేంజ్ చేసుకుని వచ్చేస్తా..."

మంచం క్రిందనున్న ఒక సూట్‌కేస్ బైటకి లాగిందామె. నీలిరంగు జీన్స్ ప్యాంట్, ఆదేరంగు చొక్కా బైటకి తీసింది.

ఆమె రావడానికి సిద్ధపడటంతో కరుణప్రియ మనసు కుదుట పడింది.

ఫైటర్‌బేబీ తన వంటిమీదున్న చీరని స్పరున తీసేసింది. బ్రాసాంటీస్‌తప్ప ఏమీ లేదామె ఒంటిమీద. పచ్చని ఛాయలో మిసమిసలాడుతోందామె శరీరం. ఒళ్ళు బలిష్టంగా ఉంది.

"దాదాపు 30కి పైనే ఉంటుందేమో వయసు. కానీ అంత వయసున్నట్టు పైకి కనబడదామె" పరీక్షగా చూస్తోంది కరుణప్రియ.

"చూపును ఆకట్టుకునే అందం - మంచి శరీరఛాయ - అంతకంటే మంచి శరీరసౌష్టవం..."

ముందుకువంగి ప్యాంట్ వేసుకుంటుంటే ఆమె అందాలు ఎగిసి ముందు కొచ్చాయి. 'ఇంత అందమైనపిల్ల చక్కగా పెళ్ళిచేసుకుని సంసారం చెసుకోక, ఈ కిరాయిగుండాతనం ఎందుకు చేస్తోందో ?" అనుకుంది కరుణప్రియ.

"ఈమె ఈ వృత్తిలో లేకపోతే ఈరోజు నాకు సహాయం చేయకపోనుగా" అనే ఆలోచనకూడా ఆ వెంటనే వచ్చిందామెకి.

ఎంత చదువుకున్నప్పటికీ, ఎంతటి లోకజ్ఞానం ఉన్నప్పటికి అందరి స్త్రీల మనస్తత్వాలూ కొన్ని కొన్ని సందర్భాల్లో ఒకేలా ఉంటాయి. ఆస్థితిలో ఎక్కువ స్వార్థమే గోచరిస్తుంటుంది.

"బయలుదేరదామా ?" బేబీ ప్రశ్నకు కరుణప్రియ ఆలోచనల్లోంచి బైట పడింది.

"పద" దారితీసిందామె.

ఇద్దరూ బైటకి నడిచారు.

ఆ ఇంటి పక్కనున్న బడ్డీలో అవ్వకి ఫైటర్‌బేబీ ఏదో చెవిలో రహస్యంగా చెప్పింది.

'సరే' నన్నట్టు తలూపింది అవ్వ - ఆ తరువాత ఓచూపు చూసిందామె కరుణప్రియను.

మరికొంతసేపటికి ఫైటర్ బేబీ నడుపుతున్న ఆ బ్లాక్ అంబాసిడర్ మార్కు పోర్ నగరపు పొలిమేరలు దాటి ముందుకు ఉరుకుతోంది.

## 10

బెడ్‌రూమ్ కిటికీలోంచి లేత సూర్యకిరణాలు రాజా మొహంమీద పడుతున్నాయి. అంతకంతకూ వాటి తీవ్రత ఎక్కువవుతోంది. ఉదయం 8 గం॥ లు అవుతుండగా బడలికగా కళ్ళు తెరిచాడు రాజా !

జస్వంత్, రంజిత్‌లు ఇద్దరూ బెడ్‌కి ఇరువైపులా నిలబడి ఉన్నారు. "బాబో! బాగా పొద్దెక్కిపోయింది -" నిద్ర లేవమన్నట్టుగా అన్నాడు రంగా.



మెల్లగా లేచి కాలకృత్యాలు తీర్చుకునేందుకు సిద్ధపడ్డాడు రాజా -

మరికొంతసేపటికి హాలులోకి వచ్చి కూర్చున్నాడు రాజా.

వినయంగా వచ్చి చెప్పాడు రంగా -

"రాజాబాబూ! ఆ పెట్టెని సీల్ చేసేశాము. ఇక తరువాయి కార్యక్రమం...."

మధ్యాహ్నం వేళకు శశి దేహానికి అంత్యక్రియలు జరిగినయి.

తన అన్నగారి మరణంకంటే ఎట్లా చనిపోయాడనేప్రశ్న రాజాని కృంగదీస్తోంది. ఏదీ ఏమైనా అసలు విషయం తెలుసుకోవాలనే పట్టుదల ఎక్కువగా ఉందతనికి. మరికొంతసేపటికి జస్వంత్, రంజిత్‌లను దగ్గరగా పిలిచాడతను -

"ఈ దారుణం ఎలా జరిగిందంటారు ?" అతి గంభీరంగా ఉందతనిగొంతు.

"అదే మాకూ అర్థం కావట్లేదుబాస్ ...." వెంటనే సమాధానం చెప్పాడు జస్వంత్. రంజిత్ మొహంలో చిరాకు కోపం !

"ఎక్కడ జరిగిందీ ?" వాళ్ళు సమాధానం చెప్తున్న తీరునుబట్టి ఎంత వద్దనుకున్నా, రాజాకంఠంలో వారిమీది అనుమానం స్పష్టంగా కనిపిస్తోంది.

"గెస్ట్‌హౌస్ గేటుదగ్గరేబాస్ ...." అన్నాడు రంజిత్. జస్వంత్ మొహం వివర్ణమౌతోంది. అది రాజా గ్రహించాడు.

రాజాలో క్యూరియాసిటీ ఎక్కువౌతోంది. కానీ దాన్ని కనపడనీయకుండా, సిగరెట్ వెలిగించుకుని మెల్లగా అడిగాడతను.

"డెడ్‌బాడీని ముందుగా ఎవరు చూశారు ?"

ఒకరి మొహాలొకరు చూసుకున్నారు.

రాజాకి చిరాకు ఎక్కువైంది - "ఇద్దరూ చూశారా ?"

"లేదుబాస్ జస్వంత్ చూశాడు ...." తేల్చిపారేశాడు రంజిత్.

జస్వంత్ మొహం చెమటలు పట్టేసింది. ఆ ప్రశ్న వస్తుందనికానీ, అతనంత ఖచ్చితంగా చెప్పేస్తాడనికానీ అనుకోలేదతను. అతనిమొహం కోపంతో ఎర్రగా అయింది.

అరనిమిషం ఆలస్యమైనా అతని సమాధానంకూడా వినాలని కుతూహలంగా ఉన్నా - ఆ ప్రశ్నపట్ల పూర్తి నిర్లక్ష్యతను కనబరుస్తూ కుర్చీలోంచి లేచి కిటికీవైపు నడిచాడు. రెండుచేతులూ వెనగ్గా కట్టుకుని, కిటికీలోంచి తదేకంగా చూడసాగాడు.

జస్వంత్ మనసు కుదుటపడింది. ఇకపై ఏప్రశ్నా వేయడని అతని ఉద్దేశం. కానీ రంజిత్‌మీద అతనికి కోపం పోలేదు.

రాజాకి వాళ్ళ అనుమానపు చూపులు, మౌనం ... అంతా అదంతా ఓ మిస్టరీ లాగుంది. వారిమీది అనుమానం అంతకంతకూ ఎక్కువవుతోంది. వాళ్ళ ప్రవర్తన చూస్తే వాళ్ళేదో ముఖ్యమైన విషయం దాస్తున్నారనిపిస్తోంది -

ఏమిటావిషయం ?

ఆ రహస్యం ఏమిటి ?

ఒకవేళ అన్నగార్ని హతమార్చేరా ?

ఈ ప్రశ్నలు తలెత్తగానే వెనగ్గా కట్టుకున్న అతని రెండుచేతులూ అప్పుడే ప్రాణమొచ్చినట్లుగా .... నరాలు బిగుసుకుంటూ ముందున్న కిటికీ ఊచలకు గట్టిగా అతుక్కున్నాయి.

అక్కడ జరిగిన ఏ విషయమూ తనకు తెలియదు. ఏదైనా పూర్తిగా తెలియాలంటే వాళ్ళిద్దరిలో ఎవరో ఒకరు తనకు చెప్పాలి. తాను వాళ్ళనే అనుమానిస్తున్నట్టు వాళ్ళు గ్రహిస్తే ఏ ఒక్కవిషయమూ సరిగా చెప్పరు. అంతేకాకుండా వాళ్ళు ఉద్యోగాలు మానేసే ప్రమాదంకూడా వుంది.

రాజా ఆలోచిస్తూనే ఉన్నాడు.

అటు బిజినెస్ గురించీ, ఇటు అన్నగారి మరణం గురించీ ఒకేసారి సాగుతున్నాయతని ఆలోచనలు.

మెల్లగా వెనక్కి తిరిగాడతను.

అప్పటివరకూ తనవంక చూస్తున్న వారిద్దరూ - తాను చూసేసరికి మొహాలు దించేసుకున్నారు-ఎంతో వినయం ప్రదర్శిస్తున్నారు-వాళ్ళని చూడగానే మళ్ళా అతని మీద కోపపు మరకలు - జస్వంత్ దగ్గరికి వచ్చాడతను.

"ముందుగా చూసినప్పుడు అన్నయ్య ఆకారం ఎలావుంది ?"

"వెంటనే నువ్వేం చేశావ్ ?"

"అసలు నువ్వక్కడకి ఎందుకెళ్ళావ్ ?"

"ఎన్ని గంటలకు చూశావ్ ?"

"వెంటనే ఫోనులో ఎందుకు చెప్పలేదు ?"

ఎన్నో...ఎన్నెన్నో ప్రశ్నలు వేయాలనుంది రాజాకి. కానీ ... కానీ ... ఈ ముక్కుసూటిగా ప్రశ్నిస్తే సమాధానాలు సరిగా వస్తాయనుకోవడం లేదతను.

తాను ఒక పథకం ప్రకారం ప్రవర్తించకపోతే అసలు జరిగిన విషయమే తెలియకుండా పోవచ్చు.

రాజాబాబూ ! రాజాబాబూ ! పెదబాబు పచ్చి పడున్న దగ్గర్లో ఒక పందిపిల్ల పడుందిబాబు, దాన్ని ఏదో పాము కాటేసింది బాబూ ...." జరిగిన విషయం గుర్తు చేసుకుంటూ చెప్పాడు రంగా.

"పెదబాస్‌ని కూడా పాము కాటేసి ఉండచ్చు బాస్ ..." తన అనుమానాన్ని వ్యక్తం చేశాడు రంజిత్.

జస్వంత్‌మాత్రం మౌనంగా ఉండిపోయాడు. రంగా మాటలమీద గురి కుదిరినా, రాజాకి మనస్సులో సెక్యూరిటీ గార్డులమీద నమ్మకం కుదరడంలేదు.

"జస్వంత్ !" కిటికీలోంచి బైటకిచూస్తూ సౌమ్యంగా పిలిచాడు రాజా,

"బాస్ ... !" వణికిందతనిగొంతు.



"ఎన్నిగంటలకు పెదబాస్ శవాన్ని చూశావు ?"

"తెల్లవజామున బాస్ ...." కూడబలుక్కున్నట్టు ఒక్కొక్క అక్షరం చెప్పాడు జస్వంత్.

"ఆ సమయంలో నువ్వు బైటకెందుకెళ్ళావ్ ?"

"యు ... యూ ... యూరినల్స్ ...."

ఎటాచ్‌డు బాత్స్ ఉన్నాయిగా మీకు"

"అ .... అదీ ... అ .... అ ...."

"జస్వంత్ !" గర్జించినట్టుంది రాజా గొంతు. ఒక్కుదుటున జస్వంత్ దగ్గరకి వచ్చాడతను.

అంత వేగంగా వచ్చి .... అతి సామాన్యంగా ... సౌమ్యంగా ఎంతో ఆదరంగా .... భుజంమీద తడుతూ ...

"అయామ్ సారీ జస్వంత్ ! నిన్ను అనుమానించాల్సి వచ్చినందుకు సారీ !"

అలా మారితే ప్రయోజనం లేదనే విషయం అర సెకనులో తట్టిందతనికి మళ్ళీ.

రాజా అంత సాదరంగా అలా అనేసరికి జస్వంత్‌కి దుఃఖం పొంగుకొచ్చింది-

"బాస్ ... బాస్ ... ఎంత మాటన్నారుబాస్ : మీ ఉప్పుతిని బతికేవాళ్ళం. మాకు మీరు క్షమాపణలు చెప్పడమేమిటిబాస్? .... పెదబాస్ అంటే నాకెంత గౌరవం భయం, భక్తి ఉన్నాయో మీకు తెలియనిదాబాస్ ...." ఏడుస్తున్నాడతను. "జరిగిన ఘోరాన్నిబట్టి ఎవరినైనా అనుమానించాల్సి వస్తోంది. రంజీ....రంజీ ...." అంటూ సిగరెట్ వెలిగించి లోపలికి నడిచాడు రాజా.

రెండేరెండు నిమిషాల్లో మళ్ళీ బైటకి వచ్చాడతను. అతని కోపం మటుమాయమయింది.

—"ఆఁ ! సరే .... మీరిద్దరూ గూడెంలో ఈ విషయం చెప్పారా ?"

"లేదుబాస్ ...." రంజిత్ అన్నాడు.

"పోయి చెప్పేసిరండి ...."

మరో రెండునిమిషాల్లో ఎవరి ఆయుధాలు వాళ్ళు ధరించి, జీపుమీద గూడెంవైపు ప్రయాణమయ్యారు వాళ్ళు.

## 11

బ్లాక్ అంబాసిడర్ మార్క్‌ఫోర్ అడవి దారుల్లో దుమ్ము రేపుకుంటూ పరుగెడుతోంది - కరుణప్రియ, బేబీలతో !

ఫైటర్‌బేబీకి ఆదారి చాలా సుపరిచయమయినట్టుంది. చాలా ఈజీగా, స్పీడులో పోనిస్తోందామె కారుని.

"బేబీ ! నువ్వెప్పుడైనా ఈ గెస్ట్‌హౌస్‌కి వెళ్ళావా ?"

"ఓ ! చాలాసార్లు ..." దారిమీదనుండి దృష్టి మరల్చకుండా కాజువల్‌గా

చెప్పింది బేబీ.

"ఒక్కదానివేనా ?" చెవులకున్న పెద్ద పెద్ద రింగులు చెంపలకు తపతపమని తాకుతున్నాయి కరుణప్రియ తల కదలికలకి. ఎంతో అమాయకంగా ఆమె కళ్ళు విప్పార్చి మరీ అడుగుతోంది.

"మరీ ...?" కించిత్ గర్వం తొంగి చూసిందామె గొంతులో -

"ఎందుకొచ్చావ్ ?"

"శశిగారి కోసమ్ !" యథాలాపంగా అందామె.

"శశిగారి కోసమా ? ఆశ్చర్యం దారిమళ్ళి అనుమానంగా మారింది కరుణప్రియ మెదడులో.

ఆమె అనుమానాన్ని గ్రహించిన బేబీ నవ్వింది. విలాసంగా ! ఆ నవ్వు కరుణప్రియకి ఇబ్బందిగా అనిపించింది - ఎందుకడిగానా ! అనుకుందామె.

"శశిగారికి బిజినెస్ పార్టీలను తీసుకొచ్చేదాన్ని ! అంది బేబీ.

మరి కొంతసేపటి వరకూ మళ్ళీ మౌనం -

నిశ్శబ్దంగా, మౌనంగా ఉంటే కరుణప్రియ ఆలోచనలు పరిపరివిధాల పోతున్నాయి. అందుకే మళ్ళీ కదిలించింది బేబీని.

"నువ్వింకా పెళ్ళి చేసుకోలేదేం ?" ఎప్పటినుండో అడగాలనుకుంటున్నట్టుందామె గొంతు - ప్రశ్న.

నెమ్మదిగా తల తిప్పి చూసింది బేబీ.

'ఆ ప్రశ్నకి అర్థంలేదు' అనేది ఆ చూపుల భావ్యం !

సన్నగా నవ్విందామె కళ్ళతోనే. కరుణప్రియకి ఆ చూపు కూడా కాస్త ఇబ్బందిగానే అనిపించింది.

"ఈ లోకం గురించి నీకు ఏమీ తెలియదుపిల్లా. నువ్వింకా పసిపిల్లవి" అన్నట్టుందామెనవ్వు.

"పెళ్ళి వరకు ఎందుకు - తృప్తిగా తిని, ప్రశాంతంగా నిద్రపోయే అదృష్టమే లేదు నాకు" - ఆలోచించుకుంటూ కేవలంగా మరోసారి తనలో తానే నవ్వుకుంది బేబీ.

"ఎందుకు నవ్వుతున్నావ్ ?" అడగాలని నోరు తెరిచింది కరుణప్రియ. కానీ కారు రోడ్డు పక్కగా ఆగడంతో "ఎందుకాపావ్ ?" అంది.

ఒక్క నిమిషం. కార్లోనే కూర్చో, ఇప్పుడేవస్తా. డోరుతీసి కిందకి దిగింది బేబీ.

పెద్ద మర్రి చెట్టది.

ఆ చుట్టూతా చాలామేరవరకూ వ్యాపించి ఉందది. బేబీ కారుదిగిన వెనుకే కరుణప్రియకూడా దిగింది. చుట్టూ పరికిస్తోందామె. ఎంతో ఆహ్లాదకరమైన ప్రకృతి అందం - ఎటుచూసినా పచ్చని చెట్లు - గాలికి ఆనందంగా తలలూపుతున్న చిటారు



కొమ్మలు -

ఎక్కడో .... ఏచెట్టు చిటారుకొమ్మలలోనో లేమావి చిగుర్లు మేసి మత్తెక్కి కూస్తోందో ఆలకోయిలమ్మ .... "కూ ... కూ ...."

తెరిచిన కరుణప్రియ కళ్ళలోగిళ్ళల్లో స్వప్నాలు నర్తించాయి -

"అక్కడ తనూ .... తన ఆరాధ్యదేవుడు కలిసి మైమరచి సాగిస్తున్న చిలిపి సరసాల రంగులచిత్రం ! ఆ రసవాహినిలో బంగారు పడవపై తనూ, తన రాజా! అలా .... అలా .... అలా ..."

తన వెనగ్గా అలజడికి గిర్రున వెనక్కి తిరిగి చూసింది కరుణప్రియ - కలలోనుండి తేలివస్తూ !

ఆ చెట్టుకొమ్మ ఒకటి బాగా ఊగుతోంది -

గుండె ఝల్లుమందామెకి -

ఆ కొమ్మల మధ్యనుండి తలపెట్టి వింతగా చూస్తోందో మగ మానవాకారం. కళ్ళు బాగా విప్పార్చి, నాలుక బైటకిపెట్టి చూస్తున్నాడతను.

కరుణప్రియ గభాల్న కారు బాక్‌సీట్లో కూర్చుని డోర్ వేసేసుకుంది. ఆమె గుండెలు గుబగుబలాడుతున్నాయి.

కరుణప్రియ కారులోకి పోగానే మరో క్రింద కొమ్మమీద పాకుతూ, మరింత కిందకొచ్చాడతను, నల్లగా ఉన్నాడతను, చిన్న గోచీతప్ప మరేఆచ్ఛాదనాలేదాతని వంటిమీద.

కరుణప్రియ సీటుకి కరుచుకుపోయింది.

అతని శరీరం బొగ్గు పూసుకున్నట్లుంది. కళ్ళల్లో వింత - మరింతసేపటికి ఓ చిలిపిరేఖ, ఆరాధనాభావం.

మరోక్షణం ఆమె అలానే ఒంటరిగా ఉంటే అతను కారుదగ్గరకే వచ్చేలాగున్నాడు. అంతకంతకూ నేలకి ఉన్న కొమ్మలమీద పాక్కుంటూ దిగుతున్నాడతను.

ఇన్ చేసిన షర్ట్ సర్దుకుంటూ వచ్చిన బేబీ గుడ్లప్పగించి, వణుకుతూ చూస్తున్న కరుణప్రియను తట్టి -

"ఏమిటాలోచిస్తున్నావ్ ? ఊరికే ఆలోచించి మనసు పాడుచేసుకోకు" అంటూ వచ్చి డ్రైవింగ్ సీట్లో కూర్చుంది.

"ఆ ... అదిగో ... అక్కడ ... అక్కడే..." చూపించింది కరుణప్రియ.

ఎవ్వరు లేరక్కడ ! కొమ్మలలో ఏవిధమైన అలికిడిలేదు ...!

నవ్వింది బేబీ - "భయపడ్డావా ? ఇక్కడ భయ పడవలసింది ఏమీ ఉండదులే !" అంటూ పోనిచ్చింది కారుని.

కరుణప్రియకు ఎక్కడలేని భయమూ కలిగింది. ఆ క్షణంలో తాను చదివినవీ, విన్నవీ దెయ్యాల కథలన్నీ జ్ఞాపకం వచ్చాయి - కారు స్పీడుగా పోతుంటే, విప

శీతమైన గాలి కార్లోకి వస్తున్నా-ఆమె నుదుటన స్వేదబిందువులు తళుక్కుమంటున్నాయి.

కరుణప్రియ భయంతో కళ్ళు మూసుకుంది -

కారు ఓ పెద్ద మలుపును దాటి సాగిపోయింది!

## 12

'బందీల బద్రి' గూడెం పేరు తల్చుకొన్నప్పటి నుండి రాజా ఆలోచనలు మళ్ళీ దారి మళ్ళాయి.

జరిగిన ఘోరం ఎలా జరిగిందో తెలుసుకోవడమే అతని ధ్యేయం.

సిగరెట్ వెలిగించుకొని గేటు తెరిచి బైటకి వచ్చాడతను. బంగ్లా చుట్టూ తిరుగుతున్నాడు - అతనికేమీ తోచడంలేదు. దిగాగ్గా, సాలోచనగా కాళ్ళతో నేలని తన్నుకుంటూ, మెల్లగా తిరుగుతున్నాడు -

బెడ్‌రూమ్ వెనగ్గా ... కిటికీ దగ్గర - గోడమీద - నల్లగా - ఏదో మరక అది-

దగ్గరగా వెళ్ళి పరీక్షగా చూశాడు. అతని కళ్ళల్లో ఆశ్చర్యం. మరింత పరీక్షగా చూశాడు - తోక చుక్కలా ఉన్న ఆ మచ్చ పక్కనే అరచేతి గుర్తు అస్పష్టంగా ఉంది.

ఆ నల్ల మచ్చని ట్రేస్ చేయడానికి ప్రయత్నించసాగాడు.

ఏదో జంతువు తోకలా ఉందాగుర్తు. బురదతో ఉన్న తోకను గోడకి రాసినట్టుందా మచ్చ.

దానిపక్కనే ఉన్న హస్తం గుర్తుమీద దూరంనుండి తన అరచేతిని ఉంచాడు. తన అరచేతి సైజే ఉందది. "అంటే తన వయసువారిదే అయ్యుండచ్చు. ఇంతకీ ఎవరిదయ్యుంటుంది? తన అన్నగారిదా ? లేక హత్య చేసిన వాళ్ళదా ? ఇంతకీ ఇది హత్యేనన్నమాట ! ఒకవేళ శశి అడవి జంతువుల బారినేపడి చనిపోలేదుకదా ! మరయితే ఆ విషయం వెంటనే టెలిఫోన్‌లో గార్డులెందుకు చెప్పలేదు ?"

"నో ! ఇందులో ఏదో మోసముంది. అవును ఇందులో ఏదో మోసముంది. ఒకవేళ ఏదో జంతువే అన్నయ్యను చంపేసినట్టుగా సెక్యూరిటీ గార్డులే ఈ మరకలన్నీ చేసి ఉండచ్చుగా !"

"సందేహంలేదు! ఇది ప్లాన్డ్ మర్డర్ !"

ఆలోచనలలోఉన్న రాజా పళ్ళమధ్య శబ్దం వెలువడింది 'కట్‌ట్‌ట్‌ట్ !

ఇక అక్కడ ఉండలేక బెడ్‌రూంలోకి నడిచాడతను. తర్వాత బాత్‌రూమ్‌కి వెళ్ళి తలారా స్నానం చేశాడు. ఆ తరువాత తీరిగ్గా వచ్చి మళ్ళీ అన్నగారి బెడ్‌రూమ్‌లోకి వెళ్ళాడు - కిటికీలోంచి గెస్ట్‌హౌస్ వెనగ్గా కలకలం వినిపించింది. వెంటనే ఉలిక్కిపడి చూశాడతను.

బరిశెలు, విల్లు - బాణాలు లాంటి ఆటవిక ఆయుధాలు చేతపట్టుకుని గాలిలో ఎగురుకుంటూ వస్తున్నంత వేగంగా పరుగులెత్తుకు వస్తున్నారు బందీలబద్రి గూడెం



వాసులు. వాళ్ళందరికీ ముందు పరుగెత్తుతూ వస్తున్నవాడు వాళ్ళ నాయకుడు. అతని పేరు 'బయ్యాంక్'

వాళ్ళ వేషం, భాష, ఆచారం అన్నీ వాళ్ళవేకానీ. నాగరికులని ఏమాత్రం అనుకరించరు. ఒకవేళ ప్రభుత్వాధికారులుగానీ, వేరే ఎవరైనాగానీ వాళ్ళని మార్చడానికి ప్రయత్నిస్తే ఆ ఛాయలకే రానీయరు.

వాళ్ళకి నాగరికత అంటేనే గిట్టేది కాదు. ఈ మధ్యకాలంలోనే ఒక్క బయ్యాంక్ నాయకత్వంలో కొస్తంతగా వాళ్ళ నాగరికతని గౌరవిస్తున్నారు. - అదీ శశి సహచర్యం వల్ల. వాళ్ళ ఆచార వ్యవహారాలన్నీ ఎన్నో ఏళ్ళ క్రితకాలం నాటి స్థితిని గుర్తుతెప్పించేదిలా ఉంటుంది.

ఆ గూడెం ప్రజలకి శశి అంటే ప్రాణంకన్న ఎక్కువ, ఏ సమయాన నైనా కష్టంగానీ వస్తే ముందు శశికి చెప్తారు. బయ్యాంక్ కంటే శశి తమ నాయకుడుగా వాళ్ళు భావిస్తారు.

బందీలబద్రి గూడెంలోని ఎంతమంది స్త్రీలను అనుభవించాడో శశి. అదీ వాళ్ళ ప్రోద్బలంవల్లనే ! అప్పుడప్పుడూ శశి గూడేనికి వెళ్ళినప్పుడు గూడెం ప్రజలే అతన్ని బయ్యాంక్ ఇంట విశ్రమించమనిచెప్పి అతని దగ్గరకు తమ స్త్రీలని పంపేవారు. అలాచేస్తే తాము గౌరవించినట్టుగా వాళ్ళు భావిస్తారు.

"అంత గాఢంగా శశిని అభిమానించేవాళ్ళకి అతని మరణం గురించి ఇప్పటి వరకూ తెలియకపోవడమా ?"

"ఒకవేళ వాళ్ళే ఏదైనా చేశారా శశిని ?"

"గూడెంవారికీ, శశికీ మధ్య వివాదం ఏదైనా తలెత్తితే - తనకు అంతక్రితమే ఫోన్ చేసినప్పుడు చెప్పకపోనా ? పోనీ సెక్యూరిటీ గార్డులకైనా చెప్పకపోనా ?"

ఇలా ఆలోచిస్తోంటే వారిమీదే అనుమానంగా ఉంది రాజాకి.

"అంత ప్లాన్డ్‌గా శశిని చంపే తెలివితేటలున్నాయా వాళ్ళకి ? "నో ! అలా జరిగుండదు -"

అందుకు సాక్ష్యం తలబాదుకుంటూ, గుండెలవిసేలా ఏడుస్తున్న ఆ అమాయకులే !"

చాలాసేపటి తరవాత రాజా వాళ్ళని సముదాయించి, ఓదార్చాడు.

మరోగంటా, రెండుగంటలకు నిస్సత్తువగా, ఒక్కొక్కళ్ళు లేచి గూడెంవైపు నడక మొదలెట్టారు వాళ్ళు.

ఏవిధంగా ఆలోచించినా రాజా మనసు సరైన నిర్ణయానికి, నిశ్చయానికీ రాలేకపోతోంది.

మెల్లగా లేచివెళ్ళి శశి బెడ్‌రూమ్‌లోకి వెళ్ళాడు. బెడ్ పక్కన ఉన్న టీపాయ్ మీద 'బేగ్‌పైపర్' బాటిల్ కనిపించిందతనికి. అందులో సగంవరకే విస్కీ ఉంది.

"అంటే సగం అన్నయ్య తాగాడన్నమాట." అప్యాయంగా బాటిల్ మూతిని పెదాలకానించాడు. ఆ రూమ్‌లోంచి రంజిత్, జస్వంత్‌ల గదుల్లోకి కాలింగ్‌బెల్ కనెక్షన్ ఉంది. స్విచ్ నొక్కాడు రాజా.

రెండుక్షణాల్లో యిద్దరూ ఎలర్ట్‌గా వచ్చి నిలబడ్డారు.

వాళ్ళిద్దరిని కూర్చోమని కుర్చీలు చూపించాడు.

బాస్ ఎదురుగా కూర్చోవడం వాళ్ళకేనాడూ తెలియని విషయం. అటువంటిది టీపాయ్ మీద బాటిల్ ఉంచి, వాళ్ళిద్దరినీ కూర్చోమన్నాడంటే కలిసి తాగడానికి అని వాళ్ళకి అర్థమైంది.

వారిద్దరి మొహాల్లోకి మార్చి మార్చి చూశాడు రాజా!

మౌనంగా కూర్చున్నారు వాళ్ళు.

జస్వంత్‌కి మాత్రం ఆ ఒక్క నిమిషంలోనే మొహమంతా చెమటలు పట్టేసాయి. ఎదురుగ్గా డ్రస్సింగ్ టేబుల్‌కి ఉన్న అద్దంలోంచి తనకు ఎడంవైపున, బెడ్ పక్కగా ఉన్న స్టూలుమీద రివాల్వర్ కనిపించిందతనికి -

'గుండె' గుబుక్కుమందతనికి. వెంటనే అది కొట్టుకునే వేగం ఎక్కువయింది. వెన్నులోంచి సన్నని వణుకు.

"అన్నయ్య వయసూ, పద్ధతులూ, రాయల్‌టీ అన్నీ వేరు. నాతో మాత్రం స్నేహితులుగా మెలగండి - ముక్తసరిగా, మొత్తం అర్థంవచ్చేలా చెప్పాడు రాజా.

ఈ బాటిల్ అన్నయ్యది. ఇందులో సగం ఆయనే తాగాడు. మిగిలిన సగం నేనొక్కడినీ తాగలేను. అలాగనివేస్ట్ చేయలేను. ఇన్నాళ్ళూ అన్నయ్యకు మీకూ ఎంతో దగ్గిర సంబంధాలున్నాయి. కాబట్టి ఈ ఆఫ్ మనం ముగ్గురం సమానంగా తీసుకోడం సబబనిపించి పిల్చాను. అదీగాక ఒంటరితనంతో నా తల బద్దలయిపోతోంది. ఏ విషయాన్ని ఆలోచించలేక పోతున్నాను. కొంతసేపు రెస్ట్ తీసుకుంటాను, త్వరగా ఫినిష్ చేసేద్దాం ..." రాజా స్వయంగా మూడు గ్లాసులలోనూ విస్కీ పోశాడు.

రంజిత్, జస్వంత్‌లు తలచాటు చేసుకుని తాగేశారు.

గబగబా తాగేసి లేచి నిలబడ్డారు వాళ్ళు,

రాజా నెమ్మదిగా ఒక్కొక్క సిప్ తాగుతున్నాడు.

ట్రిన్ ట్రిన్ : ట్రింగ్ ట్రింగ్ ... ట్రింగ్ ట్రింగ్ ....

రంగా ఫోన్ ఎత్తాడు -

"రాజాబాబూ! ఫోన్ ...." అందించాడతను.

ఏదో జ్ఞాపకం వచ్చిన వాడిలా ఫోన్ తీసుకున్నాడు. ఆ క్షణంలో అతనికి ఒక 'భార్య' ఉందని జ్ఞాపకం వచ్చింది.

"హలో! రాజా స్పీకింగ్"

"బాబూ! కరుణ అక్కడకు చేరిందా?" మామగారి గొంతులో స్పష్టంగా వినిపిస్తోంది ఆతృత.



"లేదే! బయలుదేరి ఎంతసేపయింది? ఎలా రానిచ్చారు? నే వద్దని చెప్పానుగా?" ప్రశ్నల వర్షం కురిపించాడు రాజా - వెంటనే చిరాగ్గా ఫోన్ డిస్‌కనెక్ట్ చేశాడు.

అతన్ని ఆలోచనలు మళ్ళీ ముసిరేసాయి.

## 13

గెస్ట్‌హౌస్ లోపలికి వేగంగా కారును పోనిచ్చి ఆపుజేసింది ఫైటర్‌బేబీ -

కారుదిగి రివ్వున పరుగెత్తింది కరుణప్రియ - కారు శబ్దానికి బైటకి వచ్చాడు రాజా!

ఆమె వస్తుందని అంతకుముందే తెలిసున్నా - ఆశ్చర్యంతో నోరుతెరిచాడు రాజా.

కరుణప్రియ అమాంతం పోయి అతన్ని చుట్టేసింది. బాధని ఆపుకోలేక పోతోందామె. వెక్కివెక్కి ఏడ్చేసింది.

ఆమెను ఓదార్చేదారి తెలియక లోపలికి నడిపించుకుంటూ వెళ్ళాడు రాజా

ఇద్దరూ ఎదురెదురుగా కూర్చుని ఎంతోసేపు మౌనంగా రోదించారు. కరుణప్రియ అతని జుత్తులోకి వేళ్ళు పోనిచ్చి ఆప్యాయంగా తల నిమురుతోంది.

ఆ స్థితిలో అప్పటివరకూ అతను తన పక్కనే ప్యాంటూ, షర్టు వేసుకుని ఠీవిగా నిల్చున్న అమ్మాయిని గుర్తించలేక పోయాడు.

"బేబీ! నువ్వెప్పుడొచ్చావ్?" గుర్తించాక అడిగాడు.

"ఒంటరిగా వస్తున్న మీ భార్యకి తోడు వచ్చాను"

"థాంక్స్ ఎలాట్"

"నేనింకా నమ్మలేకుండా వున్నాను. అసలెలా జరిగిందీ దారుణం?"

"అదే నాకూ అర్థమవడంలేదు బేబీ!"

"రాజా! నువ్వీ ఫారెస్ట్ కాంట్రాక్టులన్నీ వదిలి పెట్టేయ్." చాలా సేపటికి అంది కరుణప్రియ.

"ఉలిక్కిపడి చూశాడు రాజా - ఆమె వంక.

బీటలోయిన భూమాతను రక్తమే చెమటచేసి దున్నుకుని, అష్టకష్టాలుపడి నారువేసి కంటికి రెప్పలా, కన్నబిడ్డలా కాపాడుకుంటూ పంట చేతి కొచ్చేవరకూ నిద్రాహారాలు లెక్కచేయక శ్రమించే రైతు చేతుల్లోనుండి - ఆఖరు క్షణాలలో రాబందుల్లా వచ్చిఎగరేసుకుపోతాడు కామందు వెన్నులు మాత్రం నవ్వుతూనే సడుస్తాయి ఆ కసాయివాడికంట. ఎందుకో ఆభావమే మెదిలింది రాజాలో -

మనసును తాకి రోజులే అయింది -

శరీరాన్ని తాకనైనాలేదు -

ఒక్క ముహూర్త సమయానికి మాత్రంజీలకర్రతో నెత్తినచేయి ఉంచాడంతే!

ఇంత తక్కువ సాహచర్యంలోనే ఎన్నో జన్మల ఆత్మీయత చూపిస్తోందామె.

బయలు దేరి వచ్చేటప్పుడు ఆమెకు కనీసం చెప్పలేదు సరికదా. వచ్చాక ఆమె క్షేమం కోసమైనా రాలేదు. ఎంత కసాయి మనసు తనది!

అత్తింటికి కొత్తగా వచ్చిన కోడలును ఎంత చక్కగా వర్ణిస్తారు కవులు - జన్మ నిచ్చిన వాళ్ళనూ, జన్మనూ కూడా మరిచి, ఎన్నో ఆశలతో, ఆశయాలతో, క్రొంగొత్త కోరికలతో ప్రవేశిస్తుందామె - సరికొత్త జీవితంలోకి.

ఎందుకో రాజాకి ఆమె వదనాన్ని చూసేసరికి ఎవరో గుండెని నలిపేస్తున్నంత బాధ ...!

తనపై ఉన్న ఆప్యాయతతోనే ఆమె ఆమాట అంది. కానీ తమని ఇంత వాళ్ళను చేసిన ఈ వ్యాపారం వదిలిపెట్టడం సాధ్యమయే పనేనా?

తరచి తరచి చూస్తే ఈ విషయం ఆలోచించ తగ్గదే అనిపిస్తోంది - ఈ బిజినెస్ తమకు అన్నం పెడుతున్న మాట నిజమే! తమని ఇంతగా పెంచిన మాట నిజమే. కానీ చివరికి ఇదే బిజినెస్ తన ప్రాణానికి ప్రాణమైన అన్నగారి ప్రాణాల్ని బలి తీసుకుంది కదా!

రేపన్నాడు తన భర్తకే ఏమైనా అపాయం జరగవచ్చనే కరుణప్రియ భయపడటంలో తప్పులేదు.

రెండే రెండు నిమిషాల్లో అతని మెదడు కంప్యూటర్‌లా పనిచేసింది.

ఆఖరిగా అన్నాడు -

"అవును! ఈ కాంట్రాక్ట్, ఈ బిజినెస్ .... అంతా వదిలిపెట్టేస్తే అనే ఆలోచననే చెప్పాడు -

"కొద్దిగా సరుకు ఉండిపోయింది కరుణా! అది క్లియర్ చేసేసి, ఈ బిజినెస్ వదిలిపెట్టేస్తాను .... ఇక్కడేకాదు మొత్తం మనకున్న ఫారెస్ట్ కాంట్రాక్ట్స్ అన్నీ వదిలేసుకుంటాను. చాలా ....." సముదాయించాడు.

తరువాత కరుణప్రియని లేవదీసి వాష్‌బేసిన్ దగ్గరకు తీసుకెళ్ళాడు -

ఫైటర్‌బేబీ ఒక్కుదుటున లేచి సెక్యూరిటీ గార్డుల రూములకేసి పరుగు తీసింది. వాళ్ళిద్దరూ ఆశ్చర్యంతో స్థాణువులైపోయారు.

మరుక్షణంలో రయ్‌మంటూ దూసుకొచ్చాయి కొన్ని కార్లు, జీపులు. అందులో ఒకటి పోలీస్‌జీపు. వచ్చిన వాహనాలతో గెస్ట్‌హౌస్ ప్రాంగణం నిండిపోయింది.

ఒక్కో వాహనంలోంచి ముగ్గురు నలుగురు చొప్పున దిగి లోపలికి రాసాగారు.

వాళ్ళందరూ శశి మరణవార్త విని రాజాని పలకరించడానికి వచ్చిన నగరవాసులు. వారిలో పోలీసు అధికార్లుకూడా ఉన్నారు. ఆ పోలీసు జీపులను చూసినందువల్లే ఫైటర్‌బేబీ జారుకుంది.

రంజిత్, జస్వంత్, రంగా కలసి వారందరికీ కాఫీలు, టిఫిన్లు అమర్చారు.

ఒక గంటసేపు ఉన్నాక ఒక్కొక్కరే తిరుగు ప్రయాణమవ్వసాగారు.



వచ్చిన వారిలో కొంతమంది ఫారెస్ట్ కాంట్రాక్టర్లుకూడా ఉన్నారు. వారిని కొంతసేపు ఉండమని చెప్పాడు రాజా -

హాల్లో వాళ్ళందరూ సమావేశమయ్యారు. రంగా వారికి కాక్‌టైల్ అమర్చాడు.

"ఫ్రెండ్స్! నేను ఈ బిజినెస్ వదిలేద్దామనుకుంటున్నాను." అసలు టాపిక్ ఎత్తాడు రాజా.

మొత్తానికి మాటలయ్యాయి. ఒకపెద్ద కాంట్రాక్టర్ రాజా బిజినెస్‌ని తాను తీసుకోడానికి ముందుకొచ్చాడు - నెలాఖరువరకూ టైమిచ్చాడు రాజా - అప్పటివరకూ బిజినెస్ హేండోవర్ చేసుకోమని చెప్పాడు.

ఆ తరువాత వాళ్ళుకూడా వెళ్ళిపోయారు,

అందరూ వెళ్ళిపోయారు —

ఫైటర్‌బేబీ పరుగెత్తుకుంటూ వచ్చింది.

"రాజాగారూ! శశిగారు జంతువు చేతుల్లోనే చనిపోయారు,

"ఎలా?" ఉలిక్కిపడి అన్నాడతను.

"ఎలా చెప్పగలవు బేబీ?" కరుణప్రియ అడిగింది.

"చెప్తా ..., చెప్తా ... ఈజీమూడ్‌లోకి రండి ...." కాస్త ఊపిరి పీల్చుకుంది మిగిలిన వాళ్ళెవరూ వారి మాటలు వినకూడదని ఆమె ఉద్దేశం.

"మీ చెప్పులు ఇటియ్యండి" అని రాజా కాలి చెప్పులు తీసుకుని జాగ్రత్తగా పరీక్షించ సాగింది. రాజాకి, కరుణప్రియకి అంతా అయోమయంగా, కుతూహలంగా ఉంది.

"నక్కగానీ, తోడేలుగానీ శశిగార్ని చంపాయి" అంది బేబీ ఊపిరి తీసుకుంటూ రహస్యంగా —

ఎవ్వరినోటా మాటలేదు. మళ్ళీ తనే అంది —

"ఈ రూమ్ వెనకభాగంలో గోడమీద ఒకచోట ఒక జంతువు తోక గుర్తు, దాని పక్కనే అరచేతిగుర్తు ఉన్నాయి చూశారా?" ప్రశ్నించిందామె రాజాని.

"ఆ ... ఆ ... చూశాను. ఆ చేయిగుర్తు అన్నయ్యదే అయివుంటుందని అనుకున్నాను. మరి నువ్వెలా అంత నిక్కచ్చిగా చెప్పగలుగుతున్నావ్?"

"ఆ పరిసరాలలో మీ చెప్పుల గుర్తుతప్ప మరేం ఇతర గుర్తులులేవు. అంటే అక్కడికి మీరు ఒక్కరే వెళ్ళారన్నమాట - అంతేగాక అక్కడ ఒక జంతువు కాలి గుర్తులున్నాయి. అవికూడా కుక్క, నక్క, తోడేలు ఈ మూడింటిలో దేనివైనా అయ్యుండాలి. ఇక తోక గుర్తునిబట్టిచూస్తే కుక్కతోక అలా ఉండదు. అది నక్కదిగానీ, తోడేలుదిగానీ అయ్యుండాలి. ఆ గుర్తు మట్టి మట్టిగా ఉంది.

నక్కలుగానీ, తోడేళ్ళుగానీ తమ శతృవుతో పోరాడేటప్పుడు ఒక గొప్ప ట్రిక్కును ఉపయోగిస్తాయి. తోకను తమ మూత్రంతో తడుపుకుని. ఆ తడిసిన

తోకను మట్టిలో బాగా రాసి, ఆ మట్టి అంటిన తోకను శత్రువు మొహాన్నేసి కొడతాయి- అలా చేయడంవల్ల ఆమట్టి శత్రువు కళ్ళల్లోకి, నోట్లోకి విసరబడి శత్రువు ఉక్కిరి బిక్కిరి అయ్యే అవకాశముంది. ఆ క్షణంలో అవి శత్రువుపై విజృంభించడమో, లేక పారిపోవడమో చేస్తాయి..."

ఎలిమెంట్రీ స్కూలు విద్యార్థుల్లా మౌనంగా వింటున్నారు వాళ్ళిద్దరూ.

"ఇంతకీ నే చెప్పేదేమిటంటే - విచారకరమైన విషయమే అయినప్పటికీ, జరిగిందేదో జరిగి పోయింది. దానిపై లేనిపోని అనుమానాలు పెట్టుకుని బాధని ఎక్కువ చేసుకోకుండా, మనసుని దిటవు చేసుకోండి ...."

పదండిమరి అంటూ లేచి కరుణప్రియను చేయిపట్టి లేపుతూ డైనింగ్ టేబుల్ దగ్గరకి నడిచింది బేబీ.

భోజనాలయ్యాయి రాజా బెడ్‌రూమ్ వైపు నడిచాడు. కరుణప్రియను ఆపి బేబీ అంది.

"కరుణా! ఈ రోజునుంచి రాజాని ఆ ఆలోచనలకు దూరం చేయవలసిన బాధ్యత నీదే ...అ...అంటూ అరచేతిలో గిల్లిందామె.

బేబీ తనకు కేటాయించిన రూమ్ దగ్గరకు నడిచింది.

## 14

రంగా వచ్చి గ్లాసులో పాలు అందించాడు బేబీకి. అతన్ని చూడగానే బేబీకి ఈ విషయం గురించి కదపాలనిపించింది.

"అదిగాదు గానీ ... రంగా ... శశిగారు ఎలాచనిపోయారంటావు?" పాలు నోటి దగ్గర పెట్టుకుంటూ అడిగిందామె.

"అదే అర్థం కావడంలేదమ్మా. కానీ అనుమానించాల్సి వస్తే మాత్రం జస్వంతనే సెక్యూరిటీగార్డుని అనుమానించాలి. తెల్లవారు ఝామునే బైటకివెళ్ళి శశిగారి శవాన్ని చూసిన వ్యక్తి అతనే. అతను గట్టిగా అరిస్తే ఆ అరుపుకి మాకు అందరికీ నిద్ర మత్తు వదిలిపోయింది - అప్పుడు మేమంతా వెళ్ళి పెదబాస్‌ని గుర్తించాం. అయితే ఆతను అంత తెల్లవారకుండా బైటకి ఎందుకు వెళ్ళాడో, శశిగారు ఎందుకు వెళ్ళారో ఏమీ అర్థం కావడం లేదమ్మ ..."

'పరిశీలనగా' వింటోందామె.

రాజాబాబు అడిగిన ప్రశ్నలు వేటికీ అతను సమాధానం చెప్పలేక పోయాడు. మరో విషయమేమంటే - అయ్యగారు చచ్చిపడున్నచోటే ఒక పాము కాటుకి చచ్చి పడున్న పందిపిల్ల ఉంది-"

శశి మరణంపట్ల బేబీకి అనుమానాలు మళ్ళీ కలిగాయి-జస్వంత్ మీద ఎందుకో తీవ్రమైన కోపం వచ్చిందామెకి. 'అతని ప్రవర్తన మొదటి నుంచీ అనుమానంగా ఉంది.' అనుకుందామె.



సువాసన కోసం వెలిగించిపెట్టిన అగరువత్తులపొగ ఆ గదిలో బాగా అలముకొనుంది - రాజా రెప్పలు వాల్చక సీలింగ్ కేసి చూస్తున్నాడు.

కరుణప్రియ అందాన్ని ఆత్రంగా స్పృశిద్దామన్నట్టుగా ఆ గదిలో లైట్‌కాంతి తాపత్రయ పడుతోంది. తలారా స్నానం చేసి జుట్టంతా విరయ బోసుకుని, తెల్లని చీరలో పాలరాతి శిల్పంలా ఉందామె. రెండు చేతులూ కాళ్ళకి చుట్టుకొని మోకాళ్ళమీద గెడ్డం పెట్టుకుని, అతని కేసే చూస్తోంది కరుణప్రియ.

నగరం నించి తెప్పించుకున్న మల్లెపూలు టేబుల్ మీద గుట్టగా పడున్నాయి. వారిద్దరి రాసలీలలనీ చూడాలన్నట్టుగా ఒక దానిలో ఒకటి తల దాచుకుంటూ సిగ్గు పడుతున్నాయవి.

కరుణప్రియకు మనసు ఖచ్చితంగా రెండు భాగాలయింది -

రాజా ఆలోచనలవైపు -

కన్నె తనపు కోరికల వైపు -

మత్తెక్కించే అగరువత్తుల సువాసనలుగానీ, కన్య అయిన తన శ్రీమతి గానీ, మైమరపించే మల్లెల మధుర గుబాళింపులుగానీ, ఇవేవీ పట్టించుకునే స్థితిలో లేడతను-

నిశ్శబ్దం నిశ్శబ్దం ... నిశ్శబ్దం ... !

ట్యూబ్‌లైట్‌ని ఆఫ్‌చేసి బెడ్‌లైట్‌ని వేసిందామె.

శోభనం జరుపుకోని ఓ జంట ఆ గదిలో అలా గడపడం ఇష్టంలేనట్టు ఎర్రగా ... కోపంగా ఉంది బెడ్‌లైటు -

"రాజాని ఆలోచనలనుండి దూరం చెయ్యాలంటే తనవైపుకు తిప్పుకోక తప్పదు" స్థిరనిర్ణయానికి వచ్చింది కరుణప్రియ. నెమ్మదిగా తన చేతిని రాజా గుండెలమీద రాసింది.

రాజాలో చలనంలేదు -

కరుణప్రియలో బాధగా మూలుగు - వయసువేడి శరీరాన్ని కాలుస్తోందామెకు. చూపుడు వేలితో అతని నుదుటినుండి పెదాలవరకూ రాసింది -

మెల్లగా చూశాడు రాజా -

"ఆలోచనలలో మునిగి తన ప్రాణానికి ప్రాణమైన ప్రేయసిని, తన భార్యని పైగా ఈ కన్యని ఎంత అశ్రద్ధ చేశాను" అన్నట్టుందాచూపు -

ఆశ్చర్యంగా ... బేలగా .... చూస్తున్న కరుణప్రియ నయనద్వయం అతని పెదాల సాయంతో మూతపడ్డాయి.

వారిద్దరూ తమ పరిసరాలనూ, పరిస్థితులనూ, మరిచి ఆ రాత్రి వారి తొలిరాత్రి సంబరాలు జరుపుకున్నారు. ఆనందాతి తమకాలతో!

## 15

"రాజా! మనమొకసారి గూడెం పోయొస్తే ..." అంది ఫైటర్‌బేబీ!

అతనికిప్పటివరకూ ఆ ఆలోచనే తట్టలేదు.

"అవును వెళ్ళాలి. కానీ .... మనమిద్దరం వెళ్ళిపోతే ఎట్లా ? నువ్వు కరుణ ప్రియకి తోడుగా ఉండరాదూ .... నే వెళ్ళి చూసొస్తా ..." అన్నాడు రాజా.

మరో పావుగంటకి తనకు కావలసిన ఆయుధాలతో జీపుమీద గూడెంవైపు సాగిపోయాడతను.

బందిలబర్రి గూడెం ప్రజల ఆచారాలు చాలా విచిత్రంగా ఉంటాయి. వాళ్ళు ఎవరి ఆహారాన్ని వాళ్ళే వేటాడి తెచ్చుకోవాలి. గూడెం నాయకుడు ఎప్పుడూ వేటకి వెళ్ళాల్సిన పనిలేదు. రోగస్తులు, ఆడాళ్ళు వేటకు వెళ్ళరు. తమ అవసరానికి మించి వేటాడినవాళ్ళు - ఆహారాన్ని మిగిలినవారికి పంచుతారు. సుమారు అయిదుపదుల కుటుంబాలు ఉన్నాయాగూడెంలో - ఎవరికీ స్వంత నివాసం ఉండదు. ఒక్క గూడెం నాయకుడికి తప్ప -! స్త్రీలు ఎవరితోనైనా రమించవచ్చు, అదీ నాయకుడి ఇష్టంతోనే సర్వ సాధారణంగా నాయకుడు అభ్యంతరం చెప్పడు. అదేవిధంగా నాయకుడికి తమ స్త్రీలను అర్పించడంద్వారా అక్కడి ప్రజలు తమ గౌరవాన్ని ప్రదర్శిస్తారు. అదే విధంగా నాయకుడు నిర్దేశిస్తే ఏ పరాయి వాడితోనైనా ఆడవారు సుఖాల్ని పంచుకుంటారు. తినడం, శారీరిక సుఖాన్ని పొందడం, నిద్రపోవడమే వారి దైనందిన కార్యక్రమం.

దుమ్ము రేపుకుంటూ వెళ్ళి నాయకుడి గుడిసెముందు ఆగింది రాజా జీపు.

పెద్ద పెద్ద చెట్ల మధ్యగా వృత్తాకారంలో అమర్చినట్లున్న ఆ గుడిసెలు బోర్లించిన కుండల్లా ఉన్నాయి -

గుడిసెముందు చిన్న చెక్కను వేసుకుని వంటికి ఏదో తైలం పట్టిస్తూ, ఎండకి ఎదురు కూర్చున్నాడు నాయకుడు బయ్యాంక్ !

రాజాని చూడగానే గౌరవంగా లేచి ఎదురొచ్చాడతను.

"దొరా ! 'సుగం' కావాలా ?"

సుగం అంటే స్త్రీసుఖం అన్నది వారి అర్థం. తాము దైవసమానంగా భావించేవాళ్ళనే అలా అడుగుతారు వాళ్ళు. అలా అడిగితే తాము గౌరవం చూపించినట్లుగా భావిస్తారు.

"ఛ .... ఛ .... ఊరికే వచ్చాను ...." అన్నాడు రాజా -

చుట్టూ కలియజూస్తున్న రాజా కళ్ళు ఒక బండదగ్గర నిలిచి పోయాయి. ఆ బండ వారి కులదైవమయిన ఒక తోడేలు విగ్రహం. ఆశ్చర్యం అతని కనుబొమల్ని ముడేసింది. ఆ విగ్రహం కాళ్ళదగ్గర యముకలూ, రక్తపు మరకలూ ఉన్నాయి.

"తోడేలు .... తోడేలు ...." గొణుక్కుంటున్నాడు రాజా -

"మరిచిపొయ్యారా దొరా ! మా కులదైవమది. గతంలో మీరొచ్చినప్పుడు చిన్నపిల్ల. ఇప్పుడు బాగా ఎదిగింది ..." చెప్పుకుపోతున్నాడతను.

"విగ్రహం ఎదగడమా ! రాయి ఆకృతిలో ఎదగడమా ?"



ఆలోచనలతో ఉన్న రాజా గుడిసెలోంచి వచ్చిన ఒక కన్నెపిల్లని చూసి మరింత అయోమయంలో పడ్డాడు.

ఆరోజు తాను గెస్టుహౌస్‌కి వస్తుంటే .... దారిలో .... చెట్టుదగ్గర కనిపించిన పిల్ల ఈమే !

"నా బిడ్డదొరా ! దీనిపేరు 'గిన్నా'" పరిచయం చేశాడు బయ్యాంక్.

రాజా ఆశ్చర్యంతో కళ్ళప్పగించి చూస్తూనే ఉన్నాడు. అతనలా తన కూతురికేసి చూడటం 'బయ్యాంక్' కి ఆనందంగా ఉంది. అతను తనకూతుర్ని కోరుకోవడం తన అదృష్టమనుకున్నాడతను.

అప్సరసలాగుంది ఆ పిల్ల !

నిండా పదారేళ్ళుండచ్చు. మిసమిసలాడుతున్న ఛాయ - అసలాగూడెంలో ఇంత అందమైన పిల్ల ఉంటుందని ఊహించలేదు రాజా -

"మోకాళ్ళపైన తొడలు నిండుగా, బలంగా, నగ్నంగా కదులుతున్నాయి. గుండెలక్రింద నగ్నమైన పొట్ట ముడుతలు పడింది. తెల్లటి ముద్దొచ్చే లేత పాదాలు- సుందరమైన వదనం, పెద్ద కళ్ళు ..." కిందకీ పైకీ చూస్తున్నాడు రాజా.

విశాలమైన జుట్టు గాలికి ఎగురుతూంటే, ఒకచేత్తో వెనక్కి సర్దుకుంటూ - రెండోచేత్తో ఏదో అందించిందామె రాజాకి.

ఏదో ద్రవపదార్థం ... బహుశ సారాయి అయ్యుండచ్చు.

ఆమె కళ్ళల్లోకి చూశాడతను. చిలిపి ఊహలు తారాట్లాడు తున్నాయి. మనసుని గిల్లే చిర్నవ్వు ఆ కంటి కొసల తొంగిచూస్తోంది.

సన్నగా నవ్విందామె - చేతిలోని పాత్ర రాజా చేతికందించి తుర్రుమంది లోపలికి. ఈ లోపున బయ్యాంక్ రెండుసార్లు గుడిసెలోపలికి పోయొచ్చాడు.

తండ్రి అలాలోపలికి వెళ్ళడంతో గిన్నా ఆనందానికి అవధుల్లేవు. తాను రాజాతో కలియడానికి తండ్రి అంగీకరిస్తాడన్న మాట -

బయ్యాంక్ మళ్ళీ గుడిసెలోకి రాగానే ఆమె మరోపాత్రతో ఏదో ఘనపదార్థం తీసుకొచ్చింది. రాజా ఎదురుగా మోకాళ్ళపై కూర్చుని, తన కుడిచేతి చూపుడువేలుతో అదురుతున్న రాజా క్రింది పెదాన్ని తాకిందామె - "దొరా !" చిన్న మూలుగు ఆమె గొంతులో !

ఉలిక్కిపడి వెనక్కి జరిగాడతను -

గుడిసెలోనుండి వచ్చిన 'బయ్యాంక్' పెదాల చిర్నవ్వు !

అదేసమయంలో రాజాకు 'పదిగజాల దూరంలో ఓ చెట్టునుండి దభేల్న దూకిందో 'ఆకారం'-

ఒళ్ళు ఝల్లుమంది - రాజాకి - ఆత్మరక్షణ కోసమన్నట్లుగా ఊహించనంత వేగంగా రివాల్వర్‌తీసి గాలిలోకి పేల్చాడతను. తానున్న ప్రదేశాన్ని మరిచినట్టు. శత్రువులు తమపై దాడిచేయనున్నట్టు ఉందతని ఆలోచన. ఆ దూకిన వ్యక్తి

గూడెంవాడే. ఏదో జంతువుని వేటాడి తెచ్చాడు.

కానీ, రివాల్వర్ శబ్దానికి పెద్దగా అరుచుకుంటూ మళ్ళీ చెట్టెక్కేశాడతను. అల్లుకొనున్న కొమ్మల మధ్యనించి మెడ బైటకిపెట్టి భయంగా - భయంకరంగా చూస్తూన్నాడతను.

తాను రివాల్వర్ పేల్చడంద్వారా తప్పు చేశానని గ్రహించిన రాజా... పక్కనున్న 'బయ్యాంక్'ని చూసి 'సారీ' అన్నాడు. అప్పటికే బయ్యాంక్, గిన్నాని రెక్కపుచ్చుకుని లోపలికి గెంటేశాడు. అతని కళ్ళల్లో నిప్పులున్నాయి. తీవ్రంగా, కోపంగా చూస్తున్నాడతను.

ఆ భయపడిన వ్యక్తి అరిచిన అరుపుకి గూడెంవాళ్ళు అందరూ వచ్చేశారు, చేత ఆయుధాలతో...

రెండు నిమిషాలు నిశ్శబ్దం -

'పోండందరూ' అరిచాడు బయ్యాంక్ - ఆ వెనుకే తనూ గుడిసెలోకిపోయి తలుపులు మూసేశాడు -

రాజాకి అయోమయమైంది. ఏంచెయ్యడానికీ తోచలేదు. "బయ్యాంక్! సారీ సారీ..." అన్నాడతను.

కానీ, అతన్ని వినిపించుకునే వాళ్ళులేరు. అతను శశి తమ్ముడు అవడంవల్ల బతికి పోయాడుగానీ, లేకుంటే ఈ పాటికి రాజాని చంపి, తమ దైవం 'తోడేలు'కి నైవేద్యం చేసేవారే.

ఆ ప్రాంతమంతా నిశ్శబ్దం -!

ఎవ్వరూ కంటికి కనబడటం లేదు.

రాజా మెల్లిగా లేచిజీపు దగ్గరికి నడిచాడు. ఈఅడవులనుండి శాశత్వంగా నగరానికి వెళ్ళిపోతున్నానని చెప్పడానికి వచ్చిన రాజా తిరుగు మొఖం పట్టాడు -

## 16

గంతల దారిలో జీపు పరుగెడుతోంది -

ఆలోచనలతో ఉన్నరాజా దృష్టి డ్రైవింగ్ మీద పూర్తిగాలేదు. ఈ అడవులని వదిలివెళ్ళిపోవడమే ఒక బాధాకరమైన విషయమైతే - ఈగూడెం వాళ్ళకి తన అన్నగారి మీదున్న గౌరవాభిమానాలని కూడా పోగొట్టానే - అనే బాధ కూడా తోడయింద తనికి.

దారి పక్కనే చిన్న చిన్న రాళ్ళు, గుట్టలూ, బండలూ వున్నాయి-స్పీడుగా పోతున్న జీపు సడన్ బ్రేకుకి బేలన్స్ తప్పి దారిపక్కనున్న ఒక బండరాయిని గుద్దింది

చెంగున దూకాడు రాజా -

"అంత జాగ్రత్తగా బ్రేక్స్ వేయబట్టిగానీ - లేకపోతే చచ్చిపోను..." అనుకున్నాడతను.



అంత శబ్దానికి కూడా వెనుదిరగలేదా ఆకారం: రోడ్డుని అడ్డంగా, అటువేపు మొహం చేసుకుని నిలబడుంది! ఆమె స్త్రీ అని వస్త్రధారణ బట్టి తెలుస్తూనే ఉంది.

దగ్గరగా వెళ్ళాడు రాజా - మీద చేయి వేయబోయి ఆగిపోయాడు -"ఏయ్... ఏయ్ ఎవర్నువ్?"

మెల్లిగా ఇటు తిరిగిందామె - ఆమె 'గిన్నా' -!

అతని ప్రయత్నాన్ని గ్రహించినట్టుంది - నిశ్చలంగా చూస్తోంది.

క్షణమాగి - ఎందుకలా చూస్తున్నావ్? నేనే! అందామె.

తనను చంపమని ఆమెను పంపారేమోననే అనుమానంతో అతని చేయి డాగర్ మీద పడింది.

"నువ్వే! అవును నువ్వే! కానీ ఎలా ఇంత వేగంగా వచ్చావ్? ఎందుకొచ్చావ్? నా జీప్‌కి అడ్డంగా ఎందుకు నిలబడ్డావ్?"

"చచ్చిపోదామనే వచ్చాను. ప్రాణాలకు తెగించే నీ దారికి అడ్డంగా నిలబడ్డాను" గలగల నవ్వుతోందామె -

"నీకోసమే వచ్చాను..." చిలిపిగా చూసిందామె.

ఆరోజు ఆమె కన్పించి - నవ్వి - మాయమయినప్పుడే తనపై ఆమెకున్న 'వాంఛ'ను గ్రహించాడతను. గూడెంలో తనకెదురుగా కూర్చుని తనమీద చెయ్యేసి తమకంగా 'దొరా' అని పిలిచినప్పుడే ఆ విషయం మరోసారి రుజువయింది. ఇప్పుడిలా రావడంతో ఆమె మాటలపై నమ్మకం కుదిరి అతనిచేయి యథాస్థానానికి వచ్చింది.

కానీ వాళ్ళ ఆచారం ప్రకారం —

"గూడెంలో ఏ స్త్రీ అయినా ఏ పరాయి పురుషుడితోనైనా రమించవచ్చు. కానీ, అందుకు నాయకుడి ఇష్టం ఉండాలి. అలాకాక, నాయకునికి తెలియకుండాగానీ నాయకునికి ఇష్టం లేనప్పుడుగానీ వారు అలా చేయకూడదు. ఒకవేళ చేస్తే ఆ స్త్రీని చంపి తమ దైవంకి నైవేద్యం చేస్తారు వాళ్ళు. పురుషుణ్ణిమాత్రం ఏమీ అనరు" అది వారి ఆచారం.

ఆ విషయాన్నే తలుస్తున్న రాజా చూపులు నలువైపులా చూస్తున్నాయి.

"నేనిక్కడికి రావడం మా అయ్యకికూడా తెలీదు, ఇష్టంకూడా లేదు. కానీ, మా అయ్యకే తెలియకుండా నీకోసం వచ్చానంటే ప్రాణాల్నిసైతం లెక్కచేయలేదని నీకు తెలిసే ఉంటుంది. ఆ ప్రాణాలు నీ చేతుల్లోనే పోవాలని - నీ బతుకికి అడ్డం వచ్చాను." ఆమె మాటల్లో తనపైగల స్వచ్ఛమైన ప్రేమ స్పష్టంగా కనిపిస్తోందతనికి.

"కానీ నువ్వు నన్ను చంపలేకపోయావు. చివరిగా నా కోర్కెనైనా తీర్చి నాకు ఆనందాన్ని ఇవ్వు... నవ్వుతూ చచ్చేలా చేయి..."

ఒక పురుషుడితో కామాన్ని పంచుకోడానికి ఆమె ప్రాణాల్నేమాత్రం లెక్క చేయడంలేదంటే - అతన్ని ఎంతగా మోహిస్తోందో!

ఏదో చెప్దామని నోరు తెరవబోయాడతను.

"దొరా! అలా చూస్తున్నావేం? నేనై వచ్చానని తక్కువై పోయ్యానా? నా మనసుమీద నమ్మకంలేదా? సర్లే ... నా చావేదో నే చూసుకుంటా ..." కదిలిందామె. మళ్ళీ ఆగి అతని పాదాలవంకచూసి, చటుక్కున వంగుని ఆ పాదాల్ని స్పృశించింది. ఆమె కన్నీళ్ళు నేల జారాయి.

"శశి మరణం విషయంలో ఈ గూడెంవాళ్ళపై తన అనుమానాన్ని తీర్చుకో డానికి ఈమెని ఉపయోగించుకుంటే ....?" అనే ఆలోచన కలిగిందతనికి.

"గిన్నా!" అరిచాడు.

గిరుక్కున వెనుదిరిగిందామె. వేగంగా అతని దరికొచ్చేసింది.

నవ్వాడతను -

ఆ నడిదారిలో అతన్ని గట్టిగా వాటేసుకుందామె.

గిన్నాని అనుభవించకుండా తన పని చేసుకుందామనుంది అతనికి. అతనికి నిజంగా ఆమె శరీరంమీద వాంఛ లేదు.

"గిన్నా నువ్వంటే నాకెంతో యిష్టం -"

ఆ మాటకే అతని మొహాన్ని తన అరచేతులతో దగ్గరగా లాక్కుని ముద్దులతో ముంచెత్తిందామె.

"కానీ ఇలా నడిదారిలో మనం కలసి మాట్లాడుకోవడం ఎవరైనాచూస్తే నిన్ను ప్రాణాలతో వదిలిపెట్టరు..."

ఆమె మధ్యలోనే అందుకుంది. "మీకేంకాదు దొరా.... నన్ను చంపుతారు... చంపనీ!"

"ఎంత పిచ్చిదానవు గిన్నా! నాలో ప్రాణం ఉండగా నీమీద చేయి వేయ నివ్వను. కానీ ఒక్కమాట! ఇలా పగటిపూట కాకుండా ఏ రాత్రిపూటో అయితే తీరిగ్గా మాట్లాడుకోవచ్చుననీ...."

"ఓ అలాగే! అలా అయితే వచ్చే పున్నమి రాత్రికే కలుద్దాం. హాయిగా చందమామ వెలుగులో .... అది నాకెంత యిష్టమో!" కన్నెమనసు కోరికని బయట పెట్టింది.

## 17

భావన, ప్రత్యూష. కరుణప్రియ తల్లిదండ్రుల్ని వెంటపెట్టుకుని వచ్చారు. ఏడుపులతో మ్రోగిపోయిందా గెస్ట్‌హౌస్. ఎవర్ని ఎవరూ ఓదార్చే స్థితిలో లేరు.

రాజా బెంబేలెత్తి పోయాడు.

ఈ అడవులనీ, బిజినెస్‌నీ వదిలి పెట్టేస్తానని రాజా చెప్పిన తర్వాత కొంచం చక్కపడ్డారు వాళ్ళు.

అన్నయ్య ఎలా చనిపోయిందీ తెలుసుకుంటేగానీ ఆ గెస్ట్‌హౌస్‌ను వదలడానికి



రాజాకి ఇష్టంలేదు.

జయదాసుగారు పనివాళ్ళతో కొంచెం కొంచెంగా సామాన్లు నగరానికి పంపిం చేస్తున్నారు -

ఫైటర్‌బేబీ నగరంలో పని ఉందనీ, కరుణప్రియకు సాయంగా ఉండటానికి అందరూ వచ్చారు కదా అనే ఉద్దేశంలో వెళ్ళిపోయింది. జంతువుల చేతుల్లోనే శశి చనిపోయాడని బేబీకి గట్టి నమ్మకం - అంతగా అయితే నగరానికి వచ్చాక ఆ విషయం చూసుకోవచ్చులే అని సర్ది చెప్పింది రాజాకు.

జస్వంత్, రంజిత్‌ల పైన రాజాకి అనుమానం తగ్గింది - అదేవిధంగా 'బందీల ఖ్రి' గూడెం ప్రజలమీద అనుమానం ఎక్కువైంది రాజాకి.

ఆ అనుమానం కాస్తా కసిలాగా, పగలాగ మారింది.

ఎట్టి పరిస్థితిల్లోనూ గిన్నా ద్వారా ఏదో కొంతయినా సమాచారం రాబట్టాలని అతని ప్రయత్నం -

రాబోయే పున్నమి రాత్రి గురించి ఆత్రంగా ఎదురు చూస్తున్నాడతను.

పున్నమి దగ్గరవుతోంది.

ఏ రోజయినా సరే, ఎట్టి పరిస్థితుల్లోనైనా సరే

తూరుపు తెల్లవారేవరకూ ఏ ఒక్కరూ గెస్ట్‌హౌస్ తలుపులుతీసి బయటకు రాకూడదని అందరికీ చెప్పాడతను.

అదేవిధంగా ఒకవేళ తాను ఏరాత్రి అయినా గెస్ట్‌హౌస్ దాటి బైటకు వెళ్తే తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ పరోక్షంగా చెప్పాడు రాజా. "అయిదుసార్లు ఒకేవిధంగా తలుపుమీద శబ్దం చేసేవరకూ తలుపులు తీయవద్దని" కరుణప్రియకుకూడా చెప్పా డతను.

"ఈయనెందుకు బైటికెళ్తార్లే" అనే ఉద్దేశంతో ఆ విషయాన్ని పెద్దగా పట్టించు కోలేదామె.

రంగాని ఒంటరిగా పిలిచి తను ఏదో ఒకరోజు బైటకి వెళ్ళాల్సి వస్తుందనీ - అలా వెళ్ళిన పక్షంలో అతని గదిలోనుండే బయటకు వెళ్తాననీ - ఆ స్థితిలో కరుణ ప్రియను జాగ్రత్తగా చూడమనీ మరీ మరీ చెప్పాడు. రంగామీద ఎనలేని నమ్మకం అతనికుంది.

తనూ ఎదురు చూస్తున్న ఆరోజు వచ్చింది —

ఆరోజే పూర్ణిమ —

ఆరోజుకి సరిగ్గా నెలరోజుల క్రితం - గత పౌర్ణమి రోజునే శశి చనిపోయాడు.

ఆరోజు రాజా చేసే ప్రయత్నం - గిన్నాద్వారాగానీ మరేవిధంగాగానీ సమా చారం రాబట్టాలనే ప్రయత్నం ఆఖరిది. ఆ మర్నాడే రాజా నగరానికి ప్రయాణం అవుదామనుకుంటున్నాడు. ఆ మర్నాటినుంచీ ఈ బిజినెస్సంతా వేరొకళ్ళ పరమౌ తుంది!

చీకటి పడుతూండగానే భోజనం చేసేసి బెడ్‌రూమ్ చేరుకున్నాడు రాజా. కరుణప్రియను రమ్మని కంటితో సైగచేశాడు.

పైకి ఎంత సిగ్గుగాఉండి రానని మొండికేసినా, అతనంత ప్రేమగా పిలిచేసరికి మరో పదినిమిషాలకే కరుణప్రియకూడా మెల్లగా బెడ్‌రూమ్‌కి చేరుకుంది.

సిగ్గులన్నీ బరువులై .... అడుగులు వడియై కరుణప్రియ బెడ్‌దగ్గరకు చేరుకునేసరికి - మరో అయిదు నిమిషాలయింది.

వీలయినంత త్వరగా ఆమెని నిద్ర పుచ్చాలనేది రాజా కోరిక ! అతని కౌగిట్లో చల్లారిన గోదారై ఒదిగి పోవాలని ఆమె మనసు !

తలుపులు మూసేశాడతను -

ఆమెను పసిపాపలా రెండు చేతుల్లో ఎత్తుకొని బెడ్‌పై పడుకోబెట్టాడు.

అతని లాలనలో ఆమెకి ప్రతిరాత్రీ మొదటి రాత్రే ! సిగ్గుతో ఆమె రెండోవేపు దొర్లింది - అలా దొర్లడంలో ఆమెపైట వున్నచోటనే ఉండిపోయింది -

ఎత్తైన వక్షోజాలు - గమ్మత్తయిన ఆ ముడతలు పడ్డ నడుం మత్తుగా-అతన్ని ఆహ్వానిస్తున్నమల్లెల నవ్వులు !

కాలం తెలియనంతసేపు వారిరువురూ కట్టలు తెంచుకున్న సెలయేళ్ళ-శృంగార రాస తరంగిణిలో - ఆనందపు వాహిని ఉత్తుంగ తరంగాల నడుమ -తీరే కోర్కెల చిరు పడవల్లా .... ఎగిసి పడే కెరటాల్లా తీరంవేపు - మళ్ళీ అంతేవేగంగా సాగర గర్భానికి .... అలా ... అలా .... అలా !

స్వర్గ సుఖాలనుభవించారు -

దాదాపు పది గంటలు కావస్తుండగా మత్తుగా, హాయిగా, అమాయికంగా - పెదవులపై చెరగని సన్నని నవ్వు - మూసిన కళ్ళల్లో కదిలే స్వప్నాలకి చెక్కిళ్ళ కెక్కి నిక్కి చూస్తున్న సిగ్గులు !

"కరుణప్రియ నిద్రలోనూ ఎంతందంగా ఉంది. అనుకోక తప్పలేదతనికి

18

ఆదే సమయంలో

అక్కడ

గిన్నా - !

తలార స్నానం చేసింది - సాంబ్రాణి పొగని ఒళ్ళంతా పట్టించుకుంటోంది. తనకు నచ్చిన వస్త్రాల్ని ధరించింది.

స్నానం చేసిన కన్నెపిల్ల శిరోజాలని అఘ్రాణిస్తే వచ్చే గమ్మత్తైన మత్తుకి, ఆ సాంబ్రాణి పొగ జోడిస్తే ఎంత మత్తుగా ఉంటుందో ఆమెకు తెలియక పోయినా.... ఆమె ఆనందంలో ఎన్నో అలంకరణలు చేసుకోవాలో అన్నీ చేసుకుంటూంది.

గుడిసెలో ఓ మూల ఏదో జంతువు చర్మంపై నిద్రపోతున్నాడు బయ్యాంక్ ! కూతురి సింగారాన్ని చూసీచూడనట్టు చూస్తున్నా -



"మనువు కావలసిన పిల్లకి ఆమాత్రం సింగారాలపై మోజు ఉంటుందిలే అని సర్దిచెప్పుకుని వత్తిగిలి పడుకున్నాడతడు. మరోక్షణానికే అతని 'గురక' ఆ గుడిసెలో మ్రోగసాగింది.

అదే అదనుగా ఆమె గుడిసెలోంచి బైటపడింది. ఆ చుట్టుపక్కల వారికి అలికిడి తెలియకుండా నక్కి నక్కి వచ్చి ఓ చెట్టు ఎక్కేసిందామె. సర్వసాధారణంగా వారి ప్రయాణాలు ఎక్కువ చెట్లమీదనించే సాగుతాయి.

• • • •

ఇక్కడ —

నల్లని ప్యాంటు, నల్లని షర్ట్ ధరించిన రాజా, ఒక రివాల్వర్‌నీ, ఒక డాగర్‌నీ నడుంలో అమర్చుకున్నాడు.

అన్నిరకాలైన జాగ్రత్తలూ తీసుకున్నాడతను.

భావన, ప్రత్యూష పడుకున్న రూమ్‌కీ, రాజా బెడ్‌రూమ్‌కి మధ్య ఒక తలుపు ఉంది. ఆ తలుపులు తెరిచి ఉంచాడు. అటునుండి రంగా రూమ్‌లోకి దారిఉంది. అక్కడికివెళ్ళి రంగాతో తాను బైటకి వెళ్తున్నాననీ, జాగ్రత్తగా కాపలా కాయమనీ మరీ మరీ చెప్పి బైటకి బయలుదేరాడు.

తన కారునీ, జీపునీ గూడెంవాళ్ళు గుర్తుపడతారనే ఉద్దేశంతో కరుణప్రియ తీసుకొచ్చిన నలుపు అంబాసిడర్ మార్క్-ఫోర్ కారు తీసుకుని బయలుదేరి వచ్చేశాడు రాజా —

రంగా గేటుని నిశ్శబ్దంగా మూసేసి వచ్చి తన గదిలోకి వెళ్ళిపోయాడు.

ఆ ప్రదేశం వచ్చేసింది -

గిన్నా, రాజా కలుసుకుందామనుకున్న ప్రదేశం అదే. విశాలంగా ఉందా ప్రదేశం. ఒక పెద్ద బండరాయి పక్కగా కారుని పోనిచ్చాడు.

వెన్నెల పుచ్చపువ్వులాగుంది -

అతనాప్రదేశానికి చేరుకునేసరికి గిన్నా కారుకి అడ్డంగా నిలబడి ఉంది. మళ్ళీ అప్పటిలాగే అటువేపు మొహంచేసి నిలబడుందామె, వెనుకగానే ఆమె చాలా ఆకర్షణీయంగా ఉంది.

ఈసారి అతను హారను మ్రోగించలేదు. అంత సడన్‌గా బ్రేకులూ వేయలేదు చిరాకుగా దిగలేదు. మెల్లగా తిరిగ్గావెళ్ళి ఆమెను సమీపించాడు. ఆమెమీద చేయివేయడానికి ఏమాత్రం సంకోచించలేదతను.

మెల్లగా చేయి వేశాడు -

అంతే !

గిర్రున తిరిగిందామె.

సెకను కూడా ఆలోచించకుండా తనకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని, తన కోరిక మన్నించి, తనను మనసారా అనుభవించడానికి, తాను కోరిన సమయానికి

వచ్చిన రాజాని అమాంతం వాటేసుకుందామె.

అన్నిటినీమించి తనలో ఎప్పట్నుంచో మొగ్గ దొడిగిఉన్న యవ్వన కోర్కెలు పులకించబోతున్నాయనే ఆనందంతో ఆమెలో ఎంతో హుషారుని కలిగించింది - ఆమె మనసు కళ్ళెంలేని గుర్రమయింది.

ఆ సంతోషంలో ఆమె అమాంతం అతన్ని మళ్ళీ కౌగలించుకుని, అతని మొగమంతా ముద్దులతో ముంచెత్తింది.

క్రమంగా రెండు చేతులతోనూ అతన్ని జుట్టుపట్టుకుని ముందుకి వంచి - కాలి బ్రొటన వేళ్ళమీద పైకిలేచి ఠక్కున అతని బుగ్గ కొరికింది.

సర్రున మండిందతనికి 'ఇదెక్కడి జంతువురా బాబూ!' అనిపించింది-ఆమె ముద్దులని పొందడానికి, ఆమె శరీరాన్ని అనుభవించడానికి ఏ మాత్రం ఇష్టంలేదతనికి అందువల్లనే ఆమె అంతగా తనలో అల్లుకు పోతున్నప్పటికీ అతని మనసునే అనుసరిస్తున్న అతని శరీరం - అచేతనంగానే ఉండిపోయింది.

మత్తెక్కిన కళ్ళతో, చిలిపిగా చూస్తోందామె.

తన స్తబ్ధప్రవర్తనకే ఆమె అలా చూస్తూందేమోనని తత్తర పడిన రాజా, గభాల్న రెండుచేతులతోనూ ఆమె నడుంచుట్టూ పట్టుకుని మరింత దగ్గరగా లాక్కున్నాడు—

మనస్ఫూర్తిగా, శరీరాన్నంతా అతనిముందు పాన్పులా పరిచి స్వర్గం చేరుకోవాలనుందామెకి. రాజాకూడా సహకరిస్తేగానీ అది సాధ్యం కాదని గ్రహించిందామె.

ఆ ఆలోచన రాగానే తన ఛాతిచుట్టూ కట్టుకున్న సన్నని నారతో కట్టిన అల్లికని టుప్న త్రెంచేసిందామె.

ఆబగా ఉందామె - ఆతృతగా ఉందామెకి!

అనుభవించని ఆనందాన్ని ఆక్షణంలోనే వశం చేసుకోవాలనుందామెకి. మరు క్షణంలో తాను బ్రతికుంటానో, ఉండనో బ్రతికుండగానే ఆనందాన్ని జుర్రుకోవాలి అనుభవాల సరస్సున మునకలేయాలని - అందుకే ఆతన్ని ఆత్రుత పరుస్తోందామె.

అదే సమయంలో రాజాకి ఆమె బ్రతుకుమీదే ఆలోచన -

"పాపం! పిచ్చిపిల్ల!! అనుకున్నాడతను.

ఆమెని కదిలించి, మాట్లాడించాలనే ఆలోచన ఒక పక్క —

ఎన్నోసార్లు ఆమెను మాట్లాడించడానికి ప్రయత్నించాడు. ఆమె అతని మాటలని వినేస్థితిలో లేదు. మాట్లాడే అవకాశమూ ఇయ్యడంలేదు.

అక్కడినుండి కదిలించి, కారులో కూర్చొబెట్టి మాట్లాడించాలనుంది ఆతనికి. కానీ ఆమె వినదాయె, విన్పించుకోదాయె. ఆ ఉద్రేకం తగ్గితేగానీ ఆమె పలకదని గ్రహించాడు రాజా —

ఆమెను ముట్టుకోనున్న చేతులతో మరింత వడిసిపట్టి కారుదగ్గరకి నడిచాడు.



రాజా ప్రతిచర్యతో ఆమె ఈ లోకాన్నే వదిలేసింది. ఆమెదోలోకం-అక్కడ ఆమె రాణీ రతీదేవి!

కారు బాక్‌సీట్లో ఆమె కూర్చోలేదు. పడుకొనుంది. ఆమె చేతులురెండూ రాజాచుట్టూ ముడేసుకున్నాయి.

సీట్లోకి చేరగానే ఆత్రంగా అతన్ని పైకిలాక్కుందామె.

రాజాకి ఆమెను కల్మషపర్చటం ఏమాత్రం మనస్కరించడంలేదు. అలాచేస్తే కరుణప్రియకు అన్యాయం చేసినట్టవుతుందనీ, గిన్నా జీవితాన్ని కబళించినట్టవుతుందనీ అతను కలవర పడుతున్నాడు.

ఆనందసాగరపు ఉవ్వెత్తుటలలమధ్య పయనిస్తున్న అతి చిన్న పడవ కదలిక వారిలో మొదలయింది.

ఉద్రేకపు జలపాతాలు పొంగి పొర్లుతున్నాయి. శ్వాశలు బరువయ్యాయి.

సరిగ్గా ఆదేక్షణంలో ...

దూరంగా ...

కలకలం...

అరుపులు ...

గోలగోల ....

గో......ల...!

ఎవరో గుంపులు గుంపులుగా అరుస్తున్నట్టు శబ్దం! అంతా పరుగులెత్తు కొస్తున్నట్టు శబ్దం ... గోల!

రాజాకి నరాలన్ని ఒక్కసారి ఎలర్ట్ అయ్యాయి - !

మెదడు చురుగ్గా పనిచేసిందో సెకను!

చెవులురిక్కించి విన్నాడు - "అవును వాళ్ళే!"

"బందీల బర్రి గూడెం వాళ్ళు!"

ఒక్కసారి గుండె ఆగి మళ్ళీ హెచ్చు వేగంతో కొట్టుకోడం మొదలెట్టింది.

గిన్నా గుడిసెలో కనబడక పోయే సరికి "బయ్యాంక్" కొంత మందిని వెంటేసుకొని ఆమెను వెతుకుతూ వస్తున్నాడు!

గిన్నా రాజా మీద మనసు పడిందనీ, వెళ్తే అతని దగ్గరకే వెళ్తుందానీ 'బయ్యంక్' నమ్మకం - అందుకే వాళ్ళు గెస్ట్‌హౌస్ కేసే వస్తున్నారు.

"అయితే ... అయితే...,తామిద్దరినీ ఇప్పుడు వాళ్ళు పట్టుకోడానికే వస్తున్నారన్నమాట!"

ఆ ఆలోచనరాగానే ఒక్కసారి తలవిదిల్చాడతను -

"తాను అర్జెంటుగా తప్పించుకోవాలి - తామిద్దరూ కలిసి వారికి దొరకకూడదు. కానీ అదిసాధ్యమయే పనేనా? మరికాదో?"

ఆరూము తలుపులు దగ్గరగా వేసున్నాయి - మధ్యలో చిన్న సందు!

ఆ రూమ్ భావన, ప్రత్యూషల బెడ్స్ ఉన్న రూమ్.

"ఆ తలుపులు ఎందుకు తీసి ఉన్నాయ్ -

ఈ రూములో భార్యాభర్తలు ఉన్నప్పుడు ఆ తలుపు తెరిచి ఉంచరా? అంటే... అంటే... ఆ తలుపులు ఇప్పుడిప్పుడే తెరుచుకున్నాయన్నమాట!

రాజా అటే వెళ్ళి ఉండచ్చు!

ఆ రూమ్‌లోకే వెళ్ళుంటాడు. అవును అన్ని తలుపులూ లోపల వేసే గడియలు పెట్టిఉన్నాయి కాబట్టి .... కాబట్టి .... రాజా ఆ రూమ్‌లోకి వెళ్ళి ...!

"ఒకవేళ ...!"

అనుమానం మనిషికి శత్రువు. అందునా ఆడదానికైతే అది నిత్యం మెడలో వ్రేలాడే పదునెక్కిన శూలం. అడుగడుక్కీ గుండెల్లో గుచ్చుకుని, విపరీతమైన మనోక్షోభను గురిచేస్తూనే ఉంటుంది. అసలు ఆడదానికి అదే భయంకరమైన అనారోగ్యం - రోగం! అనుమానానికి మందేలేదు. దాన్ని అరికట్టడానికి ఆయుధమే లేదు!

అటువంటి భయంకరమైన అనుమానం ఆ సెకనులోనే కరుణప్రియ సంస్కారాన్ని, వ్యక్తిత్వాన్ని నిలువునా చీల్చేసింది.

అటే కదిలిందామె.

ఎలుకను పట్టుకోడానికి ప్రయత్నించే గండుపిల్లిలా పాదంలోని మాంసముండే భాగాన్నే నేలపై మోపుతూ, మెల్లగా .... మెల్లమెల్లగా అడుగులేసిందారూమ్‌వరకూ!

చీర కుచ్చిళ్ళు ఎత్తి పట్టుకుని అలానే నిలబడింది!

అలికిడిలేదు!

అంతా నిశ్శబ్దం -!

ఆ నిశ్శబ్దం మధ్యలో దీర్ఘంగా వినవస్తున్న శ్వాశల చప్పుడు.

తన సమక్షంలోనే ఘోరాతి ఘోరం జరిగిపోతుందన్నమాట!

అణువణువునా ఆవేశం పెరిగిపోతుందామెకు.

గుమ్మం పక్కగా నుంచోంది చాలాసేపు -

అలికిడిలో మార్పులేదు!

డిమ్‌లైట్ కాంతిలో ఆ రూములోపలంతా స్పష్టంగా కనిపిస్తోందామెకు.

మెడవంచి ముందుకు చూసిందామె.

తలుపులు కొద్దిగా తప్పించింది.

కొంచెం ఎడంగా వేసుంది ఓ డబుల్ కాట్‌బెడ్!

మరో అడుగు ముందుకేసిందామె.

ఒక్క అంగలో తలుపులు తెరవడం, వోయి స్విచ్ బోర్డుమీద ఆమె చేయి పడటం జరిగిపోయింది.

ట్యూబ్ లైట్ వెలిగింది.



తెల్లని కాంతి ఆ రూమంతా పరుచుకుంది.

సిగ్గొచ్చి అహాన్ని 'చెళ్ళున' చెంపన చరిచినట్టయిందామెకి

ఆ దెబ్బకి అనుమానం పటాపంచలైంది.

అదమరచి నిద్రపోతున్నారు - భావన, ప్రత్యూష!

తన అనుమానానికి తనే తల బద్దలు కొట్టుకోవాలనిపించిందామెకి.

అతితెలివితో ఎక్కడో ఏదో ఉందని ఊహించి, అనక సత్యాన్ని గ్రహించిన ఎవరి పరిస్థితి అయినా అలానే ఉంటుంది.

ఈ సంస్కారవంతుల్నా తను అనుమానించింది.

తనను అత్యంత ప్రేమగా, ప్రాణానికి ప్రాణంగా చూసుకునే తనభర్తనాతను అనుమానించింది?

ఛీ ...! వీళ్ళ సంస్కారముందు, ఆయన వ్యక్తిత్వంముందూ తనెంత? తన సంస్కారమెంత? తన వ్యక్తిత్వమెంత!

పశ్చాత్తాపంతో కర్తవ్యం మరిచిపోయేలా అందామె.

తప్పుచేసినప్పుడు పశ్చాత్తాపపడితే, పరిహారం జరిగిపోయిందనేగుణం మనిషికో పెద్ద ప్లస్ పాయింట్. ఎంత వెధవపని చేసినా అనక సీక్రెట్‌గా చెంపలేసుకుంటాడు మానవుడు. ప్రస్తుతం ఈ ప్లస్‌పాయింట్ మన రాజకీయ నాయకులకే ఎక్కువ ఉంటోంది. "దేశాన్ని ఎవడికో బేరం పెట్టెయ్యడం అనక అప్పనపల్లికో, తిరపతికో వెళ్ళి చెంపలేసుకోవడం!"

పదిసెకన్లపాటు ఆ ఆలోచననుంచి తేరుకోలేదు కరుణప్రియ -

బెడ్ పక్కగా వెళ్ళింది.

భావనపై చెయ్యేసి తట్టి లేపిందామె.

కరుణప్రియ పరిస్థితిగురించీ, రాజా పరిస్థితిగురించీ - కరుణప్రియకంటే ఎక్కువ ఆలోచించే మనసున్న పిల్లలు వాళ్ళు - పగలంతా ఆలోచనలతోనే గడిపారేమో! అంత త్వరగా లేవలేక పోయారు.

మరో రెండు మూడు సార్లు తట్టిలేపాక, లేచారు వాళ్ళు -

వణుకుతున్న గుండెతో చెప్పింది కరుణప్రియ అసలు విషయం.

ఒకే క్షణం తల తిరిగినట్టనిపించింది వాళ్ళకి - వెంటనే తేరుకున్నారు.

"మరేం చేద్దాం ఇప్పుడు?" ఆదుర్దాగా అడిగింది భావన -

"ముందు లోపలంతా చూద్దాం -" అంది ప్రత్యూష.

"ఈ రూమ్ నుండి మా రూమ్‌లోకి తప్ప మిగత తలుపులన్నీ మూసేసి ఉన్నాయి కదా! మరి ఎటెళ్ళి ఉండచ్చు?" చుట్టూ ఉన్న తలుపులను చూస్తూ అంది కరుణప్రియ.

"మళ్ళీ ఆమెకి సన్నని వణుకు మొదలయింది.

"లేదు! అన్ని తలుపులూ లోపల గడియలెట్టి ఉండకపోవచ్చు. ఏదో ఒక తలుపైనా బైట గొళ్ళెం పెట్టి ఉంటుంది. పదండి చూద్దాం." భావన కదిలింది.

వెంటనే ముగ్గురూ మూడు తలుపుల దగ్గరకూ వెళ్ళారు, మెయిన్ గేటు వేపు ఓ తలుపు, రంగారూమ్ వేపుకే ఓ తలుపు. హాలులోకి ఓ తలుపు కరుణప్రియ బెడ్ రూమ్‌వేపు మరో తలుపూ మొత్తం నాల్గువేపులా తలుపులున్నాయి. రంగా గది వేపుకి ఉన్న తలుపు బైట గొళ్ళెం పెట్టి ఉంది.

గట్టిగా కొట్టబోయింది ఆ తలుపుమీద కరుణప్రియ.

గభాల్న చేయిపట్టి ఆపు జేసింది భావన. కరుణప్రియకి ఆమె ప్రవర్తనకి ఆశ్చర్యమేసింది.

"ఇప్పుడు ఎవర్నీ లేపడానికి ప్రయత్నించవద్దు. ఆ తలుపులుకూడా లోపల వేపున గడియపెట్టి, అందామె.

ప్రత్యూష అలానే చూస్తోంది.

తానే ఆ తలుపులు గడియ పెట్టేసింది శబ్దంకాకుండా.

"ఆ రూమ్‌లోకి పోదాం పదండి" బెడ్‌రూమ్‌లోకి నడిచారు వాళ్ళు.

బెడ్‌మీద కూర్చుని వాళ్ళని కూడా పక్కన కూర్చోమని సౌజ్ఞ చేసింది కరుణప్రియ.

స్వరం తగ్గించి మెల్లగా మొదలు పెట్టింది—

"శశిగారు ఎలా చనిపోయిందీ ఇప్పటికీ మనకి ఎవరికీ తెలియదు. మనవాళ్ళ ల్లోనే ప్రమాదకరమైన మనుషులెవరో ఉన్నారని రాజాకూడా అనుమానిస్తున్నాడు. వాళ్ళెవరో కనుక్కోవాలనే ప్రయత్నంలోనే బైటకి వెళ్ళివుంటాడు. లేకపోతే రాజాకి ఈ టైంలో అతిరహస్యంగా, ఎంతో ప్లాన్డ్‌గా బైటకివెళ్ళే అవసరం లేదు ..."

కరుణప్రియ, ప్రత్యూషలు ఊపిరి పీల్చుకోవడం మానేశారు. మళ్ళీ చెప్పడం మొదలెట్టింది భావన -

"అంత ప్లాన్డ్‌గా వెళ్ళినప్పుడు ఆత్మరక్షణకోసం తక్కువశ్రద్ధ తీసుకునేరకం కాదు, మనరాజా. కాబట్టి మనం అందర్నీ లేపి, అల్లరిచేసి, రాజాప్లాన్‌ని పాడుచేసి, ఫ్లాప్ అయ్యేలా చేయడంకంటే, కొంతసేపు వెయిట్ చేయడం ఎంతైనా మంచిది" చెప్పిందామె.

"మరి తలుపులు ఎందుకు మూసేశాం?" అడిగింది ప్రత్యూష.

"ఈలోగా ఎవరైనా ఇక్కడ రాజా లేడని తెలుసుకుని, మనకి హానిచేయడానికి రాకుండా, మన ఆత్మరక్షణకోసం అన్నమాట!"

"ఒకవేళ రాజా వస్తే .... ఎలావస్తాడు లోపలికి?"

"ఆఁ! నాతో చెప్పాడు. ఒకవేళ ఎప్పుడైనా తాను బైటకి వెళ్ళినప్పుడు ఒక విధంగా అయిదుసార్లు తలుపుమీద శబ్దంచేసేవరకూ తెరవవద్దని చెప్పారు."

"కరెక్ట్! చూశావా నే గెస్ చేసింది నిజమన్నమాట! తాను బైటకి ఇంత



ప్లాన్ చేసుకుని వెళ్ళారన్నమాట. అందువల్ల మనజాగ్రత్తలో మనముందాం" తేల్చి చెప్పేసింది భావన.

ఎంత ధైర్యవంతురాలయినా ఆమెకూడా ఓ ఆడపిల్లేకదా - మనసులోమాత్రం రాజాగురించి భయపడ్తూనే ఉంది. ఆ ముగ్గురి పరిస్థితీ దాదాపు అలానే ఉంది.

ముగ్గురూ ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని ఉన్నారు. ఒకరికెదురుగా ఒకరు, మోకాళ్ళ చుట్టు చేతులు కట్టుకుని, ఆలోచనలతో, భయంతో, ఆవేదనతో .... కూర్చుని ఉన్నారు.

## 20

గెస్ట్ హౌస్ దగ్గరకి సర్రున దూసుకుంటూ వచ్చింది కారు.

రంగాతో గేటు లోపల వేపు తాళం వేయమని చెప్పాడతను వచ్చేటప్పుడు తెల్లవారేవరకూ గేటు తాళం తెరవరు. "రంగా ఇప్పుడు అదమరచి పడుకుని ఉండచ్చు!"

"ఎలా?"

తానెంత స్పీడుగా డ్రైవ్ చేసుకుంటూ వచ్చినప్పటికీ, ఆ కారు శబ్దానికి, లైట్ల కాంతికి అడ్డదార్లంట పరిగెత్తుకుంటు, తమ వేపు వచ్చేస్తున్నారు గూడెం వాళ్ళు.

"ఇప్పుడెలా?" అదే ప్రశ్న కొన్ని వందలసార్లు రిపీట్ అయిందతని మనస్సులో.

అతి దగ్గరలో గూడెం వాళ్ళు ...!

పక్కన బేలగా కళ్ళప్పగించి చూస్తున్న గిన్నా ...!

"నేచనిపోతూ కూడా నిన్ను ఆరాధనగా చూస్తూనే చనిపోతా! అన్నట్టున్నాయామె చూపుల భాష్యాలు.

అర సెకనులో అతని మెదడు, కంప్యూటర్ కన్నా వేగంగా పనిచేసింది,

తాను లోపలికి గేటు దూకే సమయంలేదు.

గిన్నాను వదిలిపెట్టే మాటే లేదు.

అవును అదొక్కటే మార్గం ...!

ప్రస్తుతానికి అదే చక్కని ఉపాయం!

ఆమె అయోమయంగా చూస్తోంది. భయం భయంగా చూస్తోంది. నోరెండిపోయినట్లు నాలుక తడారిపోయినట్లు బేలగా, నిర్జీవంగా!

అమాంతం ఆమెని ఎత్తుకొని డిక్కీలో పడేశాడు రాజా! ఆ చర్యకి ఆమె దుబ్బున పడింది డిక్కీలో .... కాళ్ళు రెండూ దగ్గరగా లాక్కుంది. ఆమె పైన తాను పడ్తూనే డిక్కీలోపలవైపు లాక్ చేసేశాడు రాజా! దాదాపు మీటరు పొడవు అర మీటరు వెడల్పు అరమీటరు ఎత్తు ఉన్న ఆ డిక్కీలో .... ఆమె .... అతను ....!

బైట కోలాహలం వినిపిస్తోంది.

బాగా దగ్గరగా వచ్చినట్టున్నారు వాళ్ళు.

చుట్టు వెతుకుతున్నారు - అరచేతులతో బలంగా కారుమీద బాదుతున్నారు- బయ్యాంక్ అందర్నీ ఉద్దేశించి అంటున్నాడు-

"అరవకండి - జాగర్తగా చూడండి - తుప్పల్లోనూ పొదల్లోనూ వెతకండి - ఈ బండిదిగి పారిపోయారు వాళ్ళు ...."

గేటు తాళాం వేసి ఉన్నందువల్ల వాళ్ళు లోపలికి వెళ్ళి ఉండరనే ఆలోచన అతనిది.

తలో పక్కకీ పరుగులు తీశారు వాళ్ళు ...

కారుని చాలా పరీక్షగా చూడ్డం మొదలు పెట్టాడు బయ్యాంక్ కారుకింద, సీట్ల కింద ...

"ఎక్కడ దొరికితే అక్కడ నరికెయ్యండి !" అరిచాడు కోపంతో -

అందరి దగ్గర బరిసెలు, గొడ్డళ్ళు, కర్రలు ఉన్నాయి - ఆ చుట్టు పక్కల అడుగడుక్కీ జాగ్రత్తగా వెతుకుతున్నారు వాళ్ళు.

అందులో కొంతమంది కుర్రాళ్ళకి చాలా కోపంగా ఉంది గిన్నామీద. వాళ్ళు ఆమెని మనువాడదామనుకున్నారు, కానీ ఏ ఒక్కరినీ ఇష్టపడలేదామె.

అప్పటి వరకూ ఆమె చిన్నపిల్లలా అడవుల్లోకి సరదాగా తిరగడానికి పోయేది. ఆమె వయసుకి కోర్కెలు రాజాని చూసిన దగ్గర నుండే మొదలయ్యాయి ఇప్పుడామె జీవితమే వాడిపోబోతోంది. బయ్యాంక్ చాలా క్రూరాత్ముడు. కన్న కూతుర్నయినా సరే, తనను ఎదిరించిన వారిని వదిలిపెట్టడు. ఒకవేళ వదిలి పెడితే తాను నాయకుని పదవినుండి వైదొలగాలి. అలాచేసేకంటే ఆత్మాహుతికే సిద్ధపడటం ఉత్తమమని బయ్యాంక్ భావిస్తాడు.

## 21

కరుణప్రియ, భావన, ప్రత్యూష ఆ గోలనిలీలగా వినగలుగుతున్నారు.

కానీ తలుపులు తెరవడానికి వాళ్ళకి ధైర్యంలేదు.

"రాజా బైటకి ఎందుకు వెళ్ళాడు ? వెళ్ళినా అంత రహస్యంగా ఎందుకు వెళ్ళాడు ? తనతో ఒక్క మాట చెప్పినా బాగుండేది కదా ! కరుణప్రియకి ఆలోచనలు ముసురుకుంటున్నాయి.

బైట గోల ఏమిటో భావన గ్రహించలేక పోతోంది.

ప్రత్యూష జ్వరం వచ్చినదానిలా వణికిపోతోంది.

ఇక్కడ - అయిదారు నిమిషాలసేపు ఆ వాతావరణపు పరిస్థితికి, భయానికి, రాజా తేరుకోలేక పోయాడు. గిన్నా మాత్రం వేదాంతిలా చిరునవ్వు నవ్వుతూనే ఉంది రాజావేపు చూస్తూ.

చచ్చిపోతాననే ఆలోచనతప్ప బ్రతుకుతాననే ఆశలేదామెకి ఏ కోశానా. కానీ



తృప్తిగా ఉందామెకి - మరణాన్ని సులువుగా, చిరునవ్వుతో ఆహ్వానిస్తోందామె,

ప్రాణ చింతనలేదు. తీపి తీపి ఆలోచనలులేవు.

కేవలం కామవాంఛవల్లే ప్రాణాన్ని పోగొట్టుకుంటున్నాననే తృప్తి: తనకోరికని మన్నించినందుకు - రాజా సన్నిధిలో ప్రాణాలర్పించాలం టేనే ఆనందంగా ఉందామెకి,

కళ్ళు చెమర్చాయి రాజాకి !

పరోక్షంగా, ప్రత్యక్షంగా కూడా గిన్నా ప్రాణాల్ని తనే బలితీసుకుంటున్న ఫీలింగ్ అతనిది.

బయట కోలాహలం కాస్త తగ్గింది. బయ్యాంక్ ఒక్కడే అక్కడ తారట్లాడుతున్నట్లుగా, మిగిలినవాళ్ళందరూ దూరంగా వెతుకుతున్నట్లుగా స్పష్టంగా తెలుస్తోంది రాజాకి.

ఆ అయిదు నిమిషాలు తామిద్దరూ పడున్న స్థితిని రాజా గమనించలేదు, ఆమెకి ఆ స్థితీ ఆనందంగానే ఉంది.

అణువణువూ ఆమె శరీరాన్ని, అందునా ముప్పావు నగ్న శరీరాన్ని తాకుతూ ఉన్నాడతను.

అమె నునుపైన చెక్కిళ్ళ మీదున్నాయతని పెదాలు, అదురుతూ !

పరీక్షగా ఆమెను, ఆమె పడుండిన స్థితినీ చూశాక సహజంగా ఉద్రిక్తుడయ్యాడతను. మెల్లగా, తనకు తెలియకుండానే తనకోర్కెల బుసలు అతనికి తెలిసొచ్చాయి.

ఆ పరిణామం కోసమే కాచుకొని ఉన్నట్టుగా ఆమె బలంగా హత్తుకొందాతనిని,

బయట కోలాహలం ఇప్పుడు వాళ్ళకి తెలియడంలేదు.

అతిచిన్న గుహలాంటి ఆ కారు డిక్కీలో వాళ్ళ శ్వాసలు బరువుగా మారినయ్, వాళ్ళ శ్వాసలుతప్ప మరేం వాళ్ళకి వినిపించడంలేదు,

మళ్ళీ...

తమకం ...

తన్మయత్వం ...

ఈ రెంటి సంగమాలలో తడిసిపోయాయి వాళ్ళ కోరికలు. ఆ ఆనంద వాహినిలో స్వేచ్ఛగా వాళ్ళు అవని అవల తీరాలకి తేలిపోయారు.

* * * *

"ఠంగ్‌గ్‌గ్‌గ్‌గ్" వాల్‌క్లాక్ గంటగొట్టింది.

పిడుగు పడ్డట్టు ఝడుసుకున్నారు వాళ్ళు ముగ్గురూ.

అలా 12 గంటలు కొట్టిందాగడియారం -

బయట కోలాహలం పూర్తిగా తగ్గిపోయినట్టుంది. అంతకంటె భయంకరంగా వాళ్ళ గుండెలు గుబగుబలాడుతున్నాయి.

"ప్లీజ్ ,..." సాయం రమ్మనమని భావనని అడిగింది ప్రత్యూష -

భావన లేచి వెంట నడిచింది. బాత్‌రూమ్‌వైపు నడిచింది.

కరుణప్రియమాత్రం రాజాకోసమే ఆలోచనలో మునిగిపోయింది. బయట ఏదో జరుగుతోందని గ్రహించిందామె. కళ్ళు బాగా విప్పార్చి, చెవులు రిక్కించి వినడానికి బాగా ప్రయత్నిస్తోంది.

గట్టిగా అరిచి బాత్‌రూమ్‌లో స్పృహతప్పి పడిపోయింది ప్రత్యూష.

ఆ అరుపుకి భావన బాత్‌రూమ్‌లో జొరపడింది. ప్రత్యూషను లేవనెత్తి బయటకు తీసుకొచ్చి, వేగంగా మళ్ళీ బాత్‌రూమ్‌లోకి వెళ్ళింది.

బాత్‌రూమ్‌కి ఉన్న వెంటిలేటర్‌లోంచి వినిపించిందోశబ్దం -

బయట ఆరూమ్ వెనుకగా ......

గట్టిగా .... గట్టిగా ....

"గర్‌గర్ గర్‌ర్‌ర్ ...."

అమాంతం అక్కడనుండి ఒక్క అంగలో కరుణప్రియనుజేరి, ఆమెనుకూడా తీసుకెళ్ళింది -

ఈసారి మరింత ఎక్కువయిందాశబ్దం.

గర్‌ర్ .... గర్ ర్ర్రు .... గర్‌ర్ గర్ గర్ .... గర్ గర్ ...

సెకన్లలో ఆ చుట్టుపక్కలంతా అదేశబ్దం ప్రతిధ్వనించ సాగింది -

నిద్దర్లో ఉంచే ఆ శబ్దం వాళ్ళకు వినిపించకపోనేమో-మెలుకువగా భయంతో ఉన్నందువల్ల రెట్టింపు ధ్వనితో వినిపిస్తుంది.

ఆదేసమయానికి అయిదు నిమిషాలక్రితం -

అక్కడ ....

రాజా ...

గిన్నా !

గరిష్ఠస్థాయికి చేరుకున్న వారి కోరికలని సంతృప్తి చల్లార్చింది.

గిన్నా పెదవులనుండి బలవంతంగా తన బుగ్గల్ని పక్కకు తీసుకున్నాడు రాజా. అతనికిప్పుడు ఆమెమీద ఎంతో అభిమానం -

తాను సంతృప్తిపడి, తనను సుఖపెడ్తున్నవాణ్ణి సంతృప్తి పరిచే ఏస్త్రీకిఅయినా మొగాడు అంతే అభిమానం చూపిస్తాడు.

కరుణప్రియకి ఉన్నంత స్థానాన్ని గిన్నాకూడా రాజా మనసులో సంపాదించ గలిగింది.

మరికొంతసేపట్లోనే చనిపోతుందనే సానుభూతి, ఆ అభిమానానికి జోడైంది. ఆ ఆపదనుండి ఆమెను రక్షించగలిగితే నగరానికి తనతో తీసుకు పోవాలనిపించింది రాజాకి.

తనకోసం, తను ఇచ్చే శారీరక సుఖంకోసం ఆర్రులుచాస్తూ వచ్చిన ఆమె సుకుమార సౌందర్య శరీరం - గూడెంవాళ్ళ చేతుల్లో పడితే ముక్కముక్కలైపోతుం



దనే ఆలోచన ముల్లులా గుచ్చుతోందతని మనసుని.

ఆమెనుండి పక్కకు జరిగాడు. ఇద్దరూ ఎదురెదురుగా ఉన్నారు.

దాంపత్య సుఖాన్ని మనసారా చవిచూసిన ఆమె నీలికళ్ళు సంతృప్తి ధారలతో నిండిపోయున్నాయి. సన్నగా మూలిగిందామె.

ఆమె మొహానికి పట్టిన చెమటని తుడుద్దామనే ఉద్దేశంతో కర్చీఫ్ తీసి ప్రేమగా ఆప్యాయతగా, అనురాగంతో చేయివేశాడు రాజా -

అలాంటి చర్యలే మనసులోతుల్లోని ప్రేమ కొలతల్ని తెలియజేస్తాయి. అటువంటి ఆలోచనలు పరిస్థితుల ప్రమేయం లేకుండా - ప్రేమ ఉన్నపుడే వస్తాయి.

అలసటతో చెమటల్లు పట్టేశాయామెకి -

రాజా తన చేతనున్న కర్చీఫ్‌తో ఆమె వదనాన్ని ప్రేమగా తుడిచాడు.

"దొరా ! నేనిక ఛచ్చినా ఫర్వాలేదు నా ఆశ తీరిపోయింది. నీ మదిలో చోటు చేసుకున్నాను. నీకు నా శరీరాన్నర్పించాను. నాకు ఇంతేచాలు - ఈ బతుకేమయిపోయినా ఫర్లేదు. నాకూ నా అక్కగతే పట్టింది. మా ఇద్దరి చావులూ ఇలాగే రాసి పెట్టాడన్నమాట ఆ దొర -"

ఇంకా ఏమో చెప్పబోతోంది గిన్నా -

"ఏమైంది మీ అక్కకేమయ్యింది !" కుతూహలంగా అడిగాడు రాజా.

"అక్క మీ అన్నదొరమీద మనసు పడింది కాని, మీ అన్నదొర దాన్ని దరి చేరలేదు. మా అయ్యకి ఆ విషయం తెల్సు. అప్పుడు మా అయ్యకూడా దాన్ని కోప్పడ్డాడు. కానీ ఓ రాత్రది చెప్పా చెయ్యకుండా మీ అన్నదొర దగ్గరికి వచ్చేసింది. ఇగో ఈ ఇంటికే ... అప్పుడు మీ అన్నదాన్ని కలిశాడు.

మా అయ్యా ఓ సారి వొద్దన్నాక ఇక జన్మకి 'జే'ననదు మా అయ్య మాట ఖాతర చెయ్యనందుకే దాన్ని చంపేశారు మా గూడెపోళ్ళు ..."

"ఎప్పడు ? ఎప్పుడు జరిగిందిదంతా ? ..." కుతూహలంతో రాజా అడిగాడు, ఆమెని పట్టి కుదుపుతూ -

"సరిగ్గా నెలామె. గత పున్నానికే !"

గభాల్న గిన్నాని వదిలేశాడు రాజు !

అతని గుండాగిపోయినట్టయింది - వెన్నులోంచి చిరు వణుకు -

"ఏవిటిది ? ఏవిటిది ? అన్నని గూడెం వాళ్ళే ఛంపేశారా ? ..." గొణుక్కుంటూనే పైకి అన్నాడతను.

"ఛ ఛ లేదు. గూడెంవాళ్ళు మీ అన్నదొరనేమీ అన్లేదు. మా అక్కనే చంపేశారు. కానీ భయపడిపోయి మీ అన్నదొర అడవుల్లోకి పారిపోయ్యాడు"

నెత్తిన చెయ్యేసుకుని నమ్మకంగా చెప్తోందామె.

అతనికి కడుపులో దేవినట్టవుతోంది -

అతని కళ్ళల్లో నీళ్ళు -

ఆమె జాలిగా చూస్తోంది -

"రాజాదొరా! నిన్ను బాధపెట్టానుకదూ ... నిన్ను భయపెడ్తున్నానుకదూ... దొరా, ఇప్పుడు నేను దొరికిపోయినా, నీవు మాత్రం పారిపోకు దొరా ... మళ్ళీ నిన్ను కూడా ఏదైనా జంతువు చంపేస్తుంది ... చంపేస్తుంది ..." వెక్కి వెక్కి ఏడుస్తోంది గిన్నా .... అతని వాటేసుకుని -

అతనికి అయోమయంగా ఉంది.

ఆమెని ఓదార్చాలని ఉంది - ఆమెని కాపాడాలనివుంది -

ఎవరిమీదో తెలియని కసిగా ఉంది - ఉక్రోషంగా ఉంది -

కానీ అప్పటికే ఆలస్యమైపోయింది.

బాధలో, ఆవేశంలో వాళ్ళిద్దరూ వర్తమానాన్ని మర్చిపోయి గట్టిగా మాట్లాడేసుకుంటున్నారు. ఆ మాటలు గూడెంవాళ్ళకి వినిపించాయి. మరుక్షణంలో డిక్కీమీద బళ్ళెలు తంగు తంగున మోగాయి.

మెరుపులా తెరుచుకుంది డిక్కీ -

రాజా, గిన్నా ఒకరినొకరు కరుచుకుపోయి ఉన్నారు.

గిన్నా గట్టిగా కళ్ళుమూసుకుని 'దొరా దొరా' అంటూ అర్ధ్రంగా అరుస్తోంది.

రాజా శరీరం అతని అధీనంలో లేదు.

అరసెకనుకూడా కాకముందే ...

గిన్నా భయంకరమైన ఆర్తనాదం ఆ అడవిలో గింగిర్లు తిరిగింది. ఓ గూడెపు మనిషి చేతుల్లోని విషం పూసిన బళ్ళెం గిన్నా కడుపులో దిగబడింది.

ఒకటి, రెండు, మూడు - పదులు ... అన్నీ బళ్ళెలపోట్లే -

నీలం రంగులోకి మారిపోయిన గిన్నా క్షణక్షణానికి నిర్జీవంగా పడిపోయింది మరునిమిషంలో ....

"మా అడవితల్లి" "మా తోడేలుదొరా"....అంటూ బిగ్గరగా అరుచుకుంటూ గూడెంవాళ్ళంతా పరుగు పరుగుల్తో వెనుదిరిగి చీకట్లో సాగిపోసాగారు.

"చాంగుభళా - బయ్యాంకుదొరా" "చాంగుభళా తోడేలుదేవా" అంటూ వాళ్ళుచేసే నినాదాలన్నీ ఆ ప్రాంతమంతా మార్మోగుతున్నాయి.

రాజా కళ్ళు తెరిచేఉన్నా అతనికేమీ కన్పడటంలేదు,

అతని చెవులు ఏవీ వినడంలేదు.

అతని చేతుల్లోని గిన్నా శవంనుండి పారుతున్న ఎర్రెర్రటి రక్తం అతనికి తడితడిగా తగలడంలేదు -

అతనింకా ఆ 'షాక్'లోంచి తేరుకోలేదు.

మళ్ళీ ఆ ప్రదేశంలో అతి భయంకరమైన నిశ్శబ్దం -



అక్కడ శవం ఉన్నట్టు ఎలా పసిగట్టాయో ఏమో? అడవి జంతువులొక్కొక్కటే దూరంనుండీ అరుస్తున్నాయ్ -

ఆ అరుపులు అంతకంతకూ దగ్గరవుతున్నాయి —

ఒక్కసారి ఉలిక్కిపడి తల విదిలించాడతను.

జరిగిందేమిటో తెలిసొచ్చిందతనికి —

అడవిమృగాల ఉనికి దగ్గరవుతోంది, అంతకంతకూ -

మరేమీ ఆలోచించకుండా అమాంతం గిన్నా శవాన్ని మళ్ళీ డిక్కీలోకి విసిరేస్తూ, తానుకూడా లోపలికి నక్కి, డిక్కీమూసేశాడు -

డిక్కీఅంతా చొట్టలుపోయి, సరిగా మూతపడటంలేదు. గట్టిగా వొడిసి పట్టుకుని లోపలనుండి సాధ్యమయినంతగా దాన్ని మూసి అలానే గట్టిగా పట్టుకుని కూర్చుండిపోయాడతను. అతని కుడిచేతిలో రివాల్వర్ గర్జించడానికి సిద్ధంగా వుంది.

అలా ఎంతసేపుండి పోయాడో తెలీదు.

కొంతసేపటికి -

'కిర్రు'మంది గెస్ట్‌హౌస్ గేటు.

మరో అరనిమిషానికి అడుగుల సవ్వడి చెవిసోకిందతనికి -

"టక్ ... టక్‌టక్ .... టక్ .... ట...క్...టక్"

సందేహంలేదు!

ఎవరో అక్కడ తచ్చాడుతున్నారు,

రాజాగుండె ఝల్లుమంది -

శరీరమంతా సన్నగా వొణుకు, భయం -

ధైర్యం చేసుకుంటూ -

ఆ అడుగుల శబ్దంలో కలిసిపోయేలా డిక్కీని మెల్లగా పావు అంగుళంమేర పైకెత్తి ఆ సందులోంచి కళ్ళు చిట్లించి చూడ ప్రయత్నించాడు రాజా.

గేటు తాళం అతి కొద్దిగా తెరిచి, శబ్దం కాకుండా నక్కి నక్కి బయటకొచ్చాడో వ్యక్తి -

అతని చేతిలో వృత్తాకారంలో వున్నదోవస్తువు -

కారునిచూసి అతని కాళ్ళు తక్కువ ఆగిపోయాయి -

కారుచుట్టూ తిరిగొచ్చాడతను -

ఎందుకైనా మంచిదనుకున్నట్టుగా అక్కడినుండి వడివడిగా నిశ్శబ్దంగా అడుగులేసుకుంటూ చీకట్లోకి వెళ్ళిపోయాడు -

రాజాకి అదంతా అయోమయంగా ఉంది.

ఓపక్క భయం, మరోపక్క అనుమానం, అయోమయం -

తెల్లారేవరకూ, గెస్ట్‌హౌస్‌లోనిజనం అంతా మేల్కొనేవరకూ అతను డిక్కీలోంచి బయటపడదల్చుకోలేదు -

మరోగంటపైనే గడిచింది -

అతని పరిస్థితి నరకప్రాయంగా ఉంది.

రక్తపు మడుగులో పడున్న ఓ హత్య చేయబడ్డ మనిషి సమక్షంలో, భయంతో బాధతో, అయోమయంతో అలా కూర్చునే వున్నాడతను.

ఇందాకటి అడుగుల సవ్వడి వడివడిగానే దగ్గరవుతున్నది -

మళ్ళీ చాకచక్యంగా, శబ్దం రాకుండా డిక్కీని ఈసారి అంగుళంమేర పైకెత్తాడు రాజా.

వెలుగొస్తోంది -

తెల్లవారబోతోంది -

ఆ వొచ్చేవ్యక్తి గెస్టుహౌస్ సెక్యూరిటీగార్డు జస్వంత్!

కారునిదాటి, గెస్ట్‌హౌస్ గేటుదగ్గరకి వెళ్ళిపోయాడు జస్వంత్. అతని చేతిలో నల్లటి కుండ ఉంది.

కుడిచేత్తో రివాల్వర్‌నీ, ఎడంచేత్తో డాగర్‌నీ ఎలర్ట్‌గా పట్టుకుని డిక్కీలోంచి ఠెంగున బయటకి దూకాడు రాజా!

జస్వంత్ ఠక్కున ఆగిపోయాడు -

రివాల్వర్‌ని గురిచేసి "ఆగు!" అరిచాడు రాజా.

భయంతో గిర్రున వెనుదిరిగాడు జస్వంత్ -

కోపంతో పళ్ళు కొరుకుతూ రెండడుగులు ముందుకేశాడు రాజా. అతని కోపానికి కారణం, అప్పటివరకూ అతననుభవించిన మానసికస్థితే!

రాజాని చూడగానే జస్వంత్‌కి పైప్రాణాలు పైనే పోయినంత పనయ్యింది. వణికేస్తున్నాడతను. వణుకుతున్న అతని చేతుల్లోంచి పట్టుతప్పి ధబ్బున నేలకిపడింది నల్లటి కుండ.

ఆకుండ పగిలిపోయి, అందులోంచి తెల్లటి ద్రవం నురగలతో పల్లాలకి పారుతోంది.

"ఏవిటిది? ఎక్కడికెళ్ళొస్తున్నావ్? తెల్లారేవరకూ గేటు తెరవద్దంటే ఎందుకు తెరిచావ్?... ఏం చేశావ్? చెప్పు..., చెప్పు.... ఒక్కొక్క ప్రశ్నకూ అతని గుప్పిళ్ళు గట్టిపడ్డాయ్ -

విప్లవంగా పెల్లుబికిన కోపంతో జస్వంత్‌ని గుద్దుతున్నాడు రాజా...

"బాబూ! నేనే తప్పు చేయడం లేదు బాబూ.... మీకుగానీ, పెదబాబుకి గానీ, తెల్లియకుండా చేసే తప్పు ఇదొక్కటే బాబు, ఇది నా మానుకోలేని అలవాటు బాబూ, కల్లు... కల్లుబాబూ అంతే.... నన్ను కొట్టకండి... నన్ను చంపకండి బాబూ..." రాజా కాళ్ళని చుట్టేసి బిగ్గరగా ఏడుస్తున్నాడు జస్వంత్.

"కల్లా? ఛీ! ఎంత టెన్షన్ తెప్పించేశావురా" ఉక్రోషాన్ని ఆపుకోలేక అమాంతం జస్వంత్‌ని గాలిలోకి ఎత్తి దూరంగా గిరాటేశాడు రాజా.



కీచుగా అరుస్తూ దబ్బున పడ్డాడు జస్వంత్

అంతలో తెల్లారిపోయింది.

రంగా మెల్లగా నిద్రలేచి బయటకొచ్చాడు -

గేటు దగ్గర రాజానీ, నేలమీదపడి ఏడుస్తున్న జస్వంత్‌నీ చూసి అందర్నీ నిద్ర లేపుతూ అమాంతం పరిగెత్తుకొచ్చాడు రంగా

కరుణప్రియ, భావన, ప్రత్యూష, రంజిత్, మిగిలిన అందరూ అక్కడికి పరుగు పరుగున వచ్చారు.

అందరిలోనూ అయోమయం -

ఏమీ అర్థంగాని స్థితి -

రాజా ఆజ్ఞమీద, రంగా కారు డిక్కీలోంచి గిన్నాశవాన్ని బయటకు లాగాడు.

కరుణప్రియ చిన్న పిల్లలా అమాంతం రాజాని వాటేసుకుని బావురుమంది.

మిగిలినవాళ్ళంతా అయోమయంగానే బిక్కబిక్కుగా చూస్తుండిపోయారు.

• • •

రాజా అనుమానాలన్నీ నివృత్తి అయిపోయాయి - ఎవరూ చంపకుండానే, అడవి జంతువుల వల్లే శశి చచ్చిపోయాడన్నది ఋజువయింది. అతడికిప్పుడు ఎవరి మీద అనుమానం గానీ, కోపంగానీ లేవు. కానీ గిన్నాని తల్చుకుని మాత్రం విలవిల్లాడి పోతున్నాడు. అన్నగారి వియోగం మాత్రం బాధగానేవుంది.

మరి కొద్ది గంటలకు -

గిన్నా మీది ప్రేమతో, ఆమె శవాన్ని గూడెం వాళ్ళకి అప్పగిస్తే మళ్ళీ ఏ అనర్థం వస్తుందో అనేఅనుమానంతో తానే ఆమె దహన సంస్కారాలన్నీ ముగించాడు.

ఆమధ్యాహ్నానికి -

మిగిలిన సామానంతా ప్యాక్ చేయించి, సెక్యూరిటీ గార్డులు, వాళ్ళ కుటుంబాలతోసహా, అందర్నీ తీసుకుని,

ఆ గెస్ట్‌హౌస్ ఖాళీ చేసేసిన తర్వాత -

కదిలాయి రాజా వాహనాలన్నీ,

వాటిలో వెనగ్గా వెళ్తున్న కారులో ఉన్న కరుణప్రియ, తన పక్కనున్న రాజా ఒళ్ళోకి ఒరిగిపోయి ప్రేమగా, ఆరాధనగా అతని కళ్ళల్లోకి చూస్తోంది -

భావన, ప్రత్యూషలు తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు -

ఆ ప్రదేశాన్ని దాటి ఆ వాహనాలు ఊడలమర్రి మీదుగా సాగిపోతున్నప్పుడు మర్రిచెట్టు గుబురుల్లోంచి తలలు బయటికిపెట్టి చూస్తున్నారు కొంతమంది-

వాళ్ళు బందిలబర్రి బయ్యాంక్, అతని అనుచరులు.

తమ ప్రాంతంనుంచి వెళ్ళిపోతున్న రాజాకి వీడ్కోలు చెప్పడానికే వాళ్ళంతా అక్కడ ఉన్నారు.

అందరికళ్ళల్లోనూ నీళ్ళే. కానీ ఏ ఒక్కరూ చెట్టుదిగి క్రిందకి రాలేదు.

రాజా, కరుణప్రియ కార్లోంచి దిగి, వాళ్ళకి అభిమానంగా నమస్కరించారు.

తిరిగి భారంగా కార్లో కూర్చున్నారు -

కార్లు కదిలాయి - భారంగానే!




"మెరి" ....మిరిమిట్లు గొలిపే ప్రపంచ ప్రసిద్ధిపొందిన 22ct గోల్డు కవరింగు నగలు!

తరములకు తారవంటిది! అందాన్ని అధికమించేది అందరిని ఆకర్షించేది. గ్యారంటీతో ఎనలేని డిజైన్లులతో మురిపించేది. అందులో మీకు కావలసిన నగల నెంబర్లు గుర్తించండి. ఆ నగలు మీకు పంపబడును. వి.పి.పి. చార్జీలు ఎక్స్ట్రా. క్యాటలాగు ఉచితముగా పంపబడును. వెంటనే వివరములకు వ్రాయండి.




MERI GOLD COVERING WORKS
P.O. BOX : 1405, 14, RANGANATHAN STREET,
T. NAGAR, MADRAS-600 017, INDIA.